https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక



## ఇండియా కూటమికి బీటలు

8వ తేదీన ఇండియా కూటమిని బహిష్కరించిన డీఎంకె

హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల

02 లో..

సంపుటి: 13 | సంచిక: 267 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 21

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | శుక్రవారం, జూన్ 5, 2026

## తృణమూల్‌కు వరుస ఎదురుదెబ్బలు



- బీజేపీతో టచ్‌లో 20 మంది టీఎంసీ ఎంపీలు!
- అసెంబ్లీ తరహాలో పార్లమెంటులోనూ తిరుగుబాటు
- తాజా రాజకీయాలపై జాతీయ మీడియాలో కథనాలు

**కోల్‌కతా,జూన్4(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్‌లో అధికారం కోల్పోయిన మమతా బెనర్జీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అసెంబ్లీ తరలహాలోనే టీఎంసీ ఎంపీలు కూడా తిరుగుబాటు బావుటా ఎగరవేయనున్నారనే వార్తలు ప్రచారం అవుతున్నాయి. టీఎంసీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే ఈ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతస్థాయిలో

మిగతా 2లో..

## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

- మానవ అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు
- సుప్రీంకోర్టు పలు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ,జూన్4(ప్రజా ప్రతిభ):** పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ అడ్వకేట్ అపర్ణా భట్ చేసిన సూచనలను పరిశీలించింది. మానవ అక్రమ రవాణాను నిరోధించేలా సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు (ఎస్‌ఓపీ) లేవని ఆమె ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సరోగసీ, ఐవీఎఫ్ క్లినిక్స్ నియంత్రణ కోసం తీసుకొచ్చిన ఏఆర్‌టీ చట్టంలో అనేక నిబంధనలు ఉన్నప్పటికీ, చిన్నారుల

మిగతా 2లో..



## నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు

- మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు
- రూ.1200 నుంచి రూ.1400 కోట్ల ఆదాయం
- సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్4(ప్రజా ప్రతిభ):** మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

మిగతా 2లో..



## పాలమూరు ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష

- పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సీఎం
- ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో ఆరా



**మహబూబ్‌నగర్,జూన్4 (ప్రజా ప్రతిభ):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు.

జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. ముఖ్యమంత్రి , మంత్రుల బృందం పాలమూరు జిల్లాలోని పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఆకాశ మార్గం ద్వారా క్షుణ్ణంగా పరిశీలించింది.

ముఖ్యంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా–భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, , జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పథకంలో అత్యంత కీలకమైన కాట్రేవుపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనుల నిర్మాణ శైలిని, పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీక్షించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రుల బృందం కూడా ప్రాజెక్టుల వారీగా ఉన్న అడ్డంకులను తొలగించి, పనులను త్వరగా ముగించాలని అధికారులకు సూచించింది.

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**నారాయణపేట,జూన్4(ప్రజా ప్రతిభ):** మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ

మిగతా 2లో..



## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన

**హైదరాబాద్,జూన్4(ప్రజా ప్రతిభ):** వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని

మిగతా 2లో..




## సోషల్ మీడియాలో ‘ట్వీట్ల’ యుద్ధం

- ప్రకాశ్ రాజ్ వర్సెస్ బండ్ల గణేశ్!
- తెలంగాణ రాజకీయాల్లో జనసేన అడుగులు..
- నటుడు ప్రకాశ్ రాజ్ ప్రశ్నలు.. బండ్ల గణేశ్ ప్రతిఘటనతో సోషల్ మీడియాలో రచ్చ!

**హైదరాబాద్, జూన్ 04 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాజకీయ క్షేత్రంలో జనసేనాని పవన్ కళ్యాణ్ అడుగుపెడుతున్నట్లు చేసిన

మిగతా 2లో..




## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు
- ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు




**హైదరాబాద్,జూన్4(ప్రజా ప్రతిభ):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమ కారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని

మిగతా 2లో..

## పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

- మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి
- ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు
- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు

**హైదరాబాద్,జూన్4(ప్రజా ప్రతిభ):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడ లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు

మిగతా 2లో..




## ముంపు ముంగిట ‘భద్రాద్రి’

- గుండెల్లో గోదావరి గుబులు
- బ్యాక్‌వాటర్‌తో వందల గ్రామాలకు ముంపు భయం.. ఏజెన్సీలో ఆగని ఆందోళనలు
- దేశ రక్షణకు కీలకమైన ‘హెవీ వాటర్ ప్లాంట్’కూ పొంచి ఉన్న ముప్పు!
- కేంద్రానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 10 సూత్రాల డిమాండ్.

**బూర్గంపహాడ్, జూన్ 04 (ప్రజా ప్రతిభ):** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ (వెనుక జలాలు) ప్రభావం తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మరోసారి తీవ్ర కలకలం రేపుతోంది. గోదావరి ఉధృతికి తోడు పోలవరం వెనుక జలాలు తోడైతే.. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుపోతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కాగితపు అంచనాలకు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు నక్కకూ నాగలోకానికీ ఉన్నంత తేడా ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది గ్రామాలు, వేల ఎకరాల సాగుభూములు శాశ్వతంగా మునిగిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటూ ఆయన పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీ పీ ఏ), సెంట్రల్ వాటర్ కమిషన్ (సీ డబ్ల్యూ సీ) ఉన్నతాధికారులకు సమగ్ర వినతిపత్రం

మిగతా 2లో..



# ఇండియా కూటమికి బీటలు

### 8వ తేదీన ఇండియా కూటమిని బహిష్కరించిన డీఎంకే

### హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,జూన్4(ప్రజా ప్రతిభ):** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ

కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం–ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే – కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

# తృణమూల్‌కు వరుస ఎదురుదెబ్బలు

మొదటిపేజీ తరువాయి..

చర్చలు కూడా జరుగుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తృణమూల్‌కు లోక్‌సభలో 28 మంది ఎంపీలు, రాజ్యసభలో 13 మంది ఎంపీలు ఉన్నారు. పార్లమెంటులో ఎంపీల సంఖ్యాపరంగా టీఎంసీ రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంటు వేదికగా టీఎంసీ చీలిపోతే పార్లమెంటులో ప్రతిపక్షం ప్రభావం

గణీయంగా తగ్గుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కనిపించిన సీన్ రాబోయే కొన్ని రోజుల్లో పార్లమెంటులో కూడా కనిపిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. టీఎంసీ రెబల్ వర్గం బలం మరింత పెరుగుతుందని అంటున్నారు. ప్రస్తుతం తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ తమ పార్టీ ఎన్నికల గుర్తు, పార్టీ పేరును కాపాడుకునే పనిలో నిమగ్నమైనట్టు మీడియాలో వార్తలు వెలువడ్డాయి. టీఎంసీకి రాష్ట్రంలో 80 ఎమ్మెల్యేలు ఉండగా రుతువ్రత బెనర్జీ నేతృత్వంలో 58 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగరేసిన విషయం తెలిసిందే. అసెంబ్లీలో తామే అసలైన టీఎంసీ అని రుతువ్రత స్పష్టం చేయడంతో ఆయనకు ప్రతిపక్ష నేత హోదా దక్కింది. పశ్చిమబెంగాల్‌లో ఓటమి తరువాత టీఎంసీలో విభేదాలు పెరిగాయి. రాష్ట్రంలో అవినీతి, ఆర్‌జీ కార్ ఆసుపత్రి హత్యాచారం కేసులో ప్రభుత్వ తీరును సొంత పార్టీ నేతలే విమర్శించారని సమాచారం.

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా

# లక్ష ఎకరాలకు సాగునీరు

**మొదటిపేజీ తరువాయి..**

సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

# నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు

మొదటిపేజీ తరువాయి..

శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

తాను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన ఫైల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్ల రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# సోషల్ మీడియాలో 'ట్వీట్ల' యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటన రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సినీ ఇండస్ట్రీ లోనూ పెను దుమారం రేపుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ఇద్దరు అగ్ర నటుల మధ్య నడుస్తున్న మాటల యుద్ధం ఇప్పుడు పీక్స్‌కు చేరింది. జనసేన ఎంట్రీపై జాతీయ ఉత్తమ నటుడు ప్రకాశ్ రాజ్ వేసిన వ్యంగ్యాస్త్రాలకు, పవన్ వీరాభిమాని, నిర్మాత బండ్ల గణేశ్ 'ఊరమాస్' రేంజ్‌లో కౌంటర్ ఇవ్వడంతో సోషల్ మీడియా అగ్నిగుండంగా మారింది.

### ప్రకాశ్ రాజ్ సెటైర్లు..

### 'రండి దొర.. పొత్తుతోనా..? సింగిల్‌గానా..?'

తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందన్న వార్తలపై ప్రకాశ్ రాజ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరోక్షంగా సెటైర్లు వేశారు.

"మీరొస్తానంటే మేమొద్దంటామా..? రండి దొర.. కానీ వచ్చే ముందు ఉత్తుత్తినే వస్తున్నారా..? పొత్తుతో వస్తున్నారా..? లేదా సింగిల్‌గా వస్తున్నారా..? అది చెప్పి రండి" అంటూ పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యంగ్యంగా పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వడమే కాకుండా, జనసైనికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది.

### 'అసలు నువ్వెవడివిరా..?' అంటూ

### బండ్ల గణేశ్ రుద్రరూపం!

ప్రకాశ్ రాజ్ ట్వీట్‌పై పవన్ కళ్యాణ్ భక్తుడు బండ్ల గణేశ్ అత్యంత ఘాటుగా స్పందించారు. ఏకవచనంతో సంబోధిస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రకాశ్ రాజ్‌ను కడిగిపారేశారు.

"ఒరేయ్... నీకెందుకురా ప్రతి దాంట్లో వేలుపెట్టడం..? అసలు నువ్వెవడివి..? తమిళోడివా, తెలుగోడివా, కన్నడోడివా..? నీ ఊరు ఏది, నీ కథ ఏంటి..? ప్రతి ఊర్లో, ప్రతి ఇష్యూలో దూరి జడ్జిమెంట్‌లు ఇవ్వడానికి నువ్వేమైనా కలెక్టర్‌వా లేక దేశ ప్రధానివా..? నీ బతుక్కి పని లేకపోతే చూసుకో, కానీ అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు" అంటూ బండ్ల గణేష్ ఊరమాస్ పంచ్‌లతో విరుచుకుపడ్డారు.

### పర్వతాలపై రాళ్లు వేస్తే నీ స్థాయి పెరగదు

అంతటితో ఆగకుండా ప్రకాశ్ రాజ్ నైతికతను ప్రశ్నిస్తూ బండ్ల గణేశ్ మరో పోస్ట్ పెట్టారు.

"నువ్వు మంచి నటుడివి కావొచ్చు.. కానీ మంచి వ్యక్తివి కావు. సొంత ఊర్లో, సొంత ప్రజల మధ్య నిలబడి గెలవలేని నువ్వు, దేశ ప్రధాని సైతం గౌరవించే నాయకులను విమర్శిస్తావా..? ఎత్తైన పర్వతాలను చూసి రాళ్లు విసరడం వల్ల ఎవరి స్థాయి పెరగదు, అద్దం ముందు నిలబడి నీ ఆత్మసాక్షిని అడుగు" అంటూ చురకలంటించారు.

ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో జనసేన ఎంట్రీ కంటే, సోషల్ మీడియాలో ఈ ఇద్దరి మధ్య జరుగుతున్న 'రచ్చ రంబోలా'నే హాట్ టాపిక్‌గా మారింది. అటు నెటిజన్లు, ఇటు అభిమానులు కూడా ఈ ట్వీట్ల యుద్ధంలో దూరిపోవడంతో డిబేట్లు హీటెక్కుతున్నాయి. మరి బండ్లన్న ఇచ్చిన ఈ 'ఇచ్చిపడేసే' కౌంటర్‌కు ప్రకాశ్ రాజ్ నుండి ఎలాంటి రిటన్ గిఫ్ట్ రాబోతుందో చూడాలి.

# ముంపు ముంగిట 'భద్రాద్రి'

**మొదటిపేజీ తరువాయి..**

సమర్పించారు.

### జాతీయ సంపదకూ ముప్పు..

### హెవీ వాటర్ ప్లాంట్‌కు ప్రమాద ఘంటికలు!

భద్రాద్రి ఏజెన్సీ ముంపు కేవలం గ్రామాలకే పరిమితం కాలేదు. అశ్వాపురంలో ఉన్న దేశ రక్షణ, అణుశక్తి రంగాలకు అత్యంత కీలకమైన హెవీ వాటర్ ప్లాంట్ కూడా భవిష్యత్తులో ఈ బ్యాక్‌వాటర్ ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయమని, కేంద్రం తక్షణమే కళ్ళు తెరవాలని డిమాండ్ చేశారు.

### జలదిగ్బంధంలో ఏజెన్సీ:

### తీవ్ర ప్రభావానికి గురయ్యే ప్రాంతాలు

గోదావరికి వరదలు వచ్చినప్పుడు బ్యాక్‌వాటర్ వెనక్కి తన్నడం వల్ల వాగులు, వంకలు తిరగబడి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రవాణా పూర్తిగా స్తంభించిపోనున్నాయి. ముఖ్యంగా కింది ప్రాంతాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది:

- బూర్గంపహడ్ మండలం
- అశ్వాపురం మండలం
- నాగినేనిప్రోలు – రెడ్డిపాలెం
- గోదావరి పరివాహక ప్రాంతంలోని పలు ఆదివాసీ గ్రామాలు..

### బాధితుల్లో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీలే!

"ఈ ముంపు వల్ల సర్వస్వం కోల్పోయే వారిలో సింహభాగం సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల పేద కుటుంబాలే ఉన్నారు. వారి ఇళ్లు, వ్యవసాయ భూములు, పశుసంపద, ఉపాధి అవకాశాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉంది."

**– పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే**

### శాశ్వత పరిష్కారం కోసం

### 'పాయం' 10 సూత్రాల డిమాండ్లు:

– కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీ పీ ఏ) బూటకపు సర్వేలు పక్కనపెట్టి, తక్షణమే కింది 10 డిమాండ్లను నెరవేర్చాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు:

### ప్రధాన డిమాండ్లు:

1. అత్యాధునిక సాంకేతికతతో కొత్త బ్యాక్‌వాటర్ సర్వే చేపట్టాలి.
2. ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి ప్రత్యేక ఆర్ అండ్ ఆర్ (పునరావాస) ప్యాకేజీ ఇవ్వాలి.
3. ముంపునకు గురయ్యే భూములకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం పూర్తి పరిహారం చెల్లించాలి.
4. గోదావరి తీరం వెంట తక్షణమే రక్షణ కరకట్టలను నిర్మించాలి.
5. గోదావరి ఉపనదులు, వాగులపై ప్రత్యేక శాస్త్రీయ అధ్యయనం జరపాలి.
6. నిజమైన ముంపు ప్రాంతాలను పారదర్శకంగా గుర్తించి, మ్యాపింగ్ చేయాలి.
7. బాధిత గ్రామాలకు శాశ్వత రక్షణ మరియు మౌలిక వసతులు కల్పించాలి.
8. స్థానిక ప్రజాప్రతినిధులు, నిపుణులతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలి.
9. పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలి.
10. బాధిత ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) జరిపిన తర్వాతే ముందడుగు వేయాలి.

### తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటే ఊరుకోం..

ముంపు ప్రాంతాలపై ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శాస్త్రీయ అధ్యయనం, ప్రజాభిప్రాయం లేకుండా ఒక్క అడుగు కూడా ముందుకు వేయనివ్వబోమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించి ఏజెన్సీ ప్రజలకు సంపూర్ణ న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

### గోదావరి తీరం నుంచి వినిపిస్తున్న ఒకే ఒక్క స్వరం:

– "పోలవరం బ్యాక్‌వాటర్‌పై స్పష్టత ఇవ్వండి.. మా బతుకులు ముంచొద్దు".

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం




ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

# వనమహోత్సవం లక్ష్యం 16 కోట్ల మొక్కలు

## సీఎం చేతుల మీదుగా ప్రారంభానికి సన్నాహాలు

**హైదరాబాద్, మే 4(ప్రజా ప్రతిభ):** వనమహోత్సవంలో ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఇందులో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 6.18 కోట్లు, హెచ్ఎండీఏ పరిధిలో 4.50 కోట్ల మొక్కలు నాటనున్నారు. అటవీ శాఖ 89.59 లక్షల మొక్కల పెంపకం చేపట్టనుంది. వర్షాకాలంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలు, రహదారుల వెంట విస్తృత స్థాయిలో నాటేందుకు కార్యాచరణ రూపొందించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ అర్బన్ ఫారెస్ట్ పార్కులో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా వనమహోత్సవాన్ని



ప్రారంభించేందుకు అటవీ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, అటవీ దళాల అధిపతి వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో సీసీఎఫ్ ప్రియాంకతో కలిసి గుర్రంగూడ పార్క్ ప్రాంతాన్ని ఉన్నతాధికారులు పరిశీలించారు.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్,జూన్4(ప్రజా ప్రతిభ):** హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ – 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర




ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట–ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

## పవన్ కళ్యాణ్ తెలంగాణకు

# వ్యతిరేకంగా మాట్లాడారా?

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కళ్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివ కుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. ముమ్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**మొదటిపేజీ తరువాయి..**

జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎలాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు.

తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలునిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సేవలు అందించాలని వారికి మంత్రి పొంగులేటి సూచించారు.

# సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

**మొదటిపేజీ తరువాయి..**

అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రోటోకాల్ లేదని అపర్ణా భట్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ప్రధానంగా వైద్య ప్రమాణాలు, మౌలిక వసతులకే పరిమితమయ్యాయని వివరించారు. ఈ నేపథ్యంలో నిబంధనలను మరింత కట్టుదిట్టం చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ సూచనలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

# వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులపై విచారణ జరపాలి

## అక్రమాలు వెలికి తీయాలి

## ఇంటిలిజెన్స్ విభాగం రంగంలోకి దిగాలి

## అక్రిడేషన్ కార్డుల పంపిణీలో అన్యాయం

## పెద్ద తలకాయల ప్రమేయం


## జర్నలిస్టు సంఘాల నాయకుల పాత్ర

## ఆర్టిఐ కింద దరఖాస్తు

## అక్రిడేషన్ కమిటీ పూర్తి బాధ్యత వహించాలి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)









తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ప్రభుత్వం ఎట్టకేలకు అక్రిడేషన్ కార్డులను జారీ చేయాలని తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ సమాచార శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణలో ముఖ్యంగా వనపర్తి జిల్లా తో పాటు ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ ,గద్వాల, నారాయణపేట జిల్లాలో అక్రిడేషన్ కార్డులో భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై సీనియర్ జర్నలిస్టు లింగం గౌడ్ వనపర్తి జిల్లా డిపిఆర్ఓ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం కింద (ఆర్టిఐ) దరఖాస్తు చేశారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని తెలుస్తుంది. అంతేకాక జిల్లా అక్రిడేషన్ కమిటీ పెద్ద మనుషులు వేల రూపాయల డబ్బులు దండుకొని జర్నలిస్టుగా సంబంధం లేని ఎలక్ట్రాన్ మీడియా ప్రింట్ మీడియా జర్నలిస్టుల పేరుతో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్, పేరుతో అక్రిడేషన్ కార్డులను జారీ చేసినట్లు విమర్శలు వస్తున్నాయి. కెమెరా పట్టుకోవడానికి చేతకాని వాళ్లకు ఫోటో జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు ఇచ్చినట్లు అదేవిధంగా ప్రతినిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేస్తున్న నిజమైన ఒరిజినల్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తూ డూప్లికేట్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇచ్చినట్లు వనపర్తి జిల్లాలోని అనేకమంది సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసూళ్లు రాజులకు కార్డులు పొందినట్లు తెలుస్తుంది. ఈ విషయం పైన వనపర్తి జిల్లా కలెక్టర్ తో పాటు వనపర్తి ఎమ్మెల్యే తక్షణమే చర్యలు తీసుకోవాలని అక్రిడేషన్ కార్డుల విషయంపై ఇంటెలిజెన్స్ విభాగం రంగంలోకి దింపాలని విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. మిగతా జిల్లాల్లో జరుగుతున్న విచారణ వనపర్తి జిల్లాలో కూడా జరపాలని అర్హతలు ప్రభుత్వం జారీ చేసినా జీవోను సంబంధిత జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (డిపిఆర్ఓలు) తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేసినట్లు విమర్శలు వస్తున్నాయి. అంతేకాక కొంతమంది జర్నలిస్టు సంఘాల ముసుగులో వేల రూపాయల డబ్బులు దండుకొని అక్రిడేషన్ కార్డులు ఇచ్చినట్లు కూడా ఆరోపణ ఉన్నాయి. పెద్ద తలకాయలు ఇందులో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒకపక్క జర్నలిస్టు సంఘం మరోపక్క అక్రిడేషన్ కమిటీ జిల్లా బాధ్యులు పూర్తి బాధ్యత వహించాలని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని లేకపోతే వదిలిపెట్టే ప్రసక్తి లేదని కొంతమంది నష్టపోయిన జర్నలిస్టులు నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా బట్టల షాపు, పాన్ షాపు ,కిరణం షాపు, రియల్ ఎస్టేట్ వ్యాపారం వడ్డీ వ్యాపారం ,తదితర చిల్లర కొట్టుల్లో పనిచేస్తున్న వ్యక్తులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం ఎంతవరకు సమంజసంమని ప్రశ్నలు వస్తున్నాయి. పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో ఒక్క కథనం రాయడానికి రాని కొంతమంది జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు పేరు చెప్పి అవతారం ఎత్తినట్లు వేషాలు వేస్తున్నట్లు తెలుస్తుంది. మరి కొంతమంది విద్యా అర్హతలు చదువు లేకపోయినా జీవోలు నిబంధనలు అడ్డు రాకుండా అక్రిడేషన్ కార్డు పొందినట్లు తెలుస్తుంది. కొంతమంది జర్నలిస్టు సంఘాల నాయకులు అక్రిడేషన్ కమిటీ నాయకులు ప్రతినిత్యం దావత్ లో మునిగి తేలుతూ ఏమి తెలవని అమాయక జర్నలిస్టులను నమ్మించి మోసం చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎందుకు గమనించలేదని ప్రశ్నలు వస్తున్నాయి. ఎవరు ఒరిజినల్ ఎవరు డూప్లికేట్ అన్న విషయం ఎవరు నిర్ణయించాలి అన్న సంగతి జిల్లా కలెక్టర్ పూర్తి బాధ్యత తీసుకోవాలని చదువురాని వెదవలు అక్రిడేషన్ కార్డులు పొందినట్లు సమాచారం పత్రిక యాజమాన్యాలు ఒక అక్రిడేషన్ కడుపు 50 వేల నుంచి 60 వేల వరకు వసూలు చేసి పత్రికల్లో పని చేయకపోయినా సంబంధిత డిపిఆర్ఓ కు గుర్తింపు లెటర్ లెటర్ ఇచ్చినట్టు కూడా ఆరోపణలు వస్తున్నాయి. అందుకే అక్రిడేషన్ కార్డు జారీ చేసినట్లు సంబంధిత డిపిఆర్వోలు అంటున్నారు. మరోపక్క జిల్లా అక్రిడేషన్ కార్డు కమిటీ సభ్యులు ఒత్తిడి చేయడం వల్ల తప్పని పరిస్థితుల్లో నిబంధనలను పాటించకుండా అక్రిడేషన్ కార్డులు ఇచ్చినట్లు తెలుస్తుంది. బయట నీతి మాటలు నీతి వాక్యాలు సత్యాన్ని చంద్రులు జర్నలిస్టు సంఘాల నాయకులు అక్రిడేషన్ కార్డు పొంది మౌనంగా ఏమి తెలవనట్లు నటిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కార్డు రాకపోతే లొల్లి చేసిన జర్నలిస్టు సంఘాల నాయకులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి జర్నలిస్టు సంఘాల నాయకులను అక్రిడేషన్ కమిటీ సభ్యులను తక్షణమే జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తీవ్రస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయక తప్పదని కొంతమంది కొంతమంది జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు. వనపర్తి జిల్లా అక్రిడేషన్ కార్డుల్లో జరిగిన అక్రమాల పైన ఎమ్మెల్యే తక్షణమే చర్యలు తీసుకోవాలని నిజమైన వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇప్ప పహాడ్‌లో ప్రజా పాలన

## - ప్రగతి ప్రణాళిక గ్రామసభ



కల్వకుర్తి జూన్ 04, ( ప్రజా ప్రతిభ ) ;

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా , ఊరుకొండ మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజు ఇప్పపహాడ్ గ్రామ బెక్కరి సునీత రెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలో ప్రగతి ప్రాణాలిక కోసం గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం వాటి పరిష్కారులపై చర్చించడం జరిగింది. మొదటి దశ అనగా పారిశుద్ధ్యం పరిష్కార విజయాలను ప్రదర్శించడం ముందస్తుగా వర్షాకాలం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించిడం జరిగింది.వర్షాకాలం ముందస్తు ప్రాణాలికల చేపట్టాలని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత రెడ్డి , మండల ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మండల ఎం పి ఓ లక్ష్మణ్ నాయక్ . విద్యుత్ శాఖ ఏఈ సాయన్న గౌడు , పంచాయతీ శాఖ ఏ ఈ మహేందర్ , ఆర్డబ్ల్యూఎస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లలిత , ఎంపీ ఓ నరసింహ , హౌసింగ్ ఏఈ కిరణ్ , ఏఈఓ హర్షయా , రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అఖిలేష్ గౌడ్ గారు పంచాయతీ కార్యదర్శి సురేష్ గౌడ్ జిపిఓలు సునీత , నాగరాజు గారు ఏఎన్ఎం ఊర్మిళా , ఉప సర్పంచ్ దుబ్బ భాగ్యరాణి శివ ,వార్డు మెంబర్స్ ,మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు కానుగుల బుచ్చయ్య , నారాయణ సుందర్ రెడ్డి, దుబ్బ మల్లేష, టి శేఖర్ రెడ్డి ,దుబ్బ రాములు, దుబ్బ మైసయ్య , కృష్ణయ్య ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# తలకొండపల్లి నూతన ఎంపీడీవోకు సన్మానం

## వెల్జాల్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



తలకొండపల్లి జూన్ 4 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల నూతన ఎంపీడీవో సీతారామమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెల్టాల్ గ్రామస్థులు గురువారం మండల పరిషత్ లోని ఎంపీడీవో ఛాంబర్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా సంప్రదించవచ్చని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్జాల్ డిప్యూటీ సర్పంచ్ విజయలక్ష్మి విజయకుమార్ మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ముజీబ్ రెహ్మాన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏ నరేందర్ గౌడ్ మూడో వార్డు నెంబర్ శేఖర్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## - ఉర్కొండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి

కల్వకుర్తి జూన్ 04, ( ప్రజా ప్రతిభ ) ;





ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళక. గ్రామసభ కార్యక్రమం నిర్వహిస్తుందని ఉర్కొండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి, ఇప్ప పహాడ్, నర్సంపల్లి, గుండ్ల గుంటపల్లి గ్రామలలో గురువారం రోజు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామంలో ప్రగతి ప్రాణాలిక కోసం గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం వాటి పరిష్కారులపై చర్చించడం జరిగింది. పారిశుద్ధ్యం పరిష్కార విజయాలను ప్రదర్శించడం జరిగింది.ముందస్తుగా వర్షాకాలం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించిడం జరిగింది.వర్షాకాలం ముందస్తు ప్రాణాలికల చేపట్టాలని తెలియజేయడం జరిగింది. మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు తాము చేపట్టిన కార్యక్రమాలు తీసుకోవాల్సిన చర్యలకు అనుగుణంగా అందరూ సహకరించాలని తెలియజేశారు.కొత్త ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా గ్రామసభల ద్వారానే చేయాలని అధికారులు స్పష్టం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో తక్కువ వర్షపాతం ఉంటే ప్రత్యామ్నాయ పంటల (క్రాప్ డైవర్షన్) వైపు రైతులను ప్రోత్సహించడంపై వ్యవసాయ శాఖ అవగాహన కల్పిస్తోంది .రాబోయే వానాకాలం కోసం లోతట్టు ప్రాంతాల గుర్తింపు, సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ పనులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారం, మరియు అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నారనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచ్ లు శేఖర్ యాదవ్,సునీత రెడ్డి , శైలజా, రమేశ్ నాయక్, మండల ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మండల ఎం పి ఓ లక్ష్మణ్ నాయక్ . విద్యుత్ శాఖ ఏఈ సాయన్న గౌడు , పంచాయతీ శాఖ ఏ ఈ మహేందర్ , ఆర్డబ్ల్యూఎస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లలిత , ఎంపీ ఓ నరసింహ , హౌసింగ్ ఏఈ కిరణ్ , ఏఈఓ హర్షయా , రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అఖిలేష్ గౌడ్ గారు పంచాయతీ కార్యదర్శిముస్తఫా ,సురేష్ గౌడ్ జిపిఓలు సునీత , నాగరాజు ఏఎన్ఎం ఊర్మిళా , ఉప సర్పంచ్ లు పోలే రాజశేఖర్,దుబ్బ భాగ్యరాణి శివ ,వార్డు మెంబర్స్ ,మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతాం

## -జడ్పీ సీఈఓ నాగలక్ష్మి

## -సర్పంచ్ గుండి బాబు అధ్యక్షతన అధికారులతో సమీక్ష





బూర్గంపహాడ్, జూన్ 04, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుండి బాబురావు అధ్యక్షతన గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.జిల్లా పరిషత్ సీఈఓ శ్రీమతి నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, పోలవరం బ్యాక్ వాటర్ సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. గ్రామస్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారులతో వెంటనే చర్చించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఇరవెండి అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తాం అని హామీ ఇచ్చారు.అనంతరం

# మానవత్వం చాటిన చిన్న అరుణాచలం సేవా సంస్థ

## ఊయక కన్నయ్య కుటుంబానికి చిన్న అరుణాచలం ఆర్థిక సాయం

## మరణవార్త తెలుసుకుని

## అంత్యక్రియలకు రూ.3 వేల సహాయం

భద్రాచలం నియోజకవర్గం, జూన్ 4 ( ప్రజా ప్రతిభ)

దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామానికి చెందిన ఊయక కన్నయ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఈరోజు వార్తాపత్రిక ద్వారా తెలుసుకున్న శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ నిర్వాహకులు, ఆయన వైద్య చికిత్స నిమిత్తం రూ.3,000 ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు.అయితే సహాయం అందించేందుకు వెళ్లిన సమయంలో, ఊయక కన్నయ్య నిన్న సాయంత్రం మృతి చెందినట్లు తెలిసింది. దీంతో చికిత్స కోసం కేటాయించిన రూ.3,000ను కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం అందజేశారు.చిన్న అరుణాచలం తరఫున ట్రస్ట్ సభ్యులు లావులోజు మోహనాచారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు శివనాగ స్వామి మాట్లాడుతూ, ఊయక కన్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ అరుణాచలేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గ్రామస్థులు చిన్న అరుణాచలం సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, అవసర సమయంలో కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.



ప్రజా ప్రతిభ తెలంగాణ జిల్లాలు telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శుక్రవారం
జూన్ 05, 2026

### అఖిలపక్షం ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు
## అథారిటి కమిటీకి వినతిపత్రం అందజేత



**బూర్గంపహాడ్, జూన్ 04, ప్రజా ప్రతిభ;**

బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు గురువారం పోలవరం ప్రాజెక్టు అథారిటి అధికారి సంజయ్ నందన్ ను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ నందు కలిశారు. ఈ సందర్భంగా పోలవరం ఎత్తు పెంపుతో బూర్గంపహాడ్ గ్రామానికి పొంచిఉన్న ముప్పుపై పోలవరం అధికారులకు తెలియజేశారు. దీంతో స్పందించిన అధికారులు పోలవరం బ్యాక్ వాటర్ వలన తెలంగాణ ప్రాంతంలో ముంపుకు గురికానున్న గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా ముంపుకు గురికానున్న గ్రామాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించటంతో పాటు ముంపుకు గురయ్యే ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలో పొందుపరచనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు భజన పెదనాగం, తోకల శ్రీనివాస్, అఖిలపక్షం నాయకులు, గ్రామపెద్దలు లక్కోజి విష్ణువర్ధన్, కెవి రమణ, కైపు శ్రీనివాస్ రెడ్డి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, వి వి బి చారి, ఆశిక్ ( లైక్ సార్), దస్సీరాం పున్నంచంద్, హరినాథ్, గూడూరు వెంకన్న, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరుస్తాం - సర్పంచ్




**దమ్మపేట జూన్04, (ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామ పంచాయతీ 13వ వార్డు మల్లారం కాలనీలో వర్షాకాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలలో భాగంగా గురువారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, 13వ వార్డు సభ్యులు చాట్ల శ్రీనివాసరావు కలిసి కాలనీలో తిరిగారు. ముఖ్యంగా సిమెంట్ రోడ్ల జంక్షన్లకు తూరలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డు దాటని పరిస్థితిని చూసి తూరలు వేయడానికి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇదే విషయం పై సర్పంచ్ కు మల్లారం కాలనీ వాసులు పిర్యాదులు చేశారు. పలువురు సిమెంట్ రోడ్లు కావాలని, ఇండ్లకు అడ్డంగా ఉన్న కరెంటు స్థంబాలను తీయాలి అని, ఇంకుడు గుంత పథకం తెలియచేయగా ఆసక్తి గలవారు అప్లై చేసుకుంటాము అన్నారు. సిమెంట్ రోడ్డు అంచుకు, డ్రైనేజ్ పై కంచెలు వేసినవారికి తొలగించాలి అని, పాడుబడ్డ ఇండ్ల స్థలం యజమానులకు ఫోన్ చేసి చుట్టూ ప్రక్కల వారికి పాములు వస్తున్నాయి అని శుభ్రం చేయించాలి అన్నారు. పెన్షన్ రానివారు అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గ్రామస్తులు రొయ్యల కుమార్,, పండూరి వీరబాబు, సిబ్బంది పగడాల గోపి, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత మనందరి బాధ్యత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇద్దాం

### దమ్మపేట శ్రమదానంలో పాల్గొన్న అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవికుమార్

**దమ్మపేట జూన్04, (ప్రజా ప్రతిభ):**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 పురస్కరించుకొని ముందస్తుగా గురువారం దమ్మపేట మండల కేంద్రంలో అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవికుమార్, ఎం.పి.డి.వో రవీందర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు అందరూ కలిసి శ్రమదానం చేసి తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా బంద్ చేసే చర్యలు చేపట్టాలని పాలకవర్గం సభ్యులకు తెలియజేశారు. తను 2020వ సంవత్సరం దమ్మపేటలో ఎం.పి.డి.ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేశాం అని గుర్తు చేశారు. నీటి సంరక్షణ కొరకు ఇంకుడు గుంతల నిర్మాణం పై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నర్సరీ మొక్కల పెంపకం అడిగి జూలై నెలలో మొక్కల పంపిణీ తో పాటు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, గ్రామస్తులు చిన్నశెట్టి చిట్టిబాబు, శంకరవర ఆయ్యప్ప, పగడాల గోపి, పంచాయతీ సిబ్బంది, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న తాటి

**దమ్మపేట జూన్04 ,(ప్రజా ప్రతిభ):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల కేంద్రంలో సోయం రామూర్తి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో తాటి పోతురాజు ,పద్దం నగేష్ గారు, ఊకె రామచంద్రం తదితరులు పాల్గొన్నారు...

# లక్ష ఎకరాలకు జీవజలాలు





- మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి
- కృష్ణా-భీమా జలాలతో పాలమూరు పచ్చని పంటల పల్లెగా మారుతుంది
- కాట్రేవుపల్లి పంప్‌హౌస్ పరిశీలించిన ముఖ్యమంత్రి



**మక్తల్, జూన్ 4 (ప్రజా ప్రతిభ):**

పాలమూరు ప్రాంత వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోసే మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతుల కలలను సాకారం చేసే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులను స్వయంగా పరిశీలించేందుకు గురువారం బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్‌కు చేరుకున్న సీఎం, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావుతో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంక తదితరులు ఘన స్వాగతం పలికారు. ఫోటో గ్యాలరీలో ప్రాజెక్టు ప్రగతిప్రాజెక్టుకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి, మంత్రులు ఆసక్తిగా వీక్షించారు. కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత బ్యారేజీల నిర్మాణం, కాలువల రూపకల్పన, ఎత్తిపోతల వ్యవస్థ, సాగునీటి పంపిణీ విధానం తదితర అంశాలను ఫోటోలు, ప్లాన్ మ్యాప్స్ ద్వారా ఇరిగేషన్ అధికారులు వివరించారు. పంప్‌హౌస్ వద్ద సీఎం సమీక్షఅనంతరం మక్తల్ మండలంలోని కాట్రేవుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న భారీ పంప్‌హౌస్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. పనుల వేగం, నాణ్యత, పూర్తిచేసే గడువుపై అధికారులను ప్రశ్నిస్తూ పలు కీలక సూచనలు చేశారు. ప్రాజెక్టు పూర్తయితే పాలమూరు ప్రాంతంలో సాగుభూములు విస్తరించి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. రైతుల ఆశలకు కొత్త వెలుగుఎన్నో ఏళ్లుగా నీటి కోసం ఎదురుచూస్తున్న మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంత రైతులకు ఈ పథకం వరంలా మారనుంది. కృష్ణా-భీమా జలాలను ఎత్తిపోసి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 2001-02 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల సందడి
- గురువుల సాక్షిగా మళ్లీ బాల్య జ్ఞాపకాలలోకి ప్రయాణం

**తలకొండపల్లి, జూన్ 4 (ప్రజా ప్రతిభ):**

తలకొండపల్లి జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 2001-02 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ తమను తీర్చిదిద్దిన పాఠశాల, గురువులు, స్నేహితులను ఎప్పటికీ మరువలేమన్నారు. నేటి హోదాలు, బాధ్యతలు, పరుగుల జీవితాన్ని కాసేపు పక్కనపెట్టి మళ్లీ విద్యార్థి దశలోకి వెళ్లిన అనుభూతి కలిగిందని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు, జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల తర్వాత బాల్య మిత్రులను కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఈ సమ్మేళనం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకుండా సమాజ సేవ, పాఠశాల అభివృద్ధి కోసం కలిసి పనిచేసే వేదికగా మారాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, పరమేశ్వర్, శ్రీనివాసరావు, సురేష్‌రెడ్డి, జానకి, రామయ్య, రమేష్ తదితరులు పాల్గొని




విద్యార్థులను అభినందించారు. సమ్మేళనం ఆప్యాయ పలకరింపులు, పాత జ్ఞాపకాల పంచుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా కొనసాగింది. పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధం ఇలాగే జీవితాంతం కొనసాగాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

# దళిత హక్కుల పరిరక్షణే లక్ష్యం

- రాష్ట్రస్థాయి శిక్షణ సమావేశంలో తలకొండపల్లి నాయకుల సందడి
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన.. రెండు రాష్ట్రాల నేతలకు శిక్షణ

**తలకొండపల్లి, జూన్ 4 (ప్రజా ప్రతిభ):**

దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన దళిత సంఘాల నాయకులతో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి శిక్షణా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి తలకొండపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు హాజరై చట్టాలపై అవగాహన పెంపొందించుకున్నారు. హైదరాబాద్ రామంతపూర్‌లోని ఎంజాయ్ మీటింగ్ హాల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు నందగోపాల్, చిట్టిబాబు పాల్గొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాలు, రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయ అంశాలపై విస్తృతంగా వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు రాష్ట్రాలకు చెందిన దళిత, ప్రజా సంఘాల నాయకులకు చట్టాల అమలు, బాధితులకు అందే న్యాయ పరిరక్షణలు, సంఘాల బాధ్యతలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ, దళితులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలంటే చట్టాలపై పూర్తి అవగాహన అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో చైతన్యం పెంచి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీబీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జోగు రమేష్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి--రఘురాములు, సీబీఎంసీ కమిటీ చైర్మన్ డేవిడ్, జర్నలిస్టు నాయకుడు దరువుల శంకర్, అడ్వకేట్ రమ్య, సామాజిక కార్యకర్తలు కుమార్, చంద్రకళ, భాగ్య తదితరులు పాల్గొన్నారు. "చట్టాలపై అవగాహనతోనే దళితుల సాధికారత" దళిత సంఘాల నాయకులు శిక్షణలో పొందిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక న్యాయం కోసం మరింత బలోపేతంగా పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### మండల ప్రత్యేక అధికారి,ఖమ్మం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీరామ్.

**టేకులపల్లి,జూన్ 04( ప్రజా ప్రతిభ ):**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా టేకులపల్లి మండలంలోని 9 గ్రామ పంచాయతీలలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. మేల్లమడుగు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు గ్రామసర్పంచ్ ఈర్సా విజయ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల ప్రత్యేక అధికారి, ఖమ్మం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీరామ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ రాబోయే వర్షాకాలంలో పారిశుధ్యం, పిచ్చి మొక్కల తొలగింపు, డ్రైనేజీల శుభ్రతను, సురక్షిత తాగునీరు, ఘణ వ్యర్థ పదార్థాల నిర్వహణ, జల సంరక్షణ మన సంరక్షణ, మొక్కల పెంపకం వ్యవసాయ శాఖలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యుత్ సమస్యలు నేటిపారుదల శాఖకు సంబంధించిన సమస్యలు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణ ఇంకుడు గుంతల ఏర్పాటు మొక్కల పెంపకం వరద నివారణ చర్యలు కొత్తగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎస్




డబ్ల్యూఎం నియమ నిబంధనలు పై గ్రామస్తులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఈసం శ్రీనివాసరావు, ఇల్లందు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, టేకులపల్లి ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్, ఉపాధి పథకం ఏపీవో కాళంగి శ్రీనివాస్, డిఆర్ డి ఏ అధికారి రాజు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తిరుపతి, గ్రామ కార్యదర్శి జీవన్, ఏఈఓ రెహనా బేగం, ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంద్రజ, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్వే చదువు స్వయం ఉపాధికి పరిమితం

## సాంకేతిక విద్యా శాఖ విద్య లో సాంకేతిక సమస్యలు

## పాలిటెక్నిక్ సర్వే కోర్స్ గుర్తించని ప్రభుత్వం

## శిక్షణ పొందిన నిరుద్యోగుల ఆందోళన

## లైసెన్స్ సర్వేర్ గా నియమించాలి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పంతో సాంకేతిక విద్యా మండలి భూ సర్వే కోర్సును ప్రవేశపెట్టింది. అప్పటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నాలుగు నెలల భూముల సర్వే కోర్సు చదివిన వేలాదిమంది నిరుద్యోగులు ఉపాధి లేక ఉద్యోగాలు లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నప్పటికీ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లైసెన్సు సర్వేలను నియమించినప్పటికీ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు 2006 సంవత్సరం నుంచి. దాదాపు 20 సంవత్సరాల పాటు ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని అప్పటి పాలిటెక్నిక్ కళాశాల సర్వే కోర్స్ మాజీ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్ ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలలో భూములకు సంబంధించిన సర్వే పై పూర్తి నైపుణ్యత కలిగిన నిరుద్యోగులు చైన్ క్రాఫ్, స్టాఫ్ సర్వే, లెవలింగ్, తేదోలైట్, కాంపస్, విభాగంలో అత్యాధునిక పరికరాలతో శిక్షణ పొందినప్పటికీ ప్రయోజనం లేకపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోర్సును ప్రవేశ పెట్టడం తప్ప శిక్షణ పొందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కకపోవడం బాధాకరమని అన్నారు. చివరకు స్వయం ఉపాధి కూడా దొరకకుండా అనేకమంది యువకులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన అన్నారు. అప్పటి ప్రభుత్వం ఎంతో సంకల్పంతో పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశపెట్టిన భూముల సర్వే కోర్స్ వల్ల నీరుగారి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ కోర్సు పాలిటెక్నిక్ కళాశాలలో రద్దు చేశారు. ఆనాడు చదువుకున్న నిరుద్యోగులకు వెంటనే లైసెన్స్ సర్వేయర్ గా నియమించాలని రవిశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.





## సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే

# చల్లా వంశీచంద్ రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు

తలకొండపల్లి జూన్ 4 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. యువతకు నిరంతర స్ఫూర్తిగా నిలిచే శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని నిండు మనస్సుతో ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్లా శ్రీనివాస్ గౌడ్ ఆయన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాసరెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా సునంద అజీమ్ ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాజీ ఎంపీటీసీ రాములు పబ్బతి వెంకటయ్య మాజీ సర్పంచులు రమేష్ శంకర్ నరసింహారెడ్డి సర్పంచ్ మహేందర్ ఫరీద్ రామ్మోహన్ రెడ్డి రాజేందర్ శంకర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు



## ముంపు సమస్యపై పోలవరం

# అథారిటీ బృందం పారదర్శకంగా సర్వే చేయాలి'

## -పీపీఏ బృందానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లేఖ అందజేసిన బీఆర్ఎస్ నేతలు

బూర్గంపహాడ్, జూన్ 04, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో జరుగుతున్న సర్వే లో భాగంగా పోలవరం బ్యాక్ వాటర్ ముంపు ప్రభావంతో భద్రాచలం ఏజన్సీతో పాటు బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల ప్రజలు లక్షలాది మందికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని...ముంపు సమస్యకు సంబంధించి పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందం(పీపీఏ) రెండు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ముంపు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నేతృత్వంలో భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు బీఆర్ఎస్ నేతలతో కలిసి గురువారం సారపాక ఐటీసీ అతిథిగృహంలో బృందం సభ్యులకు లేఖ (వినతిపత్రం) అందజేశారు. పోలవరం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ప్రభావం కారణంగా భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లో పలు ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతమైన సారపాక, ఐటీసీ పేపర్బోర్డు, స్పెషాలిటీ పేపర్స్ డివిజన్(5 వేల కుటుంబాలకు ఆధారం), అశ్వాపురంలోని హెవీ బాటల్ప్లాంట్, దుమ్ముగూడెంలో హైడల్ ప్రాజెక్టు, పరిసర గ్రామాలు, నివాస ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు.

అప్ స్ట్రీమ్ కాపర్ డ్యామ్ పూర్తి చేయడం, స్పిల్వేతో నదీ ప్రవాహాలను మళ్లించడం 2021లో బ్యాక్ వాటర్ ప్రభావానికి సంబంధించి ప్రాజెక్టు సమర్థవంతంగా అమలులోకి వచ్చిందని... 2022 వరదల సమయంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావంతో భద్రాచలం, బూర్గంపహాడ్, సారపాక ఇతర గ్రామాలు, పట్టణాలు, పారిశ్రామిక ప్రాంతాలు తీవ్ర వరదలను ఎదుర్కొన్నాయన్నారు. భద్రాచలం వద్ద సెంట్రల్ వాటర్ కమీషన్(సీడబ్ల్యూసీ) గేజ్ రికార్డుల ప్రకారం జూలై 2022లో గరిష్ట వరద స్థాయి 54.18 మీటర్లు (177.73 అడుగులు) చేరుకోగా ఆ కాలంలో సంభవించిన విస్తృత విధ్వంసం నుంచి ప్రజలు అనుభవించిన వరద విధ్వంసం, నష్టాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఈ బ్యాక్ వాటర్ ప్రేరేపిత వరదల కారణంగా భద్రాచలం పరిసర ప్రాంతాల్లో లక్షమందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని, అంతేకాకుండా 40శాతం నీటమునిగిందని, 2 వేల కుటుంబాలు మునిగిపోవడం వల్ల పదే పదే వరద ప్రభావం ఈ ప్రాంతంపై పడుతూనే ఉందని ఆ లేఖలో ప్రస్తావించారు. అయితే నేటికీ పోలవరం ముంపు బాధితులకు జరిగిన నష్టం అంచనా వేయలేదని.. పరిహారం ఇవ్వలేదని స్పష్టమైంది.

ప్రస్తుతం పోలవరం నిర్వహణతో ఏడాది పొడవునా హెచ్చరిక స్థాయి పరిస్థితులు కొనసాగుతాయని, దీంతో ముంపు ప్రభావిత ప్రాంతాలు పదే పదే ప్రమాదాలకు గురవుతాయని బ్యాక్ వాటర్ స్థాయి సూచిస్తుందన్నారు. పోలవరం కాపర్ డ్యామ్ పూర్తయిన తర్వాత నమోదైన వరద స్థాయి బట్టి ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. 2021 వరదస్థాయి 27.43 మీటర్లు, 2022లో 54.88 మీటర్లు, 2023లో 43.70 మీటర్లు, 2024లో 48.04 మీటర్లు, 2025లో 48.58 మీటర్లుగా గణాంకాలు తెలంగాణలో భద్రాచలం, ఇతర ఎగువ ప్రాంతాలపై పోలవరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న ఎరుగుతున్న ప్రభావాన్ని స్పష్టంగా తెలియచేస్తుందని పేర్కొన్నారు. బ్యాక్ వాటర్ ఎఫెక్ట్ భద్రాచలం తూర్పు, పడమర వైపు వరద ఒడ్డులను అధిగమించడం ద్వారా నీరు భద్రాచలం పట్టణంలోకి ప్రవేశిస్తుందని.. దీంతో ప్రమాదకర ప్రాంతాలను కవర్ చేయడానికి వరద ఒడ్డులను విస్తరించడం, బలోపేతం చేయడం తక్షణ అవసరంగా పేర్కొన్నారు. బూర్గంపహాడ్లో భూముల ముంపునకు గురవుతున్న బాధిత ప్రజలకు తక్షణ పరిహారం అందించడం, గోదావరి, కిన్నెరసాని నదుల వెంబడి బ్యాక్ వాటర్ ప్రభావం నుంచి గ్రామాన్ని రక్షించడం అవసరమన్నారు. హైదరాబాద్, ఖరగ్పూర్, రూర్కీ ఐఐటీలు, వ్యాప్స్, సెకో, ఇతర నిపుణుల ఏజెన్సీలు నిర్వహించిన అధ్యయనాల ప్రకారం 38 గ్రామాల్లో విస్తరించి ఉన్న 184 చదరపు కిలోమీటర్లు పోలవరం ప్రాజెక్టు నుంచి ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ప్రభావాలకు గురయ్యే అవకాశం ఉందని ఆ లేఖలో గుర్తుచేశారు.

ప్రధానంగా భద్రాచలం, చుట్టుపక్కల పట్టణాలు, గ్రామాల్లో 2022 బ్యాక్వాటర్ ప్రేరేపిత వరదల వల్ల నష్టపోయిన లక్ష మందికి పైగా ప్రజలకు తక్షణ పరిహారం, బ్యాక్ వాటర్తో 2వేల కుటుంబాలకు పరిహారం, పునరావాసం, శుద్ధిచేసిన మురికినీటిని గోదావరిలోకి పంపింగ్ కోసం పంపింగ్ స్టేషన్లు, ట్రీట్ మెంట్ ప్లాంట్లు తక్షణం నిర్మించాలని, 5 కిలోమీటర్ల పొడవునా వరద ఒడ్డులను నిర్మించి భద్రాచలం వైపు వరద రక్షణ కట్టలను బలోపేతం చేయడం, పెంచడం చేయాలని, బూర్గంపహాడ్లో శాశ్వత ముంపులో భూములు కోల్పోయే గ్రామస్థులకు పరిహారం ఇవ్వాలని, బూర్గంపహాడ్, సారపాక ప్రభావిత ప్రాంతాల్లో వరద బ్యాంకుల నిర్మాణం, సమగ్ర రక్షణ చర్యలు చేపట్టాలనే ప్రధాన డిమాండ్లను పీపీఏ బృందానికి లేఖ ద్వారా ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందం సమస్యలను అత్యంత సీరియస్ గా పరిగణించి పై డిమాండ్లపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

పీపీఏ బృందానికి లేఖను అందించిన వారిలో భద్రాచలం ఇన్చార్జ్ మానే రామకృష్ణ, కోటగిరి ప్రబోద్కుమార్, రేపాక పూర్ణచందర్రావు, బూర్గంపహాడ్ నుంచి మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ సిరిపురం స్వప్న, బొల్లు సాంబ, పాటి అశోక్, మేడిగం లక్ష్మినారాయణరెడ్డి, కృష్ణ, శ్రీను, అశ్వాపురం నుంచి మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సూదిరెడ్డి గోపిరెడ్డి, వెన్న అశోరకుమార్, శివారపు డాక్టర్ బాబు, మణుగూరు నుంచి మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, యాదగిరి గౌడ్లతో పాటు నాలుగు మండలాలకు చెందిన నాయకులు పెద్దసంఖ్యలో ఉన్నారు.



## డయల్-100 కాల్‌కు స్పందించిన

# పోలీసులపై దురుసు ప్రవర్తన

### విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు






తిరుమలాయపాలెం, జూన్ 4 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో డయల్-100 కాల్‌కు స్పందించి వెళ్లిన బ్లూ కోట్ డ్యూటీ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. గురువారం రాత్రి 10:45 గంటల సమయంలో జల్లేపల్లి గ్రామానికి చెందిన కటుకూరి రాణి డయల్-100కు ఫోన్ చేసి తన భర్త ఉషా కిరణ్ మద్యం మత్తులో తనను తీవ్రంగా వేధిస్తున్నాడని, అనుమానిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, వెంటనే రాకపోతే తనను చంపే ప్రమాదం ఉందని ఫిర్యాదు చేసింది. దీంతో బ్లూ కోట్ డ్యూటీలో ఉన్న పోలీసులు రాత్రి 11 గంటలకు గ్రామానికి చేరుకుని బాధితురాలి ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో మద్యం మత్తులో ఉన్న ఉషా కిరణ్ పోలీసులను ప్రశ్నిస్తూ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారిపై దాడికి యత్నించి విధి నిర్వహణకు ఆటంకం కలిగించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో కటుకూరి ఉషా కిరణ్‌పై చట్టపరమైన కేసు నమోదు చేశారు. డయల్-100 సేవలను అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించాలని, విధుల్లో ఉన్న పోలీసులకు ప్రజలు సహకరించాలని, విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కూచిపూడి జగదీష్ హెచ్చరించారు.

## సమాజం పట్ల

# సామాజిక దృక్పథం కలిగిఉండాలి

### - ఆర్విబిఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ ఔదార్యం.

### - చిన్నారులకు పలకలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.




టేకులపల్లి, జూన్ 04 ( ప్రజా ప్రతిభ):

సామాజిక స్పృహతో తమ వంతు ప్రయత్నం గా యువకులు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని, ఈనాడు ఈ బాధ్యత నుంచి చాలామంది దూరంగా ఉంటున్నారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పేర్కొంటూ, ఆర్ వి బి ఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ చైర్మన్ బానోత్ విజయ, కార్యదర్శి భానోత్ రమేష్ లను గుమ్మడి అభినందించారు. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక తండా గ్రామంలో గురువారం ఆర్ వి బి ఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుమ్మడి నరసయ్య పాల్గొని చిన్నారులకు పలకలు, బలపాలను పంపిణీ చేశారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు మొత్తం 6,300 మందికి ఈ పలకలను ఉచితంగా అందజేస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడి మాట్లాడుతూ రమేష్ హైదరాబాదులో ఒక ప్రైవేటు కంపెనీలు ఉద్యోగం చేస్తూ తన వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ఇదే విధంగా కొనసాగిస్తూ ముందు ముందు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన రమేష్ ను కోరారు. అంతకుముందు గుమ్మడి నరసయ్యను శాలువాతో రమేష్, విజయలు సత్కరించారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, అంగన్వాడి టీచర్ మాలతి, ఆయా లను కూడా సొసైటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి, నాయకులు జరుపుల సుందర్, బానోతు లింగ, పంతులు, మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, గ్రామస్తులు గుగులోతు వెంకన్న, గుగులోతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ లో బాసర విద్యాలయంలో సీటు సాధించిన ఎండి సుహానా...

## అభినందించిన గ్రామ పెద్దలు..



దమ్మపేట జూన్04,( ప్రజా ప్రతిభ):

స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదివి పరీక్ష ఫలితాలలో 558 మార్కులు సాధించి పాఠశాలకే ప్రథమ విద్యార్థినిగా నిలిచిన దమ్మపేట ముస్లిం మైనారిటీ విద్యార్థిని మహమ్మద్ సుహానా త్రిబుల్ ఐటీ లో బాసర విద్యాలయంలో సీటు సాధించింది కష్టపడి చదివితే విజయం తమ వశం అవుతుందని ఎండి సుహానా నిరూపించింది త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పలు రాజకీయ పార్టీ నాయకులు సుహానా ను అభినందించారు పదవ తరగతిలో మంచి విజయం సాధించి త్రిబుల్ ఐటీ కి ఎంపిక అవ్వడం పట్ల కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిందని గ్రామ పెద్దలు సుహానాను ఆశీర్వదించారు భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు



# పోలవరం బ్యాక్‌వాటర్ బాధితులకు న్యాయం చేయాలి

## -ప్రభావిత గ్రామాల రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**పినపాక నియోజకవర్గం, జూన్ 04, ప్రజా ప్రతిభ, (కోట. రమేష్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని గ్రామాలు, వ్యవసాయ భూములు, ప్రజల జీవనోపాధి, మౌలిక సదుపాయాలకు ఏర్పడుతున్న ముప్పుపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారి సంజయ్ నందన్ కు సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బూర్గంపహాడ్ ,అశ్వాపురం మండలాలలో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో తీవ్ర ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధికారిక అంచనాల కంటే వాస్తవ పరిస్థితుల్లో మరింత విస్తీర్ణంలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వందలాది కుటుంబాలు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి వరదల సమయంలో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం పరిస్థితులను మరింత క్లిష్టతరం చేసే ప్రమాదం ఉందన్నారు. వాగులు, ఉపవాగులు, సహజ నీటి పారుదల మార్గాలపై బ్యాక్‌వాటర్ ప్రభావం వల్ల నీటి నిల్వ సమస్యలు పెరిగి వ్యవసాయం, గ్రామీణ జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.

అశ్వాపురంలో భారత దేశానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన హెవీ వాటర్ ప్లాంట్ భద్రతకు కూడా భవిష్యత్తులో ముప్పు వాటిల్లే అవకాశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ప్రభావిత గ్రామాల్లో సమగ్ర శాస్త్రీయ బ్యాక్‌వాటర్ సర్వే నిర్వహించడంప్రత్యేక పునరావాస పునర్నిర్మాణ ప్యాకేజీ ప్రకటించడంభూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించడంఉపనదులపై బ్యాక్‌వాటర్ ప్రభావ అధ్యయనం చేపట్టడంశాశ్వత వరద నియంత్రణ చర్యలు అమలు చేయడంరక్షణ కరకట్టలు, ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, నిపుణులతో సంయుక్త కమిటీ ఏర్పాటు క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించడం ప్రభావిత ప్రాంతాలను లినిరంతరం పర్యవేక్షించే వ్యవస్థ ఏర్పాటుశాస్త్రీయ అధ్యయనం, ప్రజాభిప్రాయం లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని సూచించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నైనా సంబంధిత వర్గాలతో సంప్రదింపులు లేకుండా అమలు చేయరాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సంబంధిత అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

## దమ్మపేట మండలంలో పలు కార్యక్రమాలులో పాల్గొన్నా

### భారస నాయకులు సోయం వీరభద్రం





**దమ్మపేట జూన్04 ,(ప్రజా ప్రతిభ):**

దమ్మపేట మండలం అర్బన్ కాలనీ నందు దమ్మపేట మండల సీనియర్ ఆదివాసి నాయకులు సోయం రామ్మూర్తి దశదినకర్మల హాజరు అయి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించి నివాలులు అర్పించిన జిల్లా ఆదివాసి నాయకులు సోయం వీరభద్రం

దమ్మపేట మండలం కేంద్రశీ మల్లారం కాలనీ లో శీలం. శ్రీను కొన్ని రోజుల క్రితశీ అనారోగ్యంతో ఖమ్మం మమత జనరల్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకోని యింటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీను వారి స్వగ్రుహం వద్ద పరామర్శించి ఆరోగ్య,స్థితిగతులను అడిగి తెలుసుకోని మనో మనోధైర్యం నింపిన బి.ఆర్ఎ.స్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమం లో సోయం కోటేశ్వరావు,సోయం సత్యనారాయణ, సోయం ఉమామహేశ్వరారావు,రాజేష్జి.ఎస్.ఎస్ యువజన నాయకుడు అరెమ్. ప్రశాంత్, కీసరి. మల్లికార్జునరావు సోయం. వెంకన్నబాబు,వూకే నరసింహ రావు,పద్దం.నాగేశ్,యువనేత వాడే వీరస్వామి తధితరులు పాల్గొన్నారు

## ములకలపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### - ప్రారంభించిన సర్పంచ్ చంద్రలేఖ

### - భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి





**ములకలపల్లి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహబూబాబాద్‌కు చెందిన 'సూర్య హాస్పిటల్' సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కొర్సా చంద్రలేఖ రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల అంజి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్న సూర్య హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. మండల పరిధిలోని ప్రజలందరూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, కంటి చూపు సమస్యల నుండి ఉపశమనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి కాంగ్రెస్ నాయకులు శనగపాటి రవి, నరేష్, హాస్పిటల్ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు జీలుగులు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్

**ఎర్రుపాలెం, జూన్ 4 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని మీనవోలు, అయ్యవారిగూడెం సొసైటీ ల నందు రైతులకు జిలుగుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరు సొసైటీలో వచ్చే ప్రతి ఒక్క గింజలను కొనుగోలు చేయాలని దళారులను నమ్మకుండా సొసైటీ లోనే నాణ్యమైనటువంటి విత్తనాలను సరఫరా చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేమిరెడ్డి అనురాధ, మీనవోలు సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జానీ బాషా, సర్పంచ్ కోట కన్నమ్మ, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, అయ్యవారిగూడెం సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, సర్పంచ్ కలసాని నాగరాజు, మండల నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# మహిళలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక

## అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామం,

**దమ్మపేట జూన్04,( ప్రజా ప్రతిభ);**



అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా సమావేశంలో ఆయన పాల్గొని మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, మహిళా విభాగం మహిళా నాయకురాలు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో ప్రజలతో మరింత అనుబంధం పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, మహిళలు రాజకీయాల్లో, సామాజిక రంగంలో, ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలే ప్రధాన బలమని, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మహిళా కార్యకర్తల కృషి ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గత కొంతకాలంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల, చెరువుల అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్యా మరియు వైద్య రంగాల్లో చేపడుతున్న చర్యలు, మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా పెట్టుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు వంటి అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్న సందర్భాల్లో వాస్తవాలను ప్రజలకు వివరించాలని మహిళా నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మహిళలు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పార్టీ నాయకత్వం మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా మహిళా నాయకులు వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజాస్వామ్య విలువలను యువతకు తెలియజేయడంలో మహిళా నాయకులు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చూడాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న మహిళా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం మహిళా నాయకులతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా చర్చించి మండలాల వారీగా పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, మహిళా నాయకులు పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృత స్థాయి సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామం, జూన్ 4:అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా సమావేశంలో ఆయన పాల్గొని మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, మహిళా విభాగం నాయకులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో ప్రజలతో మరింత అనుబంధం పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, మహిళలు రాజకీయాల్లో, సామాజిక రంగంలో, ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలే ప్రధాన బలమని, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మహిళా కార్యకర్తల కృషి ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గత కొంతకాలంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల, చెరువుల అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్యా మరియు వైద్య రంగాల్లో చేపడుతున్న చర్యలు, మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా పెట్టుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు వంటి అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్న సందర్భాల్లో వాస్తవాలను ప్రజలకు వివరించాలని మహిళా నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మహిళలు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పార్టీ నాయకత్వం మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా మహిళా నాయకులు వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజాస్వామ్య విలువలను యువతకు తెలియజేయడంలో మహిళా నాయకులు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చూడాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం మహిళా అధ్యక్షులు తో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా చర్చించి మండలాల వారీగా పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా శిక్షణా కార్యక్రమం

### - పట్వారీగూడెం లోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జహీరుద్దీన్

**ములకలపల్లి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మరియు అభిమానులకు ముఖ్యాంశం. (శుక్రవారం) ఉదయం 9:00 గంటలకు పట్వారీగూడెంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్" నందు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యాచరణ మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ శిక్షణా



కార్యక్రమానికి ములకలపల్లి మండల పరిధిలోని 20 పంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మండల మహిళా అధ్యక్షురాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తప్పక హాజరుకావాలని కోరుతున్నాము. అలాగే ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు (జర్నలిస్టులు) కూడా పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జహీరుద్దీన్ ప్రకటన ద్వారా తెలిపారు.

# విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

**- నియమ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు**

**రైతులు తొందరపడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేయొద్దు**

**జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు**

**మండల వ్యవసాయ అధికారి బి అరుణ్ బాబు**



**ములకలపల్లి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):**

వానాకాలం సీజన్ ప్రారంభవుతున్న నేపథ్యంలో ములకలపల్లి మండలంలోని పలు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు, మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లోని వరి, పత్తి విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు, మరియు సోర్స్ సర్టిఫికెట్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తన డీలర్లకు మరియు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. వానాకాలం సీజన్‌కు సరిపడా నాణ్యమైన విత్తనాలను రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి. డీలర్స్ అందరూ విధిగా స్టాక్ రిజిస్టర్లు, సోర్స్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలి. దుకాణం ముందు స్టాక్ బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలి. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు డీలర్లు తప్పనిసరిగా నగదు రశీదు (బిల్లు) జారీ చేయాలి. విత్తన చట్టం 1966 ప్రకారం ఎవరైనా నియమ నిబంధనలను అతిక్రమించినా, నకిలీ విత్తనాలు విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తొందరపడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలను విత్తుకోవద్దు. అలా చేయడం వల్ల మొలక శాతం తగ్గి, దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలి. కొన్న తర్వాత విధిగా బిల్లులు అడిగి తీసుకోవాలి. మార్కెట్లో లూజు విత్తనాలు, లేబుల్ లేని విత్తనాలు, అలాగే నిషేధిత గ్లైపోసెట్ మరియు బిజీ-3 పత్తి విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దు. గ్రామాల్లో ఎవరైనా చట్టవిరుద్ధంగా లూజు విత్తనాలు లేదా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, వెంటనే వ్యవసాయ లేదా పోలీస్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు, స్థానిక విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డకు 24 ఇందిరమ్మ ఇళ్లు..

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు సభ**



**తిరుమలాయపాలెం, జూన్ 4 (ప్రజా ప్రతిభ)**

తిరుమలయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' ముగింపు సందర్భంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లమల కీర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా ముగింపు దశకు చేరుకుందని తెలిపారు. ఎర్రగడ్డ గ్రామానికి 24 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లమల కీర్తి, మీరం కుమార్, హౌసింగ్ ఈఈ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ సాహితి, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల ప్రతాప్, బెల్లం శ్రీధర్, సుధాకర్, నరసింహారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ఈ ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ సర్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పన**

**ప్రణాళిక జరుగు కార్యక్రమాలను వార్డు ప్రజలు వినియోగించుకోండి- మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ**

**ప్రతి ఒక్క అధికారితో ప్రజలతో మమేకమై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ వైస్ చైర్మన్- కట్ల సంతోష్**

**ఇందిరమ్మ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ పై ఉన్న సమస్య ను మధిర డిఎం తో మాట్లాడి పరిష్కరించి న వైస్ చైర్మన్ కట్ల సంతోష్**





**వైరా జూన్ 4 ( ప్రజా ప్రతిభ)**

మున్సిపల్ కేంద్రంలో గురువారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు ప్రజలు విజయవంతంగా వినియోగించుకున్నారు వార్డులో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పెన్షన్ కు అర్హత ఉండి పెన్షన్ రానటువంటి వారు కరెంటు సమస్యలు మురుగుకాల సమస్యలు శానిటైజర్ సమస్యలు ఉన్నవారు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా గా ముందుకు వెళ్లారు రెవెన్యూ సిబ్బంది సర్ ప్రోగ్రాం పై అవగాహన కల్పిస్తూ ఓట్ల లిస్టులో ఉన్న ఓటర్ జాబితా చూసుకోవాలని తెలియజేశారు అలాగే ఆ వార్డులకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లపై కూడా ఉన్న బిల్లుల యొక్క సమస్యలను వీలైనంత త్వరగా తీరుస్తామని అధికారులు తెలిపారు పెన్షన్ దారుల గురించి మాట్లాడుతూ 56 సంవత్సరాలు నిండి ఉన్న ప్రతి ఒక్కలకు పెన్షన్ వస్తుందని ఒక్కసారి అప్లై చేసుకుంటే మళ్ళీ చేసుకోవాల్సిన అవసరం లేదని ఒకవేళ అప్లై చేసుకోపోతే ఇప్పుడు చేసుకోవచ్చని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైరా పట్టణ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతం చేశారు.

# వైరా జూనియర్ కాలేజ్‌లో అడ్మిషన్లు వినియోగించుకోండి...

**జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి.**

**తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి స్కూలు స్థాయి నుండి కళాస్థాయి వరకు మిడ్ డే మీల్స్ నిర్వహణ**

**విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఏర్పాటు..**




**వైరా జూన్ 4( ప్రజా ప్రతిభ)**

పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు జూనియర్ కాలేజీలో చేరటానికి ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తెలిపారు కళాశాలలో డిజిటల్ బోర్డులు రెగ్యులర్ గ్రూపులతో పాటు పాలిటెక్నిక్ గ్రూపులు ఉండటంతో విద్యార్థులు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు ప్రభుత్వ కళాశాల ద్వారా చేరడం వల్ల ఇంజనీరింగ్ కళాశాలలో 20 శాతం రిజర్వేషన్లతో ప్రయారిటీ లభిస్తుందని పేర్కొన్నారు



## ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి

**రత్నం కవిత ఆధ్వర్యంలో ఓటర్ మ్యాపింగ్**

**ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్**




**భద్రాచలం జూన్ 4 (ప్రజా ప్రతిభ)**

భద్రాచలం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఉప సర్పంచ్, వార్డు మెంబర్ శ్రీమతి రత్నం కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాల సేకరణ, ఇంటింటి సర్వే, ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా పారదర్శకంగా మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహించాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రత్నం కవిత మాట్లాడుతూ, వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నామని, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట అభివృద్ధి పనుల వినతి పత్రం సమర్పణ



**ములకలపల్లి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోని పలు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కలిసి తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు, గడ్డం ఉదయ్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ... గతంలో డబుల్ బెడ్‌రూమ్ రాని అర్హులకు అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. పుట్టతోగు, తుమ్మలకుంట గ్రామాలకు అంగన్‌వాడీ భవనాలు, ఆనందపురం స్కూల్‌కు మరియు తిమ్మంపేట హెల్త్ సెంటర్‌కు (నీరు, కరెంట్ సదుపాయంతో పాటు) ప్రహరీ గోడలు నిర్మించాలి. అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు, కల్వర్టులు మంజూరు చేయాలి. తిమ్మంపేట, రాజీవ్ నగర్ (ఆర్ అండ్ బి రోడ్డు పక్కన) కాలనీలలో సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలి. పుట్టతోగు, తిమ్మంపేట కాలనీ, ఆనందపురం గ్రామాలకు సెంట్రల్ లైటింగ్ మరియు గ్రామపంచాయతీ ఆఫీస్‌లో బోరు, మోటార్ మంజూరు చేయాలి అన్నారు. ఈ సమస్యలన్నింటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు, అధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు.

## ఘనంగా రాష్ట్రకాంగ్రెస్ నాయకులు వంశీచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నిర్వహించిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ - కట్లా సంతోష్**

**తొమ్మిదో వార్డు ప్రజలతో కలిసి కేక్ కట్ చేసిన వైస్ చైర్మన్**



**వైరా జూన్ 4 ప్రజా ప్రతిభ**

మండల పరిధిలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంశీచంద్రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వార్డు ప్రజలతో కలిసి కేక ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని వంశీచంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖమ్మం జాయింట్ కలెక్టర్ డిసిసి కమిటీ చైర్మన్‌ను కలిసిన

**ఖమ్మం జిల్లా కాంట్రాక్టర్ల జేపీసీ నాయకలు... ఉదయ్ శరత్ నాగరాజు శ్రీనాథ్ రాజశేఖర్**



**వైరా జూన్ 4 ( ప్రజా ప్రతిభ )**

గురుకులాల టెండర్లు ఐటీ రిటర్న్స్ ట్రేడ్ లైసెన్స్ తదితర సర్టిఫికెట్ల మినహాయింపు కిరాణం గుడ్ల టెండర్లను డిపిసి లెవెల్ లో ఇవ్వాలని అదేవిధంగా క్యాటరింగ్ కూరగాయలు ఫ్రూట్స్ చికెన్ మటన్ స్లీపింగ్ శానిటేషన్ టెండర్లు గతంలో జరిగిన విధంగానే డిపిసి పద్ధతులు ఇవ్వటం జరిగినది కానీ ఈ టెండర్స్ నియమ నిబంధనలు సామాన్యుల బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీలకు టెండర్లు వచ్చే విధంగా లేవని కొత్తగా వచ్చే టెండర్దారులకు కూడా అవకాశం కల్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శుక్రవారం
జూన్ 05, 2026

# మున్సిపల్ సమావేశంలో రసాభాస

**మీడియాను కౌన్సిల్ సమావేశంలోకి అనుమతించకపోవడంతో పెద్ద ఎత్తున నిరసన తెలిపిన.**

**సిపిఐ బిఆర్ఎస్ కౌన్సిలర్లు,**

**59 కోట్ల నిధుల, పనులపై అధికార పక్షాన్ని నిలదీసిన సిపిఐ బిఆర్ఎస్ కౌన్సిలర్లు .**

**బిఆర్ఎస్ సిపిఐ కౌన్సిలర్లతో శృతి కలిపి అధికార పక్షాన్ని అధికారులను నిలదీసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ,**

**కొత్త కూరగాయల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలని ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని,**

**శ్రీ రాముని కళ్యాణం రోడ్డుపై జరిగే పద్ధతిని ఎండగట్టిన ,**

**సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ,**

**పూస పెల్లి రోడ్డు పత్తిపాక రోడ్డు ఏ క్యాబిన్ రోడ్ నిర్మించాలని నిలదీసిన,సిపిఐ ఫ్లోర్ లీడర్.**

**18 ,25 వార్డుల్లో సమస్యలపై అధికారులను నిలదీసిన ,**

**18 వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్,**

**25వ వార్డ్ కౌన్సిలర్ నర్రా సంధ్య శ్రావణ్ .**

మహబూబాబాద్ జూన్ 4(ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపల్ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో రసాభాసగా మారింది.ముఖ్యంగా సిపిఐ బిఆర్ఎస్ కౌన్సిలర్లు 59 కోట్ల నిధులపై వార్డుకు 50 లక్షల పనులు జరగడం లేదని అడగగా కాంగ్రెస్ పక్షం వార్డుల్లో వర్కులు జరుగుతున్నాయి అనగానే పెద్ద ఎత్తున నిరసన తెలిపారు ఏ వార్డులో 50 లక్షల నిధులతో వర్కులు జరుగుతున్నయో చెప్పాలని అధికార పక్షాన్ని అధికారులను నిలదీశారు.మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోకి మీడియాను అనుమతించకపోవడంతో పెద్ద ఎత్తున సిపిఐ బిఆర్ఎస్ కౌన్సిలర్లు పోడియం దగ్గరికి వచ్చి అధికారులను ప్రజా ప్రతినిధులను నిలదీశారు.ఈ





సమావేశంలోకి మీడియాను అనుమతించాలని డిమాండ్ చేసి నిరసన తెలిపారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు బిఆర్ఎస్ సీపీఐ కౌన్సిలర్లతో కలిసి సమస్యలన్నీ పరిష్కరించాలని వార్డుకు నిధులు కేటాయించాలని అభివృద్ధి పనులు చేపట్టాలని శృతి కలిపారు .ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధానమైన 33 వ వార్డు లోగల కొత్త కూరగాయల మార్కెట్ ను వెంటనే వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. మూడుసార్లు ఓపెనింగ్ చేసి ఇంతవరకు వినియోగంలోకి తీసుకురాకపోవడం బాధాకరమన్నారు గాంధీ పార్క్ ను విడుదల చేసి అన్ని విధాలుగా ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. ఓసి క్లబ్ ను కబ్జా కాకుండా చూసి ప్రభుత్వం మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకుని బహుళ ప్రయోజనాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు,రాముని కళ్యాణం రోడ్డుపైనే జరుగుతున్నా కూడా అధికారులు పట్టించుకోవడంలేదని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పత్తిపాక రోడ్డును వెంటనే నిర్మించాలన్నారు 36వ వార్డులోని ఏ క్యాబిన్ రూట్ ప్రధానంగా ఉందని దాన్ని వెంటనే నిధులు కేటాయించి రోడ్డు నిర్మించాలన్నారు.కంకర బోర్డ్ పెద్ద రోడ్డును వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నిధులు కేటాయించి వెంటనే కంకర బోర్డ్ లోని మిషన్ భగీరథ ట్యాంకును ప్రారంభించి నీళ్లు అందించాలన్నారు 18వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్ మాట్లాడుతూ వార్డులోని స్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని నిధులు కేటాయించాలని 50 లక్షలతో సిసి రోడ్లు సిసి డ్రైనేజీలు నిర్మించాలని వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా శ్రావణ్ మాట్లాడుతూ జగన్ కాలనీలోని బావిని స్క్రీనింగ్ చేసి వార్డులో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలి మంచినీటి సమస్య లేకుండా చూడాలని 50 లక్షలు వార్డుకు నిధులు కేటాయించి వెంటనే పనులు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ బడులు వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు

**బంచరాయితండలో మన ఊరు -మనబడి బడిబాట కార్యక్రమం.**

**బడిఈడు పిల్లలంతా ప్రభుత్వ బడుల్లోనే చేరాలి:**

**పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్,**

**ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి.**

మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో గురువారం మన ఊరు -- మనబడి బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్,ప్రధానోపాధ్యాయురాలువిజయలక్ష్మి ఉపాధ్యాయులు సురేష్, సర్పంచ్ కమ్లి పూల్యా, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారాయని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, రాగిజావ, డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం బోధన వంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ప్రతి బడిఈడు పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు.పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం,తాగునీటి సదుపాయం,గ్రంథాలయం, క్రీడా సామగ్రి, డిజిటల్ తరగతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.




ప్రైవేట్ పాఠశాలల్లో చదివించేందుకు అప్పులు చేయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య పూర్తిగా ఉచితంగా లభిస్తోందన్నారు. ఉపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బలమైన పునాది అని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామంలోని ప్రతి బడిఈడు పిల్లవాడు పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు.విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వసతులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో ప్రభుత్వ విద్య పట్ల మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తండవాసులు తదితరులు పాల్గొన్నారు.బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి -- ప్రభుత్వ బడుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# గ్రామాలలో పచ్చదనం -పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**గంజాయి, మాదకద్రవ్యాలు , బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి,**

**ప్రతి రైతు పంట మార్పిడి విధానం వైపు మొగ్గు చూపాలి,**

**సేంద్రియ ఎరువులు ప్రకృతి వ్యవసాయం చేయాలి,**

**స్వయం సహాయక బృందాలు గ్రామస్థాయి ప్రతి విభాగంలో భాగస్వాములు కావాలి,**

**జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలి,**

**గూడూరు మండలం అప్పరాజుపల్లి,పడమటి తండా గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**

మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ).

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మహబబూబాద్ జిల్లా గూడూరు మండలం అప్పరాజుపల్లి,పొనుగోడు గ్రామాలలో సర్పంచ్ లు భారత్, భాస్కర్ ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు,ఈ గ్రామ సభల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లావ్యాప్తంగా గ్రామ వార్డుసభలు నిర్వహించడం జరిగిందని,గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలన, గంజాయి మాదకద్రవ్యాల రవాణా వాడకంపై సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి నగదుప్రోత్సాహకాలు అందించడంజరుగుతుందని అన్నారు, తద్వారా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేసిన వారు అవుతారని అన్నారు,పంట మార్పిడి అంటే ఒకే భూమిలో వరుసగా వేర్వేరు పంటలను పండించడం. దీనివల్ల రైతులకు మరియు భూమికి చాలాప్రయోజనాలు ఉన్నాయి.

**పంట మార్పిడి ఉపయోగాలు.**

భూమి సారాన్ని కాపాడుతుంది
వేర్వేరు పంటలు భూమిలోని వేర్వేరు పోషకాలనుఉపయోగిస్తాయి.అందువల్ల నేల సారం తగ్గకుండా ఉంటుంది.ఎరువుల ఖర్చుతగ్గుతుంది.ముఖ్యంగా పప్పుధాన్య పంటలు నత్రజనిని నేలలో పెంచుతాయి.దీంతో రసాయన ఎరువుల అవసరంతగ్గుతుంది.కీటకాలు వ్యాధులుతగ్గుతాయి.ఒకేపంటను మళ్లీ మళ్లీ వేస్తే వచ్చే పురుగులు వ్యాధులు తగ్గుతాయి.కలుపు మొక్కల నియంత్రణ పంట మార్పిడి వల్ల కలుపు మొక్కలపెరుగుదలతగ్గుతుంది.ఉత్పత్తిపెరుగుతుంది.నేలఆరోగ్యంమెరుగుపడటంతో మంచి దిగుబడి వస్తుంది.నీటి వినియోగం అవుతుంది వేర్వేరు పంటలకు వేర్వేరు నీటి అవసరం ఉండటం వల్ల నీటి వాడకంసమర్థవంతంగా ఉంటుంది,రైతుకు ఆర్థిక లాభంవివిధ పంటల ద్వారా ఆదాయం స్థిరంగా ఉంటుంది; ఒక పంట నష్టపోయినా మరో పంట ద్వారాలాభంవస్తుంది.ఉదాహరణ వరి తర్వాత పప్పుధాన్యాలుమొక్కజొన్న తర్వాత పెసలు లేదా శనగలుఇవి పంట మార్పిడి యొక్క ముఖ్యమైన ఉపయోగాలు,వరి కొయ్యలు కాల్చడం వల్ల పర్యావరణానికి ఆరోగ్యానికి, నేల నాణ్యతకుగణనీయమైన అనర్థాలు కలుగుతాయి.ముఖ్యంగా ఇవి గమనించాలి.గాలి కాలుష్యం వరి కొయ్యలుకాల్చినప్పుడు పెద్ద మొత్తంలో పొగ, కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, స్మాగ్ వంటి హానికర వాయువులు విడుదలవుతాయి.ఇవి శ్వాసకోశసమస్యలుఆస్తమా అలర్జీలు పెంచుతాయి.నేల నాణ్యత తగ్గిపోవడంకాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నాశనం అవుతాయి.నేలలోని సేంద్రియ పదార్థం తగ్గి పంటల దిగుబడి మీద ప్రభావంపడుతుంది.అగ్ని ప్రమాదం ప్రమాదంనియంత్రణ లేకుండా కాల్చితే పొలాల నుంచి పక్కనున్న ప్రాంతాలకు మంటలు వ్యాపించే ప్రమాదం ఉంది. వాతావరణ మార్పు ప్రభావం
కార్బన్ వాయువులు పెరగడం వల్ల గ్లోబల్ వార్మింగ్ వేగవంతం అవుతుంది.పశువులకు హానిపొలాల్లో మిగిలే కాలిన అవశేషాలు పశువులు తింటే వాటి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.

**ప్రత్యామ్నాయాలు..**

కొయ్యలను నేలలో కలపడం పశువులకు ఆహారంగా ఉపయోగించడంబయోగ్యాస్ తయారీకి ఉపయోగించడంమీరు కావాలంటే, వరి కొయ్యలను ఉపయోగించి రైతులు లాభం పొందే మంచి పద్ధతులు కూడా వివరంగా చెప్పగలను.అనేది భారత ప్రభుత్వం మరియు చేపట్టిన దేశవ్యాప్తంగా సాగుతున్న ఒక వ్యవసాయ అవగాహన కార్యక్రమం.

**దీని ప్రధాన ఉద్దేశ్యం..**

నేల ఆరోగ్యాన్ని కాపాడటం
రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించడం ఆధారంగా ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడంసహజ వ్యవసాయం పద్ధతులను రైతులకు పరిచయం చేయడం ముఖ్య లక్ష్యాలు
వినియోగం నీటి సంరక్షణ ప్రోత్సాహంఉంటుందన్నారు,ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను, జనగణన జరుగుతున్న వివరాలను క్షేత్రస్థాయిలో స్వయంగాపరిశీలించారు,ఈ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహసిల్దార్ నాగ భవానీ, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్, ఇంచార్జీ ఎంపిడిఓ పృథ్వీ రాజ్,అప్పరాజుపల్లి
సర్పంచ్ భరత్ , ఉప సర్పంచ్ , పడమటి గ్రామ సర్పంచ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం నాణ్యతను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 04(ప్రజా ప్రతిభ న్యూస్:)

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం కాటారం మండలంలోని ఏఎంసి గోదాం, రుద్ర కాటన్ మిల్లు మరియు మీనాక్షి జిన్నింగ్ మిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.ధాన్యం దిగుమతి సమయంలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత ఇన్‌చార్జ్‌లకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గోదాంలలో సరైన వసతులు కల్పించడం, తగిన భద్రతా చర్యలు తీసుకోవడం, ధాన్యం నాణ్యతను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అరికట్టాలని దశల వారి ఆందోళన

**భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు.**

**పాయం చిన్న చంద్రన్న.**




మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

రైతుకు కావలసిన విత్తనాలను నాణ్యమైనవి అందించాలని కల్తీ విత్తనాలపై గట్టిగా ఏర్పాటు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ నేడు ఏర్పాటు చేసిన ఒక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని రైతాంగానికి అవసరమగు విత్తనాలను నాణ్యమైనవి సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే నకిలీ విత్తనాలు రాజ్యమేలుతున్నాయని, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విత్తన కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ అధికారుల తనిఖీలలో దొరుకుతున్న నకిలీ విత్తన సరఫరాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని చంద్రన్న అన్నారు.రైతాంగం అత్యాశకు పోయి అధిక దిగుబడుల పేరుతో మోసపోవద్దని ప్రతి విత్తన ప్యాకెట్ కు కచ్చితంగా రసీదు అడగాలని అన్నారు.రైతాంగం ఎదుర్కొంటున్న ఎరువుల ధరలు తగ్గించాలని, బ్యాంకు రుణాలు సకాలంలో అందించాలని అమెరికా యూరప్ దేశాలతో వ్యవసాయ దిగుమతుల ఒప్పందాలను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో అఖిలభారత ఐక్య రైతు సంఘం జూన్ 1 నుంచి 6 వరకు మండల కేంద్రా 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.మండల జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పూనం ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టయ్య, దుగుల రాములు ఈక బిక్షం గద్దల వెంకటయ్య, బూర్గుల మోష తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పలు రైతాంగ సమస్యలపై సమావేశం తీర్మానాలను ఆమోదించింది.

## భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ ఆవిర్భావ దినోత్సవం

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు 2500 ఇస్తామని హామీ అమలు పరచాలని డిమాండ్.**

మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

భారత జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ వీరభవన్లో మహిళా సమాఖ్య జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ళ సాంబలక్ష్మి ఆవిష్కరించగా,భారత జాతీయ మహిళా సమాఖ్య మహిళా నాయకులు చేసిన పోరాటాల కృషి నాటి నుండి నీటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన భారత జాతీయ మహిళా సమాఖ్య మహిళల ఐక్య పోరాటాలు మహిళల పైన అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు ఎన్ఎఫ్ఐ డబ్బులుగా మన సంఘం అనేకచోట్ల ముందుండి పోరాటాలు చేసిన ఘన చరిత్ర మన సంఘానికి ఉంది ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వాగ్దానమిచ్చిన రెండున్నర సంవత్సరాలు కావస్తున్న అమలుకు నోచుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రతి మహిళకు ఇవ్వాలని లేని యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి అమలు కానీ హామీల పట్ల పోరాటాలు చేస్తామని డిమాండ్ చేయగా, ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఫాతిమా మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎర్రోజు పద్మ ,అధ్యక్షురాలు ఎండి అలీమా ముడుసు రాణి గంగ ఎల్లంకి ఉమా సమ్మక్క శారద బి పద్మ మాలంబి చోటిమా స్వరూప చామంతి జ్యోతి స్వాతి యశోదరమ అనూష సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### జీవో నెంబర్ 7 రద్దు చేయాలని డిప్యూటీ తహసీల్దార్ కు వినతి .

### బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ .

మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

నేడు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్కు కోత విధించే జీవో నెంబర్ 7 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నేడు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించగా ,ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు నిధులు విడుదల చేయక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ముందుకెళ్తూ రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేస్తలేదు అన్నారు.విడుదల చేయకపోగా కొత్తగా జీవో నెంబర్ 7 నువ్వు తీసుకువచ్చి ఫీజు రియంబర్స్మెంట్ కు తూట్లు పొడిచే విధంగా కొర్రీలు పెట్టే విధంగా జీవో ఉన్నదన్నారు .వెంటనే జీవో నెంబర్ 7ను రద్దుచేసి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల జాప్యం అవడంతో చాలా కళాశాలలో మూతపడుతున్నాయని పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారుకాంగ్రెస్ తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తూట్లు పడుతుందన్నారు వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలన్నారు.రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడంతో కొన్ని కళాశాలలు విద్యార్థులను గెంటేస్తున్నాయన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి గత వైయస్




ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని లేకపోతే బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్ మెతుకు కుమార్ మంద రవి తాటిపాముల అనిల్ పరమేశ్వర్ పాల్గొన్నారు.

# గంగు కృష్ణమూర్తి త్వరగా కోలుకోవాలి

### తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి



తొర్రూర్, రూరల్, జూన్ 04, (ప్రజా ప్రతిభ):

పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, మాజీ బ్లాక్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ మరియు పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ గంగు కృష్ణమూర్తిని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గురువారం పరామర్శించారు.ఇటీవల గంగు కృష్ణమూర్తి కాలు ఫ్రాక్చర్ కావడంతో, ప్రస్తుతం ఆయన బోడ ఉప్పల్లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆయన నివాసానికి స్వయంగా వెళ్లి, కృష్ణమూర్తి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... గంగు కృష్ణమూర్తి త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, మళ్లీ ఎప్పటిలాగే ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కృష్ణమూర్తి కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. విజయ చంద్ర .



మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మండలంలోని విత్తనాలు మరియు ఎరువుల డీలర్లకు 2026 సంబంధించిన విక్రయాలపై రైతులకు వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ విజయచంద్ర డీలర్లని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను బిల్లు తో విక్రయించాలని హెచ్చరించారు. డీలర్లు తాము కొనే కంపెనీ వద్ద కానీ ,హోల్ సేల్ డీలర్ల వద్ద కానీ కొనే ముందు ఆ కంపెనీకి సంబంధించిన వ్యవసాయ శాఖ జారీ సీడ్ లైసెన్స్ లను ధ్రువీకరించుకోవాలని తెలిపారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్ లను బిల్ బుక్ లను స్టాక్ బోర్డులను ధర పట్టికను తమ షాపులో పొందుపరచుకోవాలని తెలిపారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మితే డీలర్ల లైసెన్సులను రద్దు చేస్తామని సూచించారు.ఎరువులను ఈపాస్ మెషిన్ లో నమోదు చేయాలని ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే రైతులకు విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ ఏ డి ఏ అజ్మీరా శ్రీనివాసరావు, మహబూబాబాద్ పట్టణ సిఐ రఘుపతి రెడ్డి, మహబూబాబాద్ రూరల్ సిఐ అంజలి, ఎస్సై కిరణ్ కుమార్, ఏవో టెక్నికల్ బి రాంజీ,మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి మహబూబాబాద్ మండల డీలర్ల అధ్యక్షులు వక్కల శ్రీనివాస్ , విత్తన మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

### బడిబాట కార్యక్రమం నిర్వహణపై ఎంపీడీవోలు

# మండల విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోగురువారం కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, అన్ని జిల్లా ప్రధాన అధికారులతో కలిసి 18 మండలాల ఎంపీడీవోలు మండల విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణ విజయవంతం పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులను ప్రభుత్వ మండల ప్రాథమిక, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల,ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం అత్యాధునిక సౌకర్యాలు అత్యాధునిక విద్య నూతన టెక్నాలజీ ద్వారా విద్యను అందించడం జరుగుతుందని రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించడం కోసం ప్రత్యేక డైట్ మెనూ ప్రవేశ పెట్టడం జరిగిందని, క్రీడలు మానసిక ఉల్లాసం ప్రశాంతత వాతావరణంలో విద్యను అభ్యసించడం కోసం ప్రభుత్వ విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులకు పిల్లలకు తెలియజేసి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విధంగా కార్యక్రమాలను రూపొందించి నిర్వహించాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన



పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం టాయిలెట్స్ నిర్మించాలని అంతర్గత నిర్మాణ పనులు పూర్తి చేయాలని జూన్ 12న స్కూల్లో ప్రారంభం నేపథ్యంలో ప్రతి ఒక్కటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు,పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేయుచున్న వంట సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ ఆదేశించారు,సి డబ్ల్యూ సి,అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల వివరాలు, బడి ఈడు కు వచ్చిన పిల్లల వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరించి నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రైవేటు విద్యాసంస్థలలో నడిచే వాహనాల యొక్క ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో అన్ని విభాగాల సంబంధిత అధికారులు, మండల కేంద్రాల నుండి ఎంపీడీవోలు ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

### బలపాల ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరి పిల్లల నమోదు





మహబూబాబాద్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

ఇటీవల ప్రభుత్వం అనుమతించిన ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో 2026 -2027 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నుండి బలపాల ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయడం హర్షణీయంగా భావిస్తూ నేడు బడిబాటలో భాగంగా ప్రధానోపాధ్యాయులు తేలు కుంట్ల సునీత అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి,శ్రీ నెల్లూరు శ్రీనివాసులు సమక్షంలో స్టాక్ హోల్డర్స్ సమావేశం నిర్వహించిన అనంతరం బలపాల గ్రామంలో పిల్లల నమోదు కార్యక్రమానికై ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం కల్పించే ప్రత్యేక సదుపాయాలను వివరిస్తూ ప్రీ ప్రైమరీ పిల్లల నూతన నమోదు కార్యక్రమం ప్రారంభించడమైనది.ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసులు అడ్డగడ్డ బుచ్చి రామయ్య బత్తుల రామకృష్ణ కన్నోజు నాగేశ్వరరావు కన్నోజు నవీన్ గుంతెటి శ్రీనివాస్ మంగీలాల్ నామ గాని రవి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం మమత జ్యోతి రామారావు స్కూల్ అసిస్టెంట్ వెంపటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళ ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సురన్స్ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగాలు

తొర్రూర్, రూరల్, జూన్04, (ప్రజా ప్రతిభ):

డి.ఆర్.డి.ఏ-ఈ.జి.యం.యం మహబూబాబాద్ జిల్లా ఆద్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతి, యువకుల నుండి "ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సురన్స్ కంపెనీ లిమిటెడ్" ప్రైవేట్ సంస్థలో డెవలప్మెంట్ మేనేజర్, టైపిస్ట్, ఆఫిస్ సబ్ ఆర్డినేటర్, విలేజ్ లైఫ్ మిత్రా ఉద్యోగాలకై ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ అర్హతతో 18 నుండి 45 సంవత్సరాల వయసులోపు యువతీ యువకులకు తేది. 10/06/2026 ఉ. 10:30 గం, లకు మహిళ మండల సమాఖ్య కార్యాలయం, అన్నారం క్రాస్ రోడ్, జడ్పీస్ హై స్కూల్ ప్రక్కన, తొర్రూర్ నందు ముఖా-ముఖీ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయబడునని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూధనరాజు ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్హత మరియు ఆసక్తి గల మహబూబాబాద్ జిల్లా గ్రామీణా ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా లేదా రేజ్యుం తో పాటు, విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీలతో తేది. 10.06.2026 భుధవారం రోజున ఉ. 10:30 గం, లకు. మహిళ మండల సమాఖ్య కార్యాలయం, అన్నారం క్రాస్ రోడ్, జడ్పీస్ హై స్కూల్ ప్రక్కన, తొర్రూర్ నందు జరుగు ఉద్యోగ మేళా కు హాజరు కావలసిందిగా అధికారి తెలిపారు. వివరాల కొరకు శ్రీ. జి. గణేష్, జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్. మొబైల్ నెం. 8522054266 సంప్రదించగలరు.

### ప్రజా సమస్యల పరిష్కారానికే

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### -ఎంపిడిఒ దీపిక



బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 4.

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బయ్యారం మండలం కోయగూడెం గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ లింగ నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు.ఈ సభకు మండల ఎంపిడిఒ దీపిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం,గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని చేపట్టిందని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని,వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలన్నారు.ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపిడిఒ ను పంచాయతీ పాలకవర్గం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంది రాంబాబు,సెక్రటరీ భూక్యా వెంకటేష్,వార్డు సభ్యులు గుగులోత్ వీరు నాయక్,గుగులోత్ మంగీలాల్,సూర్నపాక ఎర్రమ్మ,పూసం అరుణ,దారావత్ భాజ్యు,మాజీ సర్పంచ్ గుంట కాంతారావు,పూసం వెంకటేశ్వర్లు, తాటి రాణి,యస్.కే. ఇస్మాయిల్,ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శుక్రవారం
జూన్ 05, 2026

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఉప్పలపాడు సర్పంచ్ పానుగోత్ వెంకన్న



బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 4.

బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీలో వేసవికాలంలో విద్యార్థుల కోసం కరాటే,వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ క్యాంప్ పిఈటీ విజయనిర్మల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ పానుగోతు వెంకన్న క్రీడాకారులకు పోషకాల కోసం పండ్లు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామపంచాయతీలో ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లవేళల నా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గ్రామ పంచాయతీలో విద్య,వైద్యం,క్రీడలు, రైతుల అభివృద్ధి చెందే విదంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడి మమత,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్

### మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు



వివేకానంద నగర్,జూన్ 04(ప్రజా ప్రతిభ)

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన సందర్భంగా వృద్ధి బ్యాంక్వెట్ హాల్ బాలకృష్ణనగర్ కూకట్పల్లి నందు మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ , గొట్టుముక్కల వెంగళరావుగారు,మందాడి శ్రీనివాసరావు , తూము శ్రవణ్ కుమార్ , ఆవుల రవీందర్ రెడ్డి , నవత రెడ్డి , సాయిబాబా , ముద్దాపురం నరసింహ యాదవ్ కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా గౌసుద్దీన్ స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు .మాజీ కార్పొరేటర్ రంగా రావు .నా జన్మదిన సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్లకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, మహిళ నాయకురాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముకుల పెద్ద భాస్కర్ రావు,భద్రయ్య, ఆంజనేయులు,లక్ష్మీనారాయణ ,సంతోష్ ,ప్రభాకర్,తులసీరావు,ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ లో నిర్వచన్ ది ఫ్యూచర్ స్కూల్ ఘనంగా ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన దర్పల్లి రాజశేఖర్ రెడ్డి



ఎల్బీ.నగర్, జూన్ 4(ప్రజా ప్రతిభ )

ఎల్బీ.నగర్ శాతవాహన నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "నిర్వచన్ కిడ్స్ ది ఫ్యూచర్ స్కూల్" ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్, జిఎచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి హాజరై స్కూల్ నిర్వాహకులు వెంకట్ రెడ్డి తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ప్లే గ్రూప్ నుంచి 7వ తరగతి వరకు విద్యను అందించే ఈ విద్యాసంస్థను స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు విద్యార్థుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే విద్యా సంస్థలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆధునిక బోధనా విధానాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంగా స్కూల్ పని చేయాలని సూచించారు .అనంతరం స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలను పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమని ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరేష్, ప్రిన్సిపాల్ శ్వేత స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వన సంరక్షణ సమితి సభ్యులకు అవగాహన సదస్సు





బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 4.

బయ్యారం మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వన సంరక్షణ సమితి కమిటీ సభ్యులకు డిఎఫ్ఓ బి.విశాల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ శంకర్ మాట్లాడుతూ అడవుల్లో ప్లాస్టిక్ తొలగింపు,సంరక్షిత పర్యావరణం,రక్షిత వన్యప్రాణులు,అటవీ చట్టం గురించి వన సంరక్షణ సమితి సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎఫ్ఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,పోడు వ్యవసాయ నివారణ,అడవుల్లో కార్చిచ్చుల నియంత్రణపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు.అలాగే అక్రమ కలప రవాణాను అడ్డుకోవడం, వన్యప్రాణులను వేటగాళ్ళ బారి నుంచి కాపాడటంపై,వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు గ్రామస్థులకు తగు సూచనలు ఇస్తున్నాట్లు వారు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో పోడు వ్యవసాయానికి బదులు ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను చూపిస్తూ అటవీ భూముల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు.వన సంరక్షణ సమితి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అడవుల అభివృద్ధి,పచ్చదనం పెంపుదల కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ వెంకటేశ్వరలు,ఎఫ్ఆర్ఓ రవికిరణ్,డిఆర్ఒలు,రవి రమేష్,రేంజ్ సిబ్బంది వన సంరక్షణ సమితి కమిటీ ఛైర్మన్,వైస్ ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

## పంట అవశేషాల దహనం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ..

బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 4.

బయ్యారం మండలం నారాయణపురం గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణలో భాగంగా గురువారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సొలం బాలకృష్ణ,రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొని పంట అవశేషాల దహనం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ సందర్భంగా పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం,పర్యావరణానికి నష్టం కలగడం వంటి అంశాలను రైతులకు వివరించారు.పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో





కలియదున్ని సేంద్రియ పదార్థంగా వినియోగించాలని రైతులకు సూచించారు.అనంతరం ఇసుకమేది గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించి రైతులకు పంటల వైవిధ్యీకరణ,యూరియా వినియోగం తగ్గింపు,నానో యూరియా ప్రోత్సాహం, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం,రైతు రిజిస్ట్రీ నమోదు,నకిలీ విత్తనాల నివారణ మరియు ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులతో ప్రతిజ్ఞ చేయించారు.రైతులు ధృవీకరించిన విక్రేతల వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయడం,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వంటి అంశాలపై నిబద్ధత వ్యక్తం చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఫయాజ్,జీపీఓ బాబు,ఉపసర్పంచ్ బోయిన యాదమ్మ,బత్తుల శ్రీను,అంగన్వాడి సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 04(ప్రజా ప్రతిభ న్యూస్:)

పంట మార్పిడి చాలా అవసరమని సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఘనపురం మండలం మైలారంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంతో 60 ఎకరాలలో పంటలు కాలిపోయాయని, నలుగురు మనుషులు కూడా మరణించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను గ్రామ సభలో తెలియజేస్తే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. చెరువు మట్టిని రైతులు పంట పొలాలకు తీసుకునేలా అవకాశం కల్పించాలని తెలిపారు. పంటలు వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో రసాయనాలు చనిపోతున్నాయని, రసాయనం తగ్గిపోవడం వల్ల భూమికి నష్టం జరిగి దిగుబడి తక్కువ వస్తుందని రైతులు వ్యర్థాలు కాల్చోద్దని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభం విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి ఒక మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పాఠశాలలోనే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రుల ఆశ ఉంటుందని ఉద్దేశంతో ప్రభుత్వం గురుకులాలను పటిష్టం చేసి నాణ్యమైన ఆహారం విద్య అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.



ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న భూములకు పట్టాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వాళ్ళందరికీ పట్టాలింపించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు ఆదాయం పెంచుకుని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి ద్వారా అర్హులకు పట్టాలు జారీచేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 8 వేల ఎకరాలలో సర్వే జరుగుతుందని, సర్వే తదుపరి పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 200 కోట్లతో 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పరిశ్రమలు, గోదాములు నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. 50 కోట్లతో 20 వేల సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 500 కోట్లతో బైపాస్ రోడ్డు, చెల్పూర్ నుండి గూడేప్పాడు వరకు 4 వరుసల రహదారి అభివృద్ధి చేయనట్లు తెలిపారు. గణపురం రిజర్వాయర్ పంట కాలువలు మరమ్మత్తులకు 32 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలు జిల్లాలో విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయని అందులో భాగంగా 4,6,8, 10 తేదీలలో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ లలో వార్డు, గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీ లో జరిగే వార్డు, గ్రామసభలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకెళ్లేందుకు గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు శాఖల వారీగా కార్యక్రమం రూపొందించి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్ లినో వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యె అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ఎలాంటి పంటలు సాగు చేయాలో వ్యవసాయ అధికారులు గ్రామ సభలలో రైతులకు వివరించాలని సూచించారు. వర్షాకాలంలో మురుగనీటి నిలువలు లేకుండా మురుగు కాలువలు పరిశుభ్రం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాలు నిర్వహణ పకడ్బందీగా చేయాలన్నారు. వ్యర్థాలను వేరుచేసి నిర్వహణ చేపట్టాలన్నారు. అటవీ శాఖ ద్వారా వనమహోత్సవం గ్రామపంచాయతీలో మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించాలి అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటర్ తమ యొక్క ఓటు వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు తప్పకుండా పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వస్తారని తమ వివరాలు అందజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్,సిఐ కరుణాకర్, సర్పంచ్ సమ్మయ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, వైద్య, విద్యుత్ ఇరిగేషన్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో రైతు రిజిస్ట్రీపై అవగాహన

# కల్పించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):

రైతు రిజిస్ట్రీ మరియు ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి అవగాహన కల్పించారు.గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సహాయం మరియు ఇతర వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రైతు రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఒక గుంట భూమి ఉన్న రైతు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని ఆయన సూచించారు.గ్రామాల్లో ఇంకా రైతు రిజిస్ట్రీ నమోదు చేయించుకోని రైతులను గుర్తించి, నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రైతులందరికీ ఈ కార్యక్రమం ప్రయోజనాలు చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వాతావరణానికి అనుకూలమైన పంటలను సాగు చేయాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.“రైతు రిజిస్ట్రీ నమోదు ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి పారదర్శకంగా, వేగవంతంగా అందుతుందన్నారు. ప్రతి అర్హత కల్గిన రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి” అని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్‌రావు, తహసీల్దార్ గౌతం కుమార్, ఎంపీడీవో హిమ బిందు, మండల వ్యవసాయ అధికారి అనూరాధ, మండల పంచాయతీ అధికారి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ తలారి లక్ష్మి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఇతర గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు, రైతులు,



ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి








రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):

కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని,రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా పూర్తి చేసుకోవాలని,ఈప్రక్రియను సంబంధిత శాఖాధికారులు వేగ వంతం చేయాలని సంబంధిత అధికారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్విమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు.వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు

## మహేశ్వరం నియోజకవర్గానికి 3500 గృహాలు త్వరలో అన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి: కిచ్చెన్న

మహేశ్వరం, జూన్ 4(ప్రజా ప్రతిభ )

పేదల ఆత్మగౌరవం పెంచేలా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.తొలివిడతలో మహేశ్వరం నియోజకవర్గానికి 3500 గృహాలకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు కెఎల్ఆర్ చెప్పారు.60 గజాల స్థలాల్లో సొంతింటి కలను నెరవేర్చుకున్నారని... ఆడపడుచుల కళ్లలో ఆనందం, ఆత్మగౌరవం తొణికిసలాడుతుందన్నారు.ఇప్పటికే దాదాపు 500 ఇళ్లకు పైగా గృహప్రవేశాలు చేయగా... మరో 3వేల ఇళ్లు చివరి దశ నిర్మాణంలో ఉన్నాయని లక్ష్మారెడ్డి అన్నారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న ప్రతీ ఒక్కరికీ విడతల వారీగా రూ.5లక్షలు అందజేస్తుందన్నారు.ఏదైనా టెక్నికల్ ప్రాబ్లమ్ తో ఆలస్యమైన ఆందోళన పడొద్దని కిచ్చెన్నగారు సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండో విడతలో ఇల్లు లేని ప్రతీ నిరుపేద, మధ్యతరగతి ఆడపడుచులందరికీ సొంతింటి కలను నెరవేర్చుతామని కెఎల్ఆర్ అన్నారు.గత బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్స్ నిర్మించి కనీసం ఒక్కరికైనా... ఇవ్వలేదన్నారు. శిథిలావస్థకు చేరే దుస్థితి నాటి ప్రభుత్వంలో ఉందన్నారు. మహేశ్వరం, కందుకూరు సహా నియోజకవర్గంలో అనేక గృహ ప్రవేశాల్లో లబ్ధిదారులతో కలిసి లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు పాల్గొన్నారు.



## భర్త వేధింపులు

# భరించలేక వివాహిత ఆత్మహత్య



వనస్థలిపురం, జూన్ 4(ప్రజా ప్రతిభ)

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. కట్న వేధింపులు, భర్త నిరంతర వేధింపులను భరించలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగర్ కాలనీ, సాహెబ్‌నగర్ కలాన్‌కు చెందిన ఒట్టిపల్లి స్వాతి (27)కి 2021 సంవత్సరంలో బాలకృష్ణతో వివాహం జరిగింది. వీరికి భవ్యశ్రీ (4), నవ్యశ్రీ (2) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబం విజయనగర్ కాలనీలో నివాసముంటోంది. బాలకృష్ణ ఆటోనగర్‌లో వెల్డింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అయితే బాలకృష్ణ మద్యానికి అలవాటు పడటంతో పాటు ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లకు బానిసై కుటుంబాన్ని సరిగా పట్టించుకునేవాడు కాదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కట్నం కోసం భార్య స్వాతిని తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. ఈ క్రమంలో బుధవారం కూడా దంపతుల మధ్య ఇదే విషయమై వాగ్వాదం జరిగినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు హాల్‌లో నిద్రిస్తున్న వేళ స్వాతి బెడ్‌రూమ్‌లో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## అవినీతికి పాల్పడకుండా

# బాధ్యతగా విధులను నిర్వర్తిస్తా

### శామీర్ పేట నూతన తహసీల్దార్ గా సి.హెచ్ శ్రీనివాస్



మేడ్చల్ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా ప్రతిభ)

శామీర్ పేట్ నూతన తాసిల్దార్ తాను బాధ్యతలుతాను ఇలాంటి అవినీతికి, అక్రమాలకు పాల్పడకుండా ప్రభుత్వ ఆదేశాల రూల్స్ మేరకు విధులను బాధ్యతగా, పారదర్శకంగా నిర్వర్తిస్తానని నూతన తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శామీర్ పేట తహసీల్దార్ గా పని చేసిన సుచరిత గత నెల మే 25 న నాలా కన్వర్శన్ రెవిన్యూ పని చేయడానికి రైతుల నుంచి రూ. 30 లక్షల ను డిమాండ్ చేసి రూ. 2 లక్షల లంచం తీసుకుంటుండగా డ్రైవర్ తో పాటు తహసీల్దార్ సుచరిత ను ఏసీబీ అధికారులు వల వేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అరెస్ట్ చేసి జైలుకు పంపగా సంచలనం అయిన విషయం విదితమే. అప్పటి నుంచి ఖాళీ అయిన శామీర్ పేట తహసీల్దార్ స్థానంలో గురువారం నూతన తహసీల్దార్ గా సిహెచ్. శ్రీనివాస్ నియమితులై శామీర్ పేట రెవెన్యూ కార్యాలయం లో ఛార్జ్ తీసుకుని బాధ్యతలను చేపట్టారు. ఈయన తెలంగాణ రాష్ట్ర మైన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీ ఎం డిసీ) లో జనరల్ మేనేజర్ గా పని చేస్తు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బదిలీ పై శామీర్ పేట తహసీల్దార్ గా నియమితులయ్యారు.
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు పని చేస్తా..శామీర్ పేట మండలంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు ప్రభత్వ నియమ నిబందలన మేరకు పని చేస్తానని కొత్తగా శామీర్ పేట తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ వివరించారు. కార్యాలయంలో రెవిన్యూ పనులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తానని అయన వెల్లడించారు. అలాగే మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమ కబ్జా కాకుండా పర్యవేక్షిస్తూ బాధ్యతగా కాపాడుతానని తహసీల్దార్ తెలిపారు.

## మూడు చింతలపల్లి

# మున్సిపల్ అభివృద్ధి నా లక్ష్యం

### మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి

మేడ్చల్ ప్రతినిధి జూన్ 04 (ప్రజా ప్రతిభ)



మూడు చింతలపల్లి మున్సిపల్ లోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు ముగింపు వార్డు సభ నిర్వహించడం జరిగింది, ఇట్టి సభలో మున్సిపల్ చైర్మన్ జాము రవి , వైస్ ఛైర్మన్ మోర్సుబాయి శశిరేఖ, స్థానిక కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ గారు మరియు గిరిపల్లి రమేష్ , పాల్గొని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా మని మున్సిపల్ చైర్మన్ జాము రవి అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట గోపాల్, మేనేజర్ ఉషా రెవెన్యూ ఆఫీసర్ అర్షద్ అహ్మద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ పోలీస్ ఆఫీసర్ ఏ ఎస్ ఐ రమేష్ గౌడ్ అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటరమణ ఇందిరమ్మ ఇండ్లు ఏఈ కమలాకర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్ , మెప్మా నర్సింలు నాయకులు వెంకట నరసింహారెడ్డి మహిళా సంఘాలు అధికారులు గ్రామస్తులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో మండల
# ఎరువుల డీలర్లకు శిక్షణ



మేడ్చల్ ప్రతినిధి, జూన్ 04 (ప్రజాప్రతిభ)

శామీర్పేట్ మండలం అలియాబాద్ రైతువేదిక లో మండల ఎరువుల డీలర్ల కి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త ఎరువుల అమ్మకాల యాప్ ఎస్ ఎస్ అప్ మీద శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరిగింది. ఇందులో డీలర్స్ కి రైతులు కి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కి ఈ కొత్త యాప్ మీద శిక్షణ ఇవ్వటం జరిగింది. తెలంగాణ లో ఈ ఫ ఎఫ్ ఎస్ ఎస్ అప్ ని మేడ్చల్ మల్కాజ్గిరి మరియు రంగా రెడ్డి జిల్లా లో అమలు అవుతుంది అనీ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ రైతులు అందరూ ఈ కొత్త యాప్ ద్వారా నే అన్ని రకాల ఎరువులు కొనుగోలు చేయాలి అని వివరించారు. ఇందులో శామీర్పేట్ వ్యవసాయ అధికారి రమేశ్, దుండిగల్ వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ వ్యవసాయ అధికారి సాయి రమేష్ మరియు, ఉప్పల్ వ్యవసాయ ఆధికారి కృపాకర్ రెడ్డి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## రైతుల కోసం ప్రయోగాత్మకంగా
# ఎరువుల యాప్ ప్రారంభం

### జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శైలజా



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):

రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాలో ప్రయోగాత్మకంగా రైతుల కోసం ఎరువుల యాప్ ప్రారంభమైందని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శైలజా అన్నారు. గురువార మహేశ్వరం మండలం నాగారం రైతు వేదిక నుంచి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ....ఈ ఎరువుల యాప్ రాష్ట్రంలో, రంగారెడ్డి మరియు మేడ్చల్ జిల్లాలలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టడం జరిగిందన్నారు. అనంతరం డీలర్లు వాలంటీర్లు వ్యవసాయ శాఖ అధికారులతో ఈ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈవిడియో కాన్ఫరెన్స్ యందు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు వారి వారి యొక్క రైతు వేదికల నుంచి వాలంటీర్లు మరియు డీలర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## శ్రీనాథ్ ఇన్స్పెక్టర్ బదిలీపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ మల్కాజ్గిరికి బదిలీ



మేడ్చల్ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా ప్రతిభ)

శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ)గా విధులు నిర్వహించిన నేను, ఎస్. శ్రీనాథ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను పోలీస్ కమిషనర్, మల్కాజిగిరి కమిషనరేట్ వారి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, మల్కాజిగిరికి బదిలీ చేయడం జరిగింది. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో నాకు సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు మరియు అన్ని వర్గాల వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజల సహకారం, మీడియా ప్రోత్సాహం, పోలీస్ సిబ్బంది కృషి మరియు ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంతో శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ 2025 సంవత్సరానికి గాను కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (హెచ్ఎంఏ) నిర్వహించిన దేశంలోని ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపికలో భారతదేశంలో 7వ స్థానం, తెలంగాణ రాష్ట్రంలో 1వ స్థానం సాధించడం ఎంతో గర్వకారణం. అదేవిధంగా, నేర నియంత్రణ మరియు ప్రజా సేవలో చేసిన కృషికి వివిధ క్రైమ్ సమీక్ష సమావేశాలలో ఉత్తమ (ఎస్ హెచ్ ఓ )గా ప్రశంసలు అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గుర్తింపులు నా ఒక్కరివి కావు. నాతో కలిసి పనిచేసిన ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది, ప్రజలు మరియు మీడియా మిత్రుల సహకార ఫలితమే. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి అంకితభావం, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. అలాగే పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ సహకరిస్తూ, ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేసిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. శామీర్‌పేట్ ప్రజల ప్రేమ, ఆదరణ, విశ్వాసం మరియు సహకారాన్ని నేను ఎప్పటికీ మరిచిపోలేను. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ఇదే నిబద్ధతతో పనిచేస్తాను. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన విజయాలన్నీ ప్రజలు, మీడియా మిత్రులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరి సమిష్టి కృషి ఫలితమే. అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

## సమస్యలను పరిష్కారానికి కార్యాచరణ
# రూపొందించే వేదికగా గ్రామ సభలను నిర్వహించాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 04 (ప్రజా ప్రతిభ):



గ్రామ సభల్లో గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే వేదికగా గ్రామ సభలను వినియోగించుకోవాలనిరంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతోపాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు), ఎంపీడీఓలు, వ్యవసాయ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌర సరఫరాలు తదితర శాఖల అధికారులతో పర్యావరణ వారోత్సవాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, గ్రామ సభలు -- వార్డు సభల నిర్వహణ, ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్), రైతు నమోదు, ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నాహాలు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని వార్డులలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ప్రతి సభను సంబంధిత సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపడుతున్న కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి చురుకుగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాల సవరణ, నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలు అక్కడికక్కడే తమ వివరాలను నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపడుతోందని, జిల్లాలోని ప్రతి రైతు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా నమోదు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, బీమా, మార్కెటింగ్ అవకాశాలు నమోదు ఆధారంగానే అందుబాటులోకి వస్తాయని రైతులకు వివరించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలు, చెరువులు, వాగులు, కాలువల పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీల శుభ్రత, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షిస్తూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఐదు రోజులలోగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు అవసరమైన రవాణా వాహనాలను అందుబాటులో ఉంచి ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణను గ్రామాలు, పట్టణాల్లో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెత్త వేరు చేసే విధానం, తడి-పొడి వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్ యూనిట్ల వినియోగం, స్వచ్ఛ గ్రామాలు -- స్వచ్ఛ పట్టణాల లక్ష్య సాధనపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో ప్రతి ఒక్కరినీ భగస్వామ్యం చేయాలని సూచిస్తూ, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అభివృద్ధి ప్రణాళికల్లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఈఆర్ఓలు, మండల వ్యవసాయ శాఖాధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రణాళికలో భాగంగా
# మోకిలా గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహణ

.గ్రామాభివృద్ధిపై అధికారులకు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కీలక సూచనలు

.సురక్షిత తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపు

.వర్షాకాలం నేపథ్యంలో మొక్కల పెంపకానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచన



శంకర్‌పల్లి, జూన్ 04 (ప్రజా ప్రతిభ/సురేష్):

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామపంచాయతీలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ గ్రామసభకు ప్రత్యేక అధికారిగా హాజరైన శంకర్‌పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజలకు, అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా కొనసాగేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రత్యేకంగా మాట్లాడిన ఎంపీడీవో, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు నమోదు అత్యంత కీలకమని ఆయన అన్నారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం స్థానిక సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ప్రవీణ్ కుమార్, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నీటి వనరుల సంరక్షణ, పరిశుభ్రత నిర్వహణపై గ్రామస్థులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తాగునీటి నాణ్యత కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడంతో పాటు కాలువల శుభ్రత, పరిశుభ్రమైన వాతావరణం కోసం అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ ప్రజలందరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై కూడా ఎంపీడీవో అవగాహన కల్పించారు. గ్రామాల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోకిలా గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, ఉపసర్పంచ్ మాధవి, మండల వ్యవసాయ అధికారి చైతన్య, సీఐ శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్వేద గ్రామసభలో అభివృద్ధి
# వ్యవసాయ అంశాలపై ఆర్డీఓ సమీక్ష

.ఘన వ్యర్థాల నిర్వహణ నుంచి ఓటరు జాబితా సవరణ వరకు పలు కీలక అంశాలపై అవగాహన

శంకర్‌పల్లి జూన్ 04 (ప్రజా ప్రతిభ/సురేష్)

శంకర్‌పల్లి మండలంలోని పార్వేద గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభకు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయ పురోగతి, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించే అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ సూచించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, వ్యర్థాల వర్గీకరణ, పరిశుభ్రమైన గ్రామ వాతావరణం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాల్లో రైతుల నమోదు ప్రక్రియ (ఫార్మర్ రిజిస్ట్రేషన్) ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ రైతుకు అందాలంటే రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని పంటల మార్పిడి (క్రాప్ డైవర్షన్)పై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృత స్థాయిలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని గ్రామస్థులకు సూచించారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆర్డీఓ సూచించారు. గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నిరుడు సర్వేశ్ ముదిరాజ్

**.ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణకు అవగాహనే ఆయుధం**

**.ఫేక్ లింకులు, ఫిషింగ్ సందేశాలతో భారీ మోసాలు**


**.మ్యూల్ అకౌంట్ల ద్వారా విదేశాలకు మళ్లుతున్న మోసగాళ్ల డబ్బు**

**.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి**

**.వ్యక్తిగత వివరాలు పంచుకుంటే ఆర్థిక నష్టాలు తప్పవు**

**శంకర్‌పల్లి, జూన్ 04 (ప్రజా ప్రతిభ/సురేష్ ):**

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిరుడు సర్వేశ్ ముదిరాజ్ పేర్కొన్నారు.ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లను ఉపయోగించి అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.నేటి డిజిటల్ యుగంలో బ్యాంకింగ్, షాపింగ్, ఉద్యోగాల అన్వేషణ, పెట్టుబడులు వంటి అనేక సేవలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా యువత, ఉద్యోగార్థులు, వృద్ధులు వీరి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఆన్‌లైన్ మోసాలు ప్రస్తుతం అత్యంత వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలలో ఒకటిగా మారాయని చెప్పారు.లాటరీలు వచ్చాయని, తక్కువ ధరలకు విలువైన వస్తువులు అందిస్తామని, ఇంట్లో నుంచే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అనేక మందిని మోసగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారని వివరించారు.ఇటువంటి ఆఫర్లను నమ్మే ముందు పూర్తి వివరాలు పరిశీలించాలని సూచించారు.ఫిషింగ్ మోసాలు కూడా ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు.బ్యాంకులు, ప్రముఖ సంస్థల పేర్లతో నకిలీ సందేశాలు, ఈ-మెయిల్స్ పంపించి ప్రజల వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలను సేకరించి ఖాతాలను ఖాళీ చేస్తున్నారని చెప్పారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.మ్యూల్ అకౌంట్ల పేరుతో నిరుద్యోగులు, అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాలను అద్దెకు తీసుకుని మోసం చేసిన డబ్బును ఇతర దేశాలకు మళ్లించే నేరాలు కూడా పెరుగుతున్నాయని సర్వేశ్ ముదిరాజ్ తెలిపారు. కొంత కమీషన్ ఇస్తామని చెప్పి ఖాతాలను ఉపయోగించుకునే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.రాన్సమ్‌వేర్ వంటి సైబర్ దాడులు వ్యక్తులతో పాటు సంస్థలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు.కంప్యూటర్లలోని సమాచారాన్ని లాక్ చేసి తిరిగి ఇవ్వాలంటే భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయని, ముఖ్యమైన డేటాను ఎప్పటికప్పుడు బ్యాకప్ చేసుకోవడం అవసరమని సూచించారు.సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు.తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లపై క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదని, సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలని సూచించారు.అలాగే ఉద్యోగాలు, పెట్టుబడులు, బహుమతుల పేరుతో వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, అలాగే జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని నీరుడు సర్వేశ్ ముదిరాజ్ సూచించారు.ప్రజల్లో అవగాహన పెరిగితేనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి తమ ఆర్థిక, వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# తెలంగాణ ఎస్‌యూవీ ప్రియుల కోసం ‘ఎంజీ మేజెస్టర్’ గ్రాండ్ ఎంట్రీ

**- ఎల్‌బీనగర్ పీపీఎస్-ఎంజీ షోరూమ్‌లో ఆవిష్కరణ**

**- రూ.40.99 లక్షల ప్రారంభ ధరతో భారత తొలి డిఎస్‌యూవీ మార్కెట్‌లోకి**

**- అత్యాధునిక ఫీచర్లు, ఆఫ్‌రోడ్ సామర్థ్యాలతో కొత్త ప్రమాణాలకు శ్రీకారం**

**ఎల్‌బీనగర్, జూన్ 4 (ప్రజా ప్రతిభ):**

భారత ఆటోమొబైల్ రంగంలో మరో సంచలనానికి తెరలేపుతూ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తమ అత్యంత ప్రతిష్ఠాత్మక ఎస్‌యూవీ ‘ఎంజీ మేజెస్టర్’ ను గురువారం హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ పీపీఎస్-ఎంజీ షోరూమ్‌లో ఘనంగా ఆవిష్కరించింది. భారతదేశపు తొలి డిఎస్‌యూవీగా పరిచయమైన ఈ వాహనం లగ్జరీ, పనితీరు, సాంకేతికత, భద్రత అంశాల్లో కొత్త బెంచ్‌మార్క్‌గా నిలవనుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ వాహనాన్ని ఎల్‌బీనగర్ డివిజన్ సహాయ పోలీసు కమిషనర్ (ఏసీపీ) ఎ. కృష్ణయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీపీఎస్-ఎంజీ సీఈవో జి. నీరజ్, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా రీజినల్ సేల్స్ మేనేజర్ అభినయ్ ఆకుల, పీపీఎస్-ఎంజీ జీఎం (సేల్స్) సందీప్ రావు తదితరులు పాల్గొన్నారు.ధరలు ఇవే...ఎంజీ మేజెస్టర్ 4శ2 ఆటోమేటిక్ టాప్ ట్రిమ్ (6, 7 సీటర్) ధరను రూ.40.99 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. 4శ4 ఆటోమేటిక్ టాప్ ట్రిమ్ (7 సీటర్) ధర రూ.44.99 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ప్రకటించారు.అత్యాధునిక సాంకేతికతతో కొత్త అనుభవంఈ సందర్భంగా జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మెహ్రోత్రా మాట్లాడుతూ, ఎంజీ మేజెస్టర్ భారతదేశపు తొలి డిఎస్‌యూవీగా వినియోగదారులకు అత్యుత్తమ డ్రైవింగ్ అనుభూతిని అందిస్తుందని తెలిపారు. ఆధునిక సాంకేతికత, శక్తివంతమైన పనితీరు, లగ్జరీ ఫీచర్లు, విశ్వసనీయతను సమన్వయం చేస్తూ భారత ఎస్‌యూవీ విభాగంలో కొత్త ప్రమాణాలు సృష్టించనుందని పేర్కొన్నారు.

‘పనితీరులో మేజెస్టిక్’ట్విన్-టర్బో డీజిల్ ఇంజిన్‌తో రూపొందించిన ఈ ఎస్‌యూవీ 215.5 పీఎస్ శక్తి, 478.5 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. సెగ్మెంట్‌లోనే అత్యుత్తమంగా భావిస్తున్న 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్తో అందుబాటులో ఉంది.అత్యాధునిక 4డబ్ల్యూడి వ్యవస్థ, 10 ఆఫ్‌రోడ్ మోడ్‌లు, క్రాల్ కంట్రోల్, ట్రిపుల్ డిఫరెన్షియల్ లాక్స్ (ఫ్రంట్, రియర్, సెంటర్) వంటి ఫీచర్లు క్లిష్టమైన భూభాగాల్లోనూ అద్భుత పనితీరును అందిస్తాయి.పరిమాణంలోనే కాదు... ఫీచర్లలోనూ భారీదే!2950 మి.మీ వీల్‌బేస్‌తో పాటు 5046 మి.మీ పొడవు, 2016 మి.మీ వెడల్పు, 1870 మి.మీ ఎత్తుతో మేజెస్టర్ తన సెగ్మెంట్‌లోనే అతిపెద్ద ఎస్‌యూవీగా నిలిచింది.మొజాయిక్ మ్యాట్రిక్స్ గ్రిల్, డ్రాగన్ ఐస్ డీఆర్‌ఎల్స్, ట్రై-బీమ్ హెడ్‌ల్యాంప్స్, కనెక్టెడ్ ఎల్‌ఈడి టెయిల్ ల్యాంప్స్, 19 అంగుళాల అల్లాయ్ వీల్స్ వాహనానికి ఆకర్షణీయ రూపాన్ని తీసుకొచ్చాయి.లగ్జరీకి కొత్త నిర్వచనంవెంటిలేటెడ్, మసాజ్ సీట్లు, డ్రైవర్ మెమరీ ఫంక్షన్, 64 రంగుల అంబియంట్ లైటింగ్, ప్యానోరమిక్ సన్‌రూఫ్, 3-జోన్ క్లైమేట్ కంట్రోల్, డ్యూయల్ వైర్‌లెస్ చార్జర్లు, 220 వోల్ట్ పవర్ అవుట్‌లెట్, 12 జేబీఎల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్లు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మారుస్తాయి.భద్రతలో రాజీ లేదులెవల్-2 ఆదాస్, 360 డిగ్రీల హెచ్‌డీ కెమెరా, ఈఎస్‌పీ, ఏబీఎస్, ఈబీడీ, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, రోల్ మూవ్‌మెంట్ ఇంటర్వెన్షన్ వంటి అత్యాధునిక భద్రతా సాంకేతికతలను వాహనంలో అందించారు.70 శాతం వరకు బైబ్యాక్ హామీ‘ఎంజీ షీల్డ్’ కార్యక్రమం కింద మూడు సంవత్సరాల అపరిమిత కిలోమీటర్ల వారంటీ, మూడు సంవత్సరాల రోడ్‌సైడ్ అసిస్టెన్స్, మూడు ఉచిత లేబర్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అదనంగా 70 శాతం వరకు హామీతో కూడిన బైబ్యాక్ ప్రోగ్రామ్‌ను కూడా సంస్థ ప్రకటించింది.ఎస్యూవీ విభాగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ... ‘ఎంజీ మేజెస్టర్’ తెలంగాణ ఆటోమొబైల్ మార్కెట్లో ఘనంగా అడుగుపెట్టింది.




# లద్నూరు గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల లొల్లి...

## అధికారులను నిలదీసిన అర్హులు

**మద్దూరు జూన్ 4, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామ పంచాయతీ గ్రామ సభ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి బూరెల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ వర్షాకాలంలో సన్న రకం వరి ధాన్యం పండించి ప్రభుత్వం అందించే 5వందల బోనస్ రైతులు అందుకోవాలని అన్నారు. చెరువులోని మట్టితో భూముల్లో భూసారం పెరుగుతుందని పొలాలకు చెరువు మట్టి తరలించుకోవాలని రైతులకు సూచించారు.అదే విధంగా పొలాల్లోని వరి కొయ్యాలను కాల్చడంతో భూమిలో ఉన్న ఆవశేషాలు,వాన పాములు చనిపోయి భూసారం లేకుండా పోతుందని అన్నారు.ప్రతి ఒక్క రైతు తమ సలహాలు సూచనలను నీ వృత్తి చేసుకోవాలంటే అందుబాటులో ఉన్నా ఏ ఈ ఓలను సంప్రదించాలని కోరారు. సభ జరుగుతుండగా గ్రామానికి చెందిన బోగి పరశురాములు కల్పించుకొని ఇటీవల మంజూరు అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు కాకుండ అన్ని వసతులు ఉన్న ధనిక వర్గాలకు కేటాయించడమేంటని అధికారులను నిలదీశాడు.దీంతో వార్డు సభ్యులు కొమ్ము భాస్కర్ కల్పించుకొని గతంలో వచ్చిన జాబితాలో నా అనుకునే వారికి అన్ని వారికే ఇండ్లు కేటాయిస్తూ అసలైన లబ్ధిదారులకు మొండి చేయి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఉన్న మాజీ సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ ఇక్కడ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం లేదు అవి ఎవరు జాబితా తయారు చేస్తున్నారో తెలియదు ఇప్పుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళ ఇష్ట రాజ్యాంగ పార్టీ కార్యకర్తలకు వాళ్ళ బంధువులకు, వారి చెప్పు చేతల్లో ఉన్నవారికి సర్పంచ్ పాలక వర్గంతో సంబంధం లేకుండా ఇండ్ల జాబితాను తయారు చేసి నిరుపేదలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏమైనా అడగాలనుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను అడగాలని అన్నారు. దీంతో కొద్ది సేపు సభలో ఇండ్ల ఎంపికపై వాదోపవాదాలు తీవ్రస్థాయిలో జరిగాయి. వార్డు సభ్యులు శరత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కేవలం పించన్ల కోమే వస్తున్నారని గ్రామ సభకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలో అందరు అధికారుల ముందు తమ సమస్యలు చెప్పుకుంటే పరిష్కారమవుతాయని వార్డులో మమ్ములను అడగడం కంటే అన్ని శాఖల అధికారులు హాజరయ్యే సభను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ డబ్బులు, వాటర్ ప్లాంట్ డబ్బులు నేటికి చెల్లించకుండా ఊరుకోవడం ఏంటిదని ప్రశ్నించారు.దీంతో సర్పంచ్ రేణుక కనకరాజు మాట్లాడుతూ షాపింగ్ యజమానులకు నోటీసులు జారీ చేశామని ఈ నెల 10 న డబ్బులు చెల్లిస్తామని అన్నారని తెలిపారు. రానున్న వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం వేయకుండా గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని ఉప సర్పంచ్ శివ కుమార్ సూచించారు. ఇలా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో వర్షం నీరు నిలిచి డెంగ్యూ వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ శివ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ, అర్ ఐ కృష్ణ, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి రాచమల్ల అశోక్, జి పి ఓ ఆంజనేయులు, వార్డు సభ్యులు పాకాల శోభ, పూల శరత్ కుమార్, బెదద బాను, బోగి సరస్వతి కొమ్ము భాస్కర్, కాసర్ల కనక లక్ష్మి,ఏ ఈ ఓ అనూష, ఏ ఎన్ ఏం యాదమ్మ, సౌందర్య ,ఆశా కార్యకర్తలు పద్మ,ప్రవళిక,అంగన్వాడి టీచర్లు మంజుల,విజయ, గ్రామస్థులు పాల్గొన్నారు.







# రైతుల వడ్ల కొనుగోలులో కోతలు కోస్తే సహించేది లేదు

## ముదిరాజ్ మహా సభ జిల్లా కార్యదర్శి చొప్పరి సాగర్



**మద్దూరు జూన్ 4, ప్రజా ప్రతిభ/జాకబ్,**

సిద్దిపేట జిల్లా చేరియల్ మండలం లోని ముస్త్యాల రేణుక రైస్ మిల్ ను దూల్మిట్ట మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పరి సాగర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాలపల్లి మరియు దూలిమిట్ట మండలంలోని గ్రామాల రైతుల వడ్లను దించడం లేదని అధిక శాతం కటింగ్ లు చేస్తున్నారని రైతులతో కలిసి గురువారం రైస్ మిల్ అధికారులతో మాట్లాడారు ప్రభుత్వం ఏ గ్రేడ్ కింద ఉన్న వడ్లను బి గ్రేడ్ వడ్ల గా మార్చి రైతులను ముంచుతుంది.మిల్లు వద్ద వడ్లను దిగుమతి చేసుకోకుండా క్వింటాల్ కి 5 కిలోలు చొప్పున దౌర్జన్యంగా రైస్ మిల్లర్లు వడ్లను కటింగ్ చేస్తున్నారు.కట్టింగ్ చెయ్యవద్దని చెప్పి రైస్ మిల్ అధికారులను హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ స్పందించి రైస్ మిల్లర్లు పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.లేని పక్షంలో బారి ఎత్తున రైతులతో కలిసి కలక్టరేట్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ గంగుల సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ నర్మెట్ట కనకయ్య మరియు గ్రామ ప్రజలు సంజీవ రెడ్డి,శేఖర్, మల్లయ్య,రంజిత్ ,దులిమిట మరియు మద్దూరు మండలంలోని రైతులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స




**మంచిర్యాల బ్యూరో జూన్ 4: (ప్రజా ప్రతిభ)**

సింగరేణి ఏరియా హాస్పిటల్, రామకృష్ణాపూర్‌లో మరో అరుదైన వైద్య సేవ విజయవంతంగా అందించారు. ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం ఆధ్వర్యంలో ఒక రోగికి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది.

ఈ శస్త్రచికిత్సను ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ విక్రమ్, డాక్టర్ నరేష్‌లు నిర్వహించగా, అనస్తీషియా వైద్యులు డాక్టర్ మధుకర్, డాక్టర్ రామ్ మైత్రి సహకరించారు. ఓటీ విభాగం ఇంచార్జ్ నర్స్ జ్యోతి ఆధ్వర్యంలో నర్సింగ్ సిబ్బంది సేవలందించారు.శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (అడ్మిన్) ఎం. మధు కుమార్ మాట్లాడుతూ, ఈ శస్త్రచికిత్సలో ఉన్నత నాణ్యత కలిగిన స్ట్రైకర్ ఇంప్లాంట్స్ వినియోగించినట్లు తెలిపారు.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సహకారంతో ఆసుపత్రిలో వివిధ ప్రత్యేక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి కట్టుబడి ఉందని పేర్కొంటూ, విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఇతర సిబ్బందిని అభినందించారు.ది

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి

## వార్డు సభల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి




**క్యాతనపల్లి, జూన్ 4:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 15వ వార్డుల్లో నిర్వహించిన “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” వార్డు సభ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు, సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. అలాగే వార్డుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పూర్తి విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి వినతిని పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ కౌడగొని సాంబయ్య, 2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి తిరుమల-కళ్యాణ్, 15వ వార్డు కౌన్సిలర్ అర్నె సంధ్యారాణి-సతీష్, సంబంధిత శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com

శుక్రవారం
జూన్ 05, 2026

## లక్నవరం సరస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రజా ప్రతిభ



గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును గురువారం జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్నవరం సరస్సు పరిసర ప్రాంతాలను,ఉయ్యాల వంతెన,పర్యాటకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు,త్రాగునీరు, మరుగుదొడ్లు,పరిశుభ్రత,బోటింగ్ భద్రతా వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## రేపు ఇంచర్ల అర్బన్ పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

### - అటవీ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యాచరణ

### - ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ములుగు జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రజా ప్రతిభ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా ములుగు జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి జూన్ 12 వరకు ప్రత్యేక పర్యావరణ ఇతివృత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా జూన్ 5 (రేపు) ఉదయం 7:30 గంటలకు ములుగు జిల్లాలోని ఇంచర్ల అర్బన్ పార్క్ వేదికగా ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి.ఈ పర్యావరణ మహోత్సవానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, మరియు ప్రకృతి సమతుల్యతను కాపాడటంపై ఈ సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టనున్నారు. హ్యూమన్ – వైల్డ్‌లైఫ్ కన్ఫ్లిక్ట్ లో నష్ట పోయిన వారికి చెక్కుల పంపిణీ, పర్యావరణ హిత జ్యూట్ బ్యాగుల పంపిణీ చేయబడుతుంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులు కోరారు.

## చిత్ర లేఖనంలో రాణిస్తున్న లాస్యా భాను

### దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

పటాన్చెరు జూన్ 4( ప్రజా ప్రతిభ):




చాగంటి ఆర్ట్స్ అకాడమీ హన్మకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "డ్రీమ్ ఇండియా" థిమ్ తో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లాస్య భానుకు అభినందనలు తెలియజేశారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్..



పటాన్చెరు, జూన్ 04(ప్రజా ప్రతిభ ):

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే జీఎంఆర్..ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ రావు పరిపూర్ణ ఆరోగ్యంతో, చిరకాలం ప్రజా సేవలో ఉండాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు నియోజకవర్గ (ఎమ్ హెచ్ డి )

# ఇన్‌చార్జిగా కొట్టెపాక శ్రీనివాస్ నియామకం

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 4 ( ప్రజా ప్రతిభ )



ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొట్టెపాక శ్రీనివాస్‌ను మాదిగ హక్కుల దండోరా ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించినట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ తెలిపారు. ఈ నెల 1వ తేదీన హన్మకొండలోని డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్‌లో నిర్వహించిన ముఖ్య సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించినట్లు వెల్లడించారు.కొట్టెపాక శ్రీనివాస్ గతంలో స్వేరోస్ నెట్‌వర్క్‌తో పాటు పలు విద్యార్థి సంఘాల్లో జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థులు, సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. సమాజ హితం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఎమ్ హెచ్ డి రాష్ట్ర నాయకత్వం పేర్కొంది.మాదిగ సమాజ హక్కుల సాధన, ఎస్సీ వర్గీకరణ అమలు, సామాజిక న్యాయం, విద్యా--ఉపాధి అవకాశాల విస్తరణ, రాజకీయ సాధికారత ప్రధాన లక్ష్యాలుగా మాదిగ హక్కుల దండోరా పనిచేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పలు నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను నియమించినట్లు పేర్కొన్నారు.నియమితులైన నాయకులు తమ తమ ప్రాంతాల్లో మాదిగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో చురుకుగా వ్యవహరించి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం సూచించింది. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ములుగు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బాబు సార్‌తో పాటు తనకు సహకరించిన శ్రేయోభిలాషులు, మద్దతుదారులందరికీ కొట్టెపాక శ్రీనివాస్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

### రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి

### ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

### జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రజా ప్రతిభ

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అన్నారు.99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని, డీఆర్‌డీఏ, ఎంపీడీవోలు, ఎంపీఓల సమన్వయంతో జిల్లా స్థాయిలో జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే నమోదు కీలకమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదికల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందుబాటులో ఉంటుందని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలు అధికంగా పాల్గొనాలని, ఉపాధి పనుల్లో కార్మికుల భాగస్వామ్యం పెరిగితే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీఓ భవనాలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత నిధులు లభించే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నేడు పోచాపూర్,లింగాల గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రజా ప్రతిభ



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో బిట్టుపల్లి, బంధాల, పోచాపూర్, నర్సాపూర్ పిఎల్,బోల్లెపల్లి గ్రామాల ప్రజలకు శుక్రవారం ఉదయం 9:00 గంటలకు,లింగాల గ్రామంలోని గ్రామపంచాయతీలో ఒడ్డుగూడెం,అల్లిగూడెం,లింగాల, బోటి లింగాల,లవ్వల గ్రామాల ప్రజలకు 10:00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో తాడ్వాయి మండలంలోని పోచపూర్, లింగాల గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# గీతంలో ముగిసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ

పటాన్చెరు, జూన్ 04(ప్రజా ప్రతిభ ):

'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్పీడీపీ) హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం నిర్వహించింది.

భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, వినూత్న బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గది బోధనలో శాస్త్రీయ జిజ్ఞాస, క్రియాశీల అభ్యాసం, భావనాత్మక స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది.ఈ ఆర్పీడీపీ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒక చోట చేర్చింది. నిపుణుల ఉపన్యాసాలు, ప్రదర్శనలు, ముఖాముఖి ద్వారా, ఇందులో పాల్గొన్నవారు అధునాతన భౌతికశాస్త్ర భావనలు, ఆధునిక విద్యా సాంకేతికతలు, ఐసీటీ ఆధారిత బోధనా పద్ధతులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, సిమ్యులేషన్లు, సమర్థవంతమైన విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై విలువైన అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, స్వయంగా తయారు చేసుకునే (డీఐవై) ఫిజిక్స్ కిట్లు, వినూత్న తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మదింపు పద్ధతులు వంటి అనేక సమకాలీన అంశాలను చర్చించారు.తొలిరోజు, గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ, విశిష్ట ఆచార్యులు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా, ప్రొఫెసర్ జి. రవికుమార్, ఐఐటీ మద్రాసు పూర్వ ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్, ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ విబోర్ సింగ్, బార్క్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు వంటి ప్రఖ్యాత భౌతికశాస్త్ర విద్యావేత్తలు, పరిశోధకులు ఉపన్యాసాలు, ముఖాముఖి నిర్వహించారు. అధునాతన భౌతిక శాస్త్ర భావనలు, వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, సమర్థవంతమైన తరగతి గది, ప్రయోగశాల బోధనా పద్ధతులపై వారు చర్చించారు. విద్యార్థుల భాగస్వామ్యాన్ని, భావనాత్మక అవగాహనను మెరుగుపరచడానికి ప్రత్యక్ష ప్రయోగాలు, ప్రదర్శనలు, అనుకరణలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులను ఇందులో పొందుపరిచారు.చివరి రోజున, భౌతికశాస్త్ర విద్య, బోధనా పద్ధతులు, అభ్యసన మదింపుపై ఒక ప్రత్యేక సదస్సును హైదరాబాదులోని మానుకు చెందిన ప్రొఫెసర్ వనజ, హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ దీపా చారి, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ సంయుక్తంగా నిర్వహించారు. పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో, ఈ సదస్సు అభ్యాసకుడి-కేంద్రీకృత బోధనా పద్ధతులు, తరగతి గదిలో భాగస్వామ్యం, అనుభవపూర్వక అభ్యసనం, ఫలితాధారిత మదింపు వ్యూహాలపై దృష్టి సారించారు.ఇందులో పాల్గొన్న భౌతికశాస్త్ర అధ్యాపకులు, తమ ప్రతిస్పందనలో, ఈ కార్యక్రమాన్ని ఎంతగానో ప్రశంసించారు. ప్రస్తుత విద్యా వాతావరణంలో భౌతికశాస్త్ర విద్యను మెరుగుపరచడానికి ఉన్నత భావనల పరిచయం, ప్రత్యక్ష ప్రయోగాలు, వినూత్న బోధనా పద్ధతులు అత్యవసరం అని వారు పేర్కొన్నారు. ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, వారి వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రత్యేక వేదికను అదించినందుకు వారు గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేశారు.



## విద్యుత్ డిమాండ్‌కి అనుగుణంగా
# నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు..

**నూతన సబ్ స్టేషన్ల కోసం స్థలాల కేటాయింపు..**

**అతి త్వరలో 4 నూతన సబ్ స్టేషన్ల ప్రారంభం..**

**ఇనుప స్తంభాలను వెంటనే తొలగించండి..**

**స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారం..**

**విద్యుత్ఘాతంలో పశువులు చనిపోతే తక్షణమే నష్టపరిహారం చెల్లించండి..**

**విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్**

పటాన్చెరు, జూన్ 04(ప్రజా ప్రతిభ ):

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతో పాటు ట్రాన్స్ఫార్మర్ల, స్థంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, భూ కేటాయింపులు, పూర్తయిన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాల అంశాలపై చర్చించారు.
పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇండోర్ సబ్ స్టేషన్, సింఫనీ కాలనీ, పోచారం, లకడారం సబ్ స్టేషన్లు పనులు తుది దశకు చేరుకున్నయని.. అతి త్వరలో వీటిని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు..మాదారం, రామేశ్వరంబండ, ఉస్మాన్నగర్, బొల్లారంల పరిధిలో సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం భూ కేటాయింపులు సైతం పూర్తయ్యాయని.. ఆర్థిక శాఖ నుండి ఒక్కో సబ్స్టేషన్కు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు.
నియోజకవర్గ పరిధిలో ఇనుప విద్యుత్ స్తంభాలు ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని .. తక్షణమే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ఘాతంతో పశువులు మృతి చెందితే కాలయాపన చేయకుండా వెంటనే సంబంధి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు అందిస్తే రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయించడం జరుగుతుందని అధికారులకు తెలిపారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర విద్యుత్ అందించి అద్భుతంగా పనిచేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లోనూ పని చేయాలని కోరారు. మున్సిపాలిటీల పరిధిలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న స్తంభాలను వెంటనే తొలగించడంతోపాటు నూతన స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని.. వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి సిఎస్ఆర్ నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, ఏడిఈ లు సంజయ్, దుర్గా ప్రసాద్, నాగరాజు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.



## 8వ డివిజన్లో గ్రామ సభ విజయవంతం

**సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రజలు**



నిజామాబాద్, బ్యూరో జూన్ 4( ప్రజా ప్రతిభ)

నగరంలోని 8వ డివిజన్లోని నాయి బ్రాహ్మణ సంఘం భవనంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, మురికి కాలువల సమస్య, రోడ్ల సమస్య, వృద్ధాప్య పెన్షన్లు రాని వారి సమస్యలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ దరఖాస్తుల గురించి ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా 8 వ డివిజన్ కార్పొరేటర్ మఠం పవన్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మహేందర్, మున్సిపల్ ఏఈ వాజిద్ , 5వ టౌన్ ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ , ఆర్పీలు, బీజేపీ నాయకులు శివ, క్రాంతి, శరత్, బీజేపీ నాయకురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

**పుట్టగొడుగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మోపాల్ ఎంఈఓ సాయిలు.**



నిజామాబాద్, బ్యూరో జూన్ 4(ప్రజా ప్రతిభ)

శిక్షణ కేంద్రాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఎంఈఓ సాయిలు సూచించారు. పుట్టగొడుగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని మోపాల్ మండల విద్యాశాఖ అధికారి సాయిలు గురువారం సందర్శించారు.న్యాల్కల్ ప్రాథమిక పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో జరుగుతున్న 10రోజుల రూరల్ సెల్ఫ్ ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రస్తుత పరిస్థితులలో పుట్టగొడుగుల (మష్రూమ్స్ ) తయారీ అవసరాన్ని, తద్వారా ఉపాధి అవకాశాన్ని పొందుటకు కావలసిన మెలకువలను, బడిబాటలో భాగంగా గ్రామంలోని పాఠశాల ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను వివరించిన మోపాల్ మండల విద్యాశాఖ అధికారి అందాపూర్ సాయిల్ , ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం సిర్పూర్ గెజిటెడ్ హెచ్ఎం సత్యనారాయణ శిక్షణ కేంద్రంలో తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్షులు కొట్టూరు దేవదాస్ , రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ మహిళా అధ్యక్షులు మాధవి , శిక్షణ సమన్వయకర్త రామకృష్ణ , ఇంస్ట్రక్టర్ బాలస్వామి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భావి తరాలకు నష్టం
# వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

**గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు**

**పాల్గొన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**





నిజామాబాద్, బ్యూరో జూన్ 4 (ప్రజా ప్రతిభ)

మన భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ, వార్డు సభలకు శ్రీకారం చుట్టారు. మోపాల్ మండలం న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం, పంటల మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల పెంపుదల, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, తదనుగుణంగా అనుకూలమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు హితవు పలికారు. పంట మార్పిడి విధానాలను అవలంభించాలని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను పాటిస్తూ నాణ్యమైన ఎరువులు, విత్తనాలను వినియోగించాలని సూచించారు. ఎక్కడైనా నాసిరకం, నకిలీ ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీల కోసం పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, మోతాదుకు మించి ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడవద్దని, పర్యావరణానికి హాని చేకూర్చే విధంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని రైతులకు సూచించారు. దీనివల్ల కాలుష్యం వ్యాపిస్తూ భావి తరాలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులకు రూ. 5వేలు మొదలుకుని రూ. 25వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని సూచించారు. పర్యావరణ సమతుల్యత, పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.పారదర్శకమైన ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఇంటికి వచ్చే బీ.ఎల్.ఓలకు తగిన వివరాలు అందించాలని సూచించారు. చెరువుల శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పన్నులను సకాలంలో చెల్లిస్తూ, గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ, నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలు, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, నిజామాబాద్ ఏ.సీ.పీ ప్రకాష్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసిల్దార్ రేఖ, మండల వ్యవసాయ అధికారి జాదవ్ హీరా, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి కస్తూర్బాలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ బ్యూరో జూన్ 4 (ప్రజా ప్రతిభ)

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వివిధ తరగతుల్లో ఉన్న ఖాళీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారిణి గంగమణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతిలో ఒక పది సీట్లు, ఏడవ తరగతిలో ఎనిమిది సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. విద్యాలయంలో అడ్మిషన్ అవసరమైన విద్యార్థినిలు పాఠశాల ప్రత్యేక అధికారిని గంగామని-8074403819, అడ్మిషన్ ఇంచార్జ్ జి.సునీత- 89192 20767 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాలయంలో అడ్మిషన్ పొందే విద్యార్థునీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ం

## జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్.**

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 4(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య ):



జనగణన కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జనగణన నిర్వహించాలన్నారు.
జనగణన సిబ్బందికి అవసరమైన శిక్షణ, సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా జనగణన సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

# సోమశిలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## నేడే ప్రాజెక్టుల సందర్శన

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఈనెల 4,5 తేదీలలో త్రాగునీటి ప్రాజెక్టులు సాగునీటి ప్రాజెక్టులను సందర్శన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సమీపంలోని సోమశిల సంగమేశ్వర సన్నిధిలో రాత్రి బసవేశారు. రేపు శుక్రవారం కొల్లాపూర్ నియోజక వర్గంలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులను తాగునీటి ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తారు. ప్రత్యేక హెలికాప్టర్ లో ముఖ్యమంత్రి సోమశిలకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు, రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రాష్ట్ర శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యుడు మేఘారెడ్డి తో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.





# కొల్లాపూర్‌లో ముఖ్యమంత్రి పర్యటన

## భారీగా పోలీసుల మొహరింపు

## బిజెపి నాయకుడు సుధాకర్ రావు గృహనిర్బంధం

## ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటామన్న సుధాకర్ రావు

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 4 (ప్రజా ప్రతిభ)




కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులు భారీగా మోహరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటామని గత రెండు మూడు రోజుల నుంచి బిజెపి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఎలేని సుధాకర్ రావు హెచ్చరికతో పోలీసులు ఆయన ఇంటి ముందు భారీగా పోలీసులు ముట్టడించి గృహ నిర్బంధం చేశారు. ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పైన ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు కొల్లాపూర్ నియోజక వర్గానికి చేస్తున్న అభివృద్ధి స్పష్టంగా చెప్పాలని బిజెపి పార్టీ నాయకుడు సుధాకర్ రావు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ కొల్లాపూర్ ప్రజలకు ఇవ్వాలని లేకపోతే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకొని నిలదీస్తామని హెచ్చరిక చేయడంతో పోలీసులు ముందు జాగ్రత్తగా సుధాకర్ రావు ఇంటిని ముట్టడించి బయటికి వెళ్లకుండా గేట్లకు తాళాలు వేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు మరియు స్థానిక మంత్రివర్యులు గారికి భూ నిర్వాసితులు బిజెపి పార్టీ తరపున మేము డిమాండ్ చేశారు. బోడబండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాజెక్టుకు సందర్శించడానికి విచ్చేస్తున్న శుభ సందర్భంలో మా యొక్క నిర్వాసితుల కష్టాలను కూడా అదేవిధంగా మాకు వచ్చేటువంటి నష్టపరిహారము177 కుటుంబాలకు =ఉ= ప్యాకేజీ కానీ మరియు199 కుటుంబాల యొక్క నష్టపరిహారము మరియు 100 మీటర్ లో ఉన్న బోడబండ తాండ కాంపొశీజేషన్ అదేవిధంగా మన యొక్క గ్రామపంచాయతీ చాలా నష్ట కష్ట కాలంలో ఉన్నాము కాబట్టి మన యొక్క ఇండ్లు మరియు భూములు వీళ్లకు నమ్మి ఇచ్చాము కాబట్టి సమస్యల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించాల్సిన అవసరం ఎంతో ఉంది ఆ యొక్క సమస్యల మీద ప్రత్యేక దృష్టి పెట్టి మా యొక్క నష్టపరిహారానికి విడుదల చేసి భూ నిర్వసితుల కుటుంబాలకు ఆదుకోవాలని బిజెపి నాయకుడు సుధాకర్ రావు డిమాండ్ చేశారు. ఈనెల 4,5 తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి కొల్లాపూర్ నియోజక వర్గంలోని నార్లాపూర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తో పాటు మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం, వివిధ అభివృద్ధి పనులను పరిశీలించడానికి కొల్లాపూర్ కు చేరుకున్నారు. గురువారం రాత్రి సోమశిల సంగమేశ్వర సన్నిధిలో ముఖ్యమంత్రి బసవేసి మరుసటి రోజు శుక్రవారం ప్రాజెక్టులను సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకుంటారు.

# రైతులు అధైర్య పడొద్దు

# ధాన్యం చివరి గింజ వరకూ కొంటాం

## 71,327 రైతుల నుంచి 3,50,620.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు.

## 57,496 మంది రైతుల లకు రూ.616.93 కోట్ల చెల్లింపులు

## 200 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 4(ప్రజాప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య ):

రైతులు అధైర్య పడోద్దని ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నుంచి అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దు అన్నారు.గురువారం వరకు 71,327 మంది రైతుల నుంచి 3,50,620.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 57,496 మంది రైతుల లకు రూపాయలు 616.93 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయన్నారు.200 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసి కేంద్రాలను మూసివేయడం జరిగిందనీ, ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని హమాలి , లారీలను ధాన్యం పూర్తి కానీ కేంద్రాలకు తరలించి వేగంగా అన్లోడింగ్ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దేవకుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన

# జిల్లా విద్యాశాఖాధికారికి ఘన సన్మానం

## నూతన డీఈఓ ను సన్మానించిన ట్రస్మా



చండూరు, జూన్ 4( ప్రజా ప్రతిభ):

నల్గొండ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా (డీఈవో) బాధ్యతలు స్వీకరించిన సుశీందర్ రావు నీ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నల్గొండ డీఈవో కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, జిల్లా విద్యాభివృద్ధికి డీఈవో సుశీందర్ రావు నాయకత్వంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి విద్యారంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారంలో కూడా సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలను రెండింటిని సమానంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు కందాల పాపిరెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వీ. రావు, జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి ట్రస్మా నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ అజీజ్, శంభు లింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, కన్నయ్య, శ్రీనివాస్, కనయ్య, రామకృష్ణ, గొట్టిపర్తి చంద్రశేఖర్, మట్ట అంజన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య గౌడ్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొని నూతన డీఈవో కి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, జిల్లా విద్యాభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.ద

# కాంగ్రెస్‌ను ఎదుర్కొనే దమ్ములేక నాపై ఆరోపణలు

## అధికారం లేదనే అసహనంతో బిగాల మాట్లాడుతున్నారు..

## కమిషన్...కరప్షన్.. కలెక్షన్ కు అలవాటు పడ్డాడు..

## అభివృద్ధి పై చర్చకు సిద్ధం...

## మాజీ ఎమ్మెల్యే బిగాలపై అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఫైర్...

నిజామాబాద్, బ్యూరో జూన్ 4( ప్రజా ప్రతిభ)

అవినీతి, అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ తనపై ఆరోపణలు చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ నియోజకవర్గ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే బిగాల నగరానికి ఎప్పుడో ఒకసారి వస్తున్నారన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత అసహనంతో అవగాహన లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోను 60 స్థానాల్లో ఒకటే సీటును గెలుపొంది, కనీసం ఆ ఒక్క సీటును కూడా కాపాడుకోలేని అసమర్థత నాయకుడు అని ఆరోపించారు. తాను గెలిచిన తర్వాత గతంలో ఉన్న పెండింగ్ పనులపై అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వాటిని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నానన్నారు. ఇది జీర్ణించుకోలేని బిగాల అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. బిగాల పదేళ్లు అధికారంలో ఉన్నా ..అర్బన్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇప్పించలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ప్రశాంత్ రెడ్డి ఉన్నాడని, ఆయనకు రాజీనామా చేయమని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అలాగే ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టీ హబ్ లో ఒక్క ప్రముఖ కంపెనీ కూడా తీసుకు రాలేదని మరి కేటీఆర్ ని రాజీనామా చేయమని నిలదీశావా అని ప్రశ్నించారు. కేవలం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే పని చేశావే తప్ప..నిజామాబాద్ అభివృద్ధికి కాదని ఎద్దేవా చేశారు. కమిషన్ కరప్షన్ కలెక్షన్ కు అలవాటు పడి పదేళ్లు పాలించాడని విమర్శించారు. ఇటీవల తాను మంత్రులపై ఒత్తిడి తేవడంతో నగరంలో 396 ఇల్లు కేటాయించారన్నారు. అలాగే మరో వారంలో నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ను కలుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నగరంలోని మినీ ట్యాంకుబండ్ పై బిగాల గణేష్ గుప్తా అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని చెప్పారు. ట్యాంక్ బండ్ కాంట్రాక్టర్ సమయం ముగియడంతో తాళాలు వేసి వెళ్లారన్నారు. కొత్త కాంట్రాక్టర్ నియమించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, కార్పొరేషన్ పై ఉందన్నారు. అదే మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసిన చెట్లలో అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిగాలది అన్నారు. నాలుగున్నర వేల ఒక్కో చెట్టును 45 వేలుగా చూయించి దోచుకున్నారన్నారు. అలాగే కార్పొరేషన్ లో ఒక్క మనిషి విధులు నిర్వహించుకున్నా.. 330 మంది పనిచేస్తున్నట్లు రికార్డుల్లో చూయించి నెలకు 50 లక్షలు దోచుకున్నారన్నారు. ఏ శాఖలో అయినా తాను ఒక్కరూపాయి అవినీతి చేసినట్లు నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల గణపతి ఆలయం ముందుకు తాను వస్తానని చెప్పారు. తన హయాంలో ఒక్క గుంట భూమి కొనుగోలు చేయలేదని, బిగాల మాత్రం ఒక్క గుంట కూడా విడిచిపెట్టలేదన్నారు.అలాగే ఆర్యవైశ్యులు అంటే దానధర్మాలకు ప్రతిక అని, కానీ బిగాల మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాడన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి బిజెపి ఫ్లోర్ లీడర్ ప్రమోద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ జ్యోతి, కార్పొరేటర్లు చింతకాయల రాజేందర్, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, కల్పే అర్చనా చిరంజీవి, మమత శివ, సీనియర్ నాయకులు న్యాలం రాజు, పుట్ట వీరేందర్, బీజేవైఎం రాష్ట్ర కో కార్యదర్శి విజయ్, ఇల్లెందుల ప్రభాకర్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.




# క్రమశిక్షణ,సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలం

## మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ

## నిజామాబాదులో 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్' ప్రారంభం







నిజామాబాద్, బ్యూరో జూన్ 4, ( ప్రజా ప్రతిభ)

క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలమని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. దేశంలో ఐఐటీ-జేఈఈ, నీట్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న రెసోనెన్స్ విద్యాసంస్థలు నిజామాబాదులో ఉన్న హోటల్ వంశీ ఇంటర్నేషనల్ వేదికగా 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్'ను ప్రారంభించింది. మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాది నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిజామాబాదులో ఫౌండేషన్ కోచింగ్ ను అందుబాటులోకి తీసుకు వస్తున్న రెసోనెన్స్ విద్యా సంస్థలను అభినందించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా పద్ధతులు, నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందించడానికి రెసోనెన్స్ కట్టుబడి ఉందన్నారు. ఈ ఫౌండేషన్ సెంటర్ విద్యార్థులకు ప్రాథమికాంశాలను బలోపేతం చేసుకోవడానికి, ఐఐటీ-జేఈఈ, నీట్, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవడానికి సహాయపడుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రారంభ దశలోనే ప్రిపరేషన్ మొదలుపెట్టడం, సంపూర్ణ అవగాహనతో కూడిన అభ్యాసం, కెరీర్ ఆధారిత విద్యా ప్రణాళిక ప్రాముఖ్యతను వివరించారు.రెసోనెన్స్ విద్యాసంస్థలు, తెలంగాణ,ఆంధ్రప్రద శ్రెసోనెన్స్ అనేది ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి ఆర్కే వర్మ 2001లో రాజస్థాన్లోని కోటాలో స్థాపించారు. ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఒక ప్రతిష్టాత్మక విద్యాసంస్థ, గత రెండు దశాబ్దాలుగా రెసోనెన్స్ 87 నగరాల్లోని 150 పైగా కేంద్రాల ద్వారా 10 లక్షల (1 మిలియన్) పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇందులో 3.3 లక్షల పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాలు, టాప్ మెడికల్ కాలేజీలలో ప్రవేశాలు పొందారు.దేశవ్యాప్తంగా ఉన్న ఈ బలమైన వారసత్వంతో, పూర్ణచంద్రరావు నర్రా దూరదృష్టితో కూడిన నాయకత్వంలో రెసోనెన్స్ 2018లో హైదరాబాద్లో ఒకే ఒక్క క్యాంపస్తో ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఎంపీసీ, బైపీసీ గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. ఐఐటీ-జేఈఈ, నీట్, ఇతర పోటీ పరీక్షలకు సమగ్రమైన శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్, ఫలితాల ఆధారిత విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిరంతర విజయాలకు, విద్యా నైపుణ్యానికి రెసోనెన్స్ విద్యాసంస్థలు ఒక చిహ్నంగా మారాయి. కేవలం ఏడు సంవత్సరాలలోనే, రెసోనెన్స్ విద్యాసంస్థలకు చెందిన 6,100 పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఎయిమ్స్, ఇతర అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించారు. ఈ అద్భుతమైన విజయాల స్ఫూర్తితో, రెసోనెన్స్ ఇప్పుడు ఫౌండేషన్ సెంటర్లు, పాఠశాలలు, ఈ-లెర్నింగ్, గ్లోబల్ స్టడీస్ రంగాలలోకి విస్తరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 50 పైగా క్యాంపస్లతో విజయవంతంగా దూసుకుపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్' అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక,భారతి క్లినిక్‌లను సీజ్ చేసిన డిఎంహెచ్‌ఓ

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్లపై పోలీస్ కేసు నమోదు చేయాలి: స్థానికులు

## - గత సంవత్సరం పోలీస్ కేసు అయినా వైద్యం యేదచ్ఛంగా కొనసాగించిన వైనం.

## - ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న "నకిలీ డాక్టర్లని జైలుకు పంపాలి: స్థానికులు

## - స్థానికుల ఫిర్యాదు మేరకు తక్షణమే చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్.

## - డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ప్రియాంక,భారతి క్లినిక్ ల నకిలీ డాక్టర్లుగా చలమణి

## - చర్చనీయాంశంగా మారిన నకిలీ వైద్యుల నిర్వాకం..

## - ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అర్హత కలిగిన డాక్టర్లతో వైద్యం చేయించుకోవాలి: డిఎంహెచ్ఓ వెల్లడి

నిజామాబాద్ బ్యూరో జూన్ 04:(ప్రజా ప్రతిభ)

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్లపై జిల్లా వైద్య అధికారి యంత్రాంగం కదిలింది. ఆర్మూరు పట్టణ కేంద్రంలోని జిల్లా వైద్య అధికారి డి ఎం హెచ్ వో రాజశ్రీ ఆకస్మిక తనిఖీలు చేసి ప్రియాంక క్లినిక్, భారతి క్లినిక్ లను సంబంధించిన క్లినిక్ లను గురువారం జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ సీజ్ చేశారు.ప్రపంచం కంప్యూటర్ యుగంలో పయనిస్తున్నప్పటికీ తెలిసి తెలియని అమాయ ప్రజలను ఏదో ఒక విధంగా మోసం చేస్తూన్న ఈ నకిలీ డాక్టర్లు రోజురోజుకు ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో పుట్టుకస్తున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధి తో సైతం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరంగా భావించవచ్చు.ఆర్మూర్ పట్టణంలోని కమలా నెహ్రూ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రియాంక క్లినిక్ భారతి క్లినిక్ లను ఏర్పాటు చేసుకొని వైద్యం అందిస్తున్నారు. ఎలాంటి మెడిసిన్ చదివి అర్హత కలిగిన సర్టిఫికెట్ లేకున్నప్పటికీ శస్త్ర చికిత్సలు చేయడం, మహిళలను తమ ఇష్టం వచ్చిన రీతిలో ముట్టి వైద్యం అందించడం జరుగుతుంది. ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా నకిలీ డాక్టర్లుగా చలమణి అవుతూ వచ్చిరానీ వైద్యం చేస్తున్నారు. కొందరు బాధితులు రోగాలు నయం కాక అనారోగ్యానికి గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కాగా వివరాలకు వెళితే ఇలా ఉన్నాయి.. గత సంవత్సరం ఈ నకిలీ డాక్టర్లను జిల్లా వైద్యాధికారులు గుర్తించి క్లినిక్ లను సీజ్ చేసి 1/2/205 న ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో నకిలీ డాక్టర్ సమీర్ రాయి పైన కేసు నమోదు అయింది అయినప్పటికీ ఏమాత్రం భయం లేకుండా యధావిధిగా మళ్లీ క్లినిక్లను తెరిచి అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడు ఈ విషయం తెలుసుకున్న స్థానికులు గత 06/04/2026 నాడు రోజున విచారణ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారులు క్లినిక్ లను సీజ్ చేసి పోలీస్ అధికారులకు రిపోర్ట్ ను అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకొని అర్హత కలిగిన డాక్టర్ల వద్ద చికిత్స చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఇలాంటి నకిలీ డాక్టర్లను నమ్మవద్దని క్వాలిఫైడ్ ఉన్న డాక్టర్లతో వైద్యం చేయించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. ప్రభుత్వ అధికారులకు ప్రజల సహకారం తప్పనిసరి అని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారుకానీ పోలీస్ అధికారులు ఇట్టి క్లినిక్ నకిలీ డాక్టర్లపై కేసు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు జిల్లా డిఎంహెచ్ఓ అన్నారు. ఏదేమైనప్పటికీ స్థానిక పోలీస్ అధికారులు జిల్లా కలెక్టర్కు చేసిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాలనుగుణంగా, జిల్లా వైద్య అధికారి డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ సూచనల ప్రకారంగా ఆర్మూర్ పోలీస్ అధికారులు నకిలీ డాక్టర్లపై కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను స్థానికులు కోరారు.ఇలాంటి భయంకరమైన పరిస్థితులలో బాధితులకు వైద్యం అందించడం నేరమని వైద్యాధికారులే చెబుతున్నప్పటికీ కేసులు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే నిర్లక్ష్యం వహించడం వెనుకకారణాలేంటో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. గతంలో క్లినిక్ నిర్వాహకుడు సమీర్ రాయ్ పై ఫిర్యాదు రావడంతో ఎఫ్ఐఆర్ తేదీ1/2/25న నమోదు చేసి కోర్టుకు పంపించిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ మళ్లీ అదే రీతిగా వైద్యం అందించడంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా క్లినిక్ నిర్వాహకులు భయంకరమైన రోగాలు సైతం వైద్యం చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై వైద్యాధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచి తీవ్రంగా పరిగణించడంతో ప్రియాంక, భారతి క్లినిక్లను పోలీసుల సమక్షంలో సీజ్ చేశారు. కానీ నిర్వాహకులు దానిని పట్టించుకోకుండా భారతి క్లినిక్ నిర్వాహకుడు దుగ్గల్ రాయ్ మళ్లీ వెనకాల డోర్ తెరిచి వైద్యం అందిస్తు న్నారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించాల్సిన అధికారుల నిర్లక్ష్య వైఖరిని స్థానిక పూజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అనుమతి లేని క్లినిక్ లను తొలగించి నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో రాజశ్రీ, జిల్లా వైద్యాధికారుల బృందం, ఆర్మూర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్,సాయన్న, జిల్లా అధికారులు చంద్రశేఖర్ వారితో వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

## - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 4( ప్రజా ప్రతిభ )వరిగుంతం ఆకుల పెంటయ్య )





ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని శంకరంపేట ఆర్ మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి , హార్టికల్చర్ అధికారి,ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ..రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు.గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, స్వచ్ఛత పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ గ్రామ సభలో గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ అధికారి దేవకుమార్ , హార్టికల్చర్ అధికారి ప్రతాప్ సింగ్ ,సర్పంచ్ సంతోష నవీన్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, స్వచ్ఛత పోస్టర్లను ఆవిష్కరించారు.

# బడి బాట సమర్థవంతంగా నిర్వహించాలి

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



మెదక్ జిల్లా బ్యూరో జూన్ 4(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్థవంతంగా నిర్వహించాలని,విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగు చర్యలు గైకొనాలని సూచించారు ,జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారం

## కాంగ్రెస్ నేత కాసాల జనార్ధన్ రెడ్డి కృషితో గుండ్రపల్లికి నూతన బస్సు సర్వీస్.

## గ్రామంలో బుధవారం నాడు ఘనంగా బస్సును ప్రారంభించిన గ్రామస్తులు..దశాబ్దాల కల నెరవేరడంతో హర్షాతిరేకాలు




చండూరు, జూన్ 4( ప్రజా ప్రతిభ):

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం గుండ్రపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది..స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక సహకారం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి నిరంతర కృషితో నల్లగొండ డిపో నుండి గుండ్రపల్లి గ్రామానికి నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ మంజూరైంది..ఈ నూతన బస్సును బుధవారం నాడు గుండ్రపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అత్యంత వైభవంగా, ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా గ్రామ నాయకులు ప్రజలు మాట్లాడుతూ.. గుండ్రపల్లి గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు , వ్యాపారులు నల్లగొండకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల కష్టాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి..ఈ సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంలోనూ, నిరంతరం ఫాలోఅప్ చేయడంలోనూ ఎంతో కృషి చేశారని కొనియాడారు..గ్రామస్తుల విన్నపానికి తక్షణమే స్పందించి, ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక శ్రద్ధతో రవాణా శాఖ ద్వారా నూతన బస్సు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ఇందుకు ఎంతగానో శ్రమించిన కాంగ్రెస్ నేత కాసాల జనార్ధన్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు..ఈ నూతన బస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో గుండ్రపల్లితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు, నిత్యం నల్లగొండకు ప్రయాణించే వారికి ఎంతో మేలు చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు..తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా నాయకులకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్, 4వ వార్డు సభ్యులు తిరుమణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలవర్తి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుర్రి వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది బుర్రి సత్తిరెడ్డి, తీగల కృష్ణయ్య, కలగోని మల్లయ్య గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు , గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# ఖేత్ బచావో అభియాన్ పై అవగాహన

పెన్‌పహాడ్, జూన్ 04(ప్రజా ప్రతిభ):



భూసార పరిరక్షణకు ఖేత్ బచావో అభియాన్ పథకమును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ. కిరణ్ తెలిపారు. పెన్‌పహాడ్ మండలంలోని చిన్నసీతారాం తండాలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భూసారాన్ని కాపాడేందుకు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని రైతులకు వివరించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని, అవసరమైన ఎరువులను మాత్రమే వినియోగిస్తే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై కూడా రైతులకు శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రచారం నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, కేవీకే అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్, గ్రామ కార్యదర్శి జి. మహాలక్ష్మి, గ్రామ సర్పంచ్ బి. చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు సహకరించిన వారందరూ శిక్షార్హులే: డీఎస్పీ ప్రసన్నకుమార్



పెన్‌పహాడ్, జూన్ 4 (ప్రజా ప్రతిభ):

18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు యువకులకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి బాల్య వివాహాలకు సహకరించిన వారందరూ శిక్షార్హులేనని సూర్యాపేట జిల్లా డీఎస్పీ ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ అనుములపురి నాగయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలలో పాల్గొనే తల్లిదండ్రులు, బంధువులు, మతపెద్దలు, పూజారులు, పాస్టర్లు, కాజీలు, ఫోటోగ్రాఫర్లు, బ్యూటీషియన్లు, టెంట్ హౌస్, ఫంక్షన్ హాల్ యజమానులు, వివాహానికి హాజరైన వారు కూడా చట్టపరంగా దోషులేనని తెలిపారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారికి రూ.1 లక్ష జరిమానా లేదా రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే గ్రామపంచాయతీ లేదా ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు ౕ1098, 100, 18001027222 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ, సురక్షిత తాగునీరు, జల సంరక్షణ, మొక్కల పెంపకం, వన మహోత్సవం, ఓటరు జాబితా సవరణ, వరద నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఏ ఎస్ ఐ రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యం. దామోదర్ రెడ్డి, ఉప సర్పంచులు గజ్జెలశ్రీనివాస్ రెడ్డి, చెన్న స్వప్న భరత్, పంచాయతీ కార్యదర్శులు, విద్యాధర్ , సోమయ్య ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఒగ్గు సోమన్న, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికల్లో డైరెక్టర్లుగా ఎన్నిక










వలిగొండ జూన్ 4 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించగా సంఘం డైరెక్టర్లుగా దుడ్డు అండాలు, చెవ్వ ఎల్లమ్మ, దుడ్డు ఆంజనేయులు, మారబోయిన అంజయ్య, సూరబోయిన దయాకర్, నిమ్మల శేఖర్, మారబోయిన పరుశురాం, బత్తెపు శేఖర్, బోల్లబోయిన శేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కుర్ర సురేష్ వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన సభ్యులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు మహాసభ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల రాములు, భత్తెపు రంగనాథ్, మారబోయిన మత్స్యగిరి, చెవ్వ రాజు ముదిరాజ్, బత్తెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మత్స్య సహకార సంఘ ఎన్నికలు

పెన్‌పహాడ్, జూన్ 4 (ప్రజా ప్రతిభ):

మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల అధికారి జే. కమల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘంలో మొత్తం 90 మంది ఓటర్లు ఉండగా, 86 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అందులో 7 ఓట్లు చెల్లనివిగా తేలగా, మిగిలిన ఓట్ల లెక్కింపులో 9 మంది డైరెక్టర్లు విజయం సాధించినట్లు వెల్లడించారు. డైరెక్టర్లుగా లిలిబంటు సైదులు, నక్క నాగేందర్, దొంతగాని నాగయ్య, బంటు నాగయ్య, నక్క లింగయ్య, వనం సైదులు, బంటు నరసయ్య, దొంతగాని పద్మ, పల్లా సుగుణమ్మ లు ఎన్నికయ్యారు. గెలుపొందిన డైరెక్టర్లలో నుంచి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎం. రాములు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ డి. చంద్రకళ, సంఘ సభ్యులు పల్లా నిరంజన్, బంటు గురుస్వామి, నక్క సైదులు, ఏ. గురవయ్య, బత్తు సతీష్, బొమ్మకంటి రాములు, నక్క సతీష్, దొంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన బంటు సైదులు తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



## కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా బండ నరేందర్

**జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజు, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ఆదేశాలమేరకు.**

**సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు అవగాహనను కలుగజేస్తా.**

**నాపై నమ్మకాన్ని వమ్ము చేయనని ప్రధాన కార్యదర్శి బండ నరేందర్.**



హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 04, ప్రజా ప్రతిభ:

సమాచారహక్కు చట్టం సాధన కమిటీ హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండ నరేందర్ ను సమాచారక హక్కు చట్టం జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజు, అలాగే రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి నిర్ణయం మేరకు, కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా హుజురాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేందర్ మాట్లాడుతూ, మీ అందరి సహకారంతో నేను ఈ స్థితిలోకి వచ్చానని, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, సమాచారహక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కలుగజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి తిరగమల్ల నాగార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎగ్గోజు ప్రసాద్, ఇల్లందుల రాజు కుమార్, సైదాపూర్ మండల అధ్యక్షులు ఎ.రాజ్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి



బీర్పూర్, జూన్ 4(ప్రజా ప్రతిభ )

బీర్ పూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురై ఒక గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన కొల్లూరి మల్లేశం అనే రైతుకు చెందిన గేదె మేత కోసం వెళ్లిన క్రమంలో, అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కంచెకు తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, లైన్‌మెన్ సతీష్, అసిస్టెంట్ లైన్‌మెన్ శేకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అలాగే గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, వార్డు సభ్యులు మల్లేశం, భూమేష్, సుభాష్, శ్రీనివాస్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో పర్యటించిన

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**ఉత్తర తెలంగాణలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



రామగుండం జూన్ 04 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో తిరుగుతూ స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమ స్యలను అడిగి తెలుసు కున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయకుండా, డ్రైనేజీల్లో వ్యర్థాలను పడవేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో రామగుండం ప్రాంతాన్ని ఉత్తర తెలంగాణలోనే ఆదర్శవంతమైన, అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీతలకు సన్మానం

**రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీత టౌన్ సీఐ కరుణాకర్, కానిస్టేబుల్ హెచ్ సి.మల్లయ్య.**

**హుజురాబాద్ కు ఇటీవల బదిలీ పై వచ్చిన ఏఎస్ఐ బి.సంపత్ లకు సన్మానం.**

**హుజురాబాద్ కీర్తి పతాకాన్ని రాష్ట్రస్థాయిలోరెపరెపలాడించిన వారి సేవలు కొనియాడారు.**

**తమ విధిని చట్ట ప్రకారము అన్ని వర్గాల ప్రజల ఆధారాభిమానాన్ని చూరగొనే విధంగా ఇంకా రెట్టింపు.**

**బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న**










హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 04, ప్రజా ప్రతిభ:

రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవ అవార్డు గ్రహీతలు హుజురాబాద్ టౌన్ సిఐ టీ. కరుణాకర్, కానిస్టేబుల్ హెచ్ సి.మల్లయ్య, ఇటీవల బదిలీ పై వచ్చిన ఏఎస్ఐ బి.సంపత్ లను టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలోహుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా హుజురాబాద్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, బీసీ ముద్దు బిడ్డ టీ.కరుణాకర్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవ పోలీసు అవార్డును అందుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ హుజురాబాద్ కీర్తి పతాకాన్ని రాష్ట్రస్థాయిలో రెపరెపలాడించిన వారి సేవలను కొనియాడినారు. ముఖ్యంగా సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సముచితమైనటు వంటి న్యాయముజరుగునట్లు చూడవలసిన గురుతరమైన టువంటి బాధ్యత వారిపై ఉందని ఈ సందర్భంగా గుర్తుచేసినారు. అదేవిధంగా తమ విధిని చట్ట ప్రకారము నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజల ఆధారాభిమానాన్ని చూరగొనే విధంగా ఇంకా రెట్టింపు సేవలను సమాజములోని అన్ని వర్గాల ప్రజలకుఅందించి జాతీయస్థాయిలో ఒక ఉత్తమ పోలీస్ ఆఫీసర్గా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించినారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, శాలపల్లి ఇందిరానగర్ సర్పంచ్ కోడిగుడి ప్రవీణ్, హుజురాబాద్ మండలకాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధా, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు రామ్ సారయ్య, తునికి సమ్మయ్య, ప్రతాప నాగరాజు, మంచి కట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన దమ్మన్నపేట విద్యార్థి

**రేగొండ మండలం దమ్మన్నపేట కు చెందిన కూచన రాజేందర్- స్వప్న దంపతుల కుమారుడు కూచన గణేష్.**

**చిన్నప్పటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ గణేష్ 10లో10 జీపీఏ సాధించాడు.**

**జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ప్రతిభ, ఓబీసీ విభాగంలో 904వ ర్యాంకు, గ్రామానికి కుటుంబానికి గర్వకారణం.**

**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదవాలన్న లక్ష్యంతో కృషి.**

**గణేష్ విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు.**

రేగొండ ప్రతినిధి, జూన్ 04, ప్రజా ప్రతిభ.




జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కూచన రాజేందర్, స్వప్న దంపతుల కుమారుడు కూచన గణేష్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ప్రతిభ కనబరిచాడు. ఓబీసీ విభాగంలో 904వ ర్యాంకు సాధించి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. చిన్నప్పటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ వచ్చిన గణేష్ పదో తరగతిలో 10 జీపీఏ సాధించాడు. అనంతరం ఇంటర్మీడియట్‌లో 980 మార్కులు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదవాలన్న లక్ష్యంతో కృషి చేసిన గణేష్, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా తన కలను సాకారం చేసుకునే దిశగా ముందడుగు వేశాడు.గణేష్ విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియ జేశారు. అతని విజయం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# దళితబంధు సాధన సమితి సభ్యులకు న్యాయం ఎక్కడ.?

**పోరాటంలో ముందున్న నాయకులకు మొండిచేయి.. దళిత బంధు రెండో విడత మంజూరు కోసం మీడియా సమావేశం.**

**జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ను కలిసి వినతి పత్రాన్ని అందించిన దళిత బంధు సాధన సమితి.**





హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 04, ప్రజా ప్రతిభ:

గురువారం రోజు జమ్మికుంట పట్టణంలో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళిత బంధు రెండో విడత మంజూరు కోసం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ని కలిసి మరోసారి వినతి పత్రాన్ని అందించిన దళిత బంధు సాధన సమితి నాయకులు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ ద్వారా మాట్లాడారు. అలాగే జిల్లా కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తో మాట్లాడారు. ఒక వారం రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తానని లబ్ధిదారులకు భరోసా కల్పించారు. సాధన సమితి నాయకులు మాట్లాడుతూ, గత సంవత్సరం జనవరి28/2025 నాడు ఇచ్చినటువంటి ఆర్డర్ కాపీలో ఏ రకమైన ఎంక్వయిరీ లేకుండానే ఉన్నటువంటి 7వేల పై చిలుకులబ్ధిదారులకు నేరుగా తమ బ్యాంకుఖాతాలో ఉన్న సొమ్మును విడుదల చేయడానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ అయినాయి. అయినా కూడా ఎంక్వయిరీ చేసి పంపుతాం అని మూడు అంచల ఎంక్వయిరీ నిర్వహిస్తూ, దళితులను అయోమయానికి గురిచేసి దళిత బంధు పథకాన్ని కష్టతరంగా చేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏ ఆంక్షలు లేకుండా నేరుగా ఇవ్వాలని తీవ్రంగా ఆక్షేపించారు. ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఒకటే ఎటువంటి ఎంక్వయిరీ లేకుంటే ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగాలబ్ధిదారులకు ఒక నెల రోజుల్లో మిగిలినటు వంటి ఐదు వేలకుటుంబాలకు గ్రౌండ్ ప్రక్రియ చేసి దళితుల మీద కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ హెచ్చరించారు. మే 25/2025 నుండి నవంబర్ 18 వరకు ఐదు నెలల వ్యవధిలో కేవలం 1060 మందికి మాత్రమే గ్రౌండింగ్ ప్రక్రియ జరిగింది. ఇంకా మిగిలినటువంటి 5000 కుటుంబాలకు గ్రౌండింగ్ మొదలుపెట్టడానికి ఇంకా ఎన్ని రోజులు పట్టొచ్చు అని దళితబంధు సాధన సమితి నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. అలాగే దళిత బంధు కోసం రెండో విడత మంజూరు అయ్యే వరకు 22నెలలు అలుపెరగ కుండా పోరాటం చేసినటు వంటి 20నుంచి 25 మంది దళిత నాయకులు ఇవాళ దళితబంధు రెండో విడత మంజూరు కాక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని వాపోయారు. దొంగ చాటుగా చాటుమాటు మార్గంగా చేసుకున్న వారికి ఏమో దళిత బంధు గ్రౌండింగ్ ప్రక్రియ సులభతరం అవుతుంది కానీ, అసలైన పోరాటం చేసిన నాయకుల పరిస్థితి అగామ్య గోచరంగా ఉందని సాధన సమితి సభ్యులు తమ బాధను వెలగక్కారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని సాధన సమితి నాయకుల యొక్క దరఖాస్తులను వెంటనే పరిశీలించి ఒక వారంలోగా పూర్తిగా వారికి న్యాయం చేసేలాగా చూడాలని కోరడమైనది. అలాగే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో దళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్, కోడెపాక రక్షిత్, అకినపల్లి జయ, జేడి అరుణ, పాత రాజేష్, రామంచ శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామసభలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి, జూన్ 4:-**

ప్రత్యేక గ్రామసభలతో ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతోందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని 136 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని గొట్టుముక్కల గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు.
గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు.గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ూ×=-2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించండి

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్

**కామారెడ్డి, జూన్ 4:**

యాసంగి 2025-26 సీజన్‌లో జొన్నలు, మొక్కజొన్న, కనీస మద్దతు ధర కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం తన ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి మూడు రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జొన్నల కొనుగోళ్లను కూడా వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, తూకం, రవాణా, నిల్వ ప్రక్రియలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో గోదాములకు తరలించి నిల్వ చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 39,903 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న, 20,718 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేయడం జరిగిందని
జొన్నలు, మొక్కజొన్న కొనుగోళ్లకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి తగిన నిల్వ సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ విక్టర్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ), జిల్లా సహకార అధికారి (డీసీఓ), ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 25వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని

**ప్రజా పాలనలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని 25వ వార్డు సమస్యలకు పరిష్కారం.**
**ప్రజలకు అత్యవసరమైన త్రాగునీరు మురికి కాలువ నిర్వహణ రోడ్ల నిర్మాణము.**
**సమస్యలు తెలుసుకొని త్వరలోనే పరిష్కరించ డానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కృషి.**
**25 వార్డ్ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు మంద శ్రీలత- బిక్షపతి.**



**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 04,ప్రజా ప్రతిభ:**

ప్రజా ప్రాణనా ప్రణాళికలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని హుజరాబాద్ పట్టణంలోని 25 వ వార్డు సమావేశంలో పాల్గొనడం జరిగింది. ప్రజలకు అత్యవసరమైన త్రాగునీరు మురికి కాలువ నిర్వహణ రోడ్ల నిర్మాణము గురించి ప్రజల నుండి సమస్యలను తెలుసు కొని త్వరలోనే పరిష్కరించ డానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రజలందరూ తమ వార్డు సంబంధించిన సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడానికి తాము అధికారులకు సూచిస్తామని ప్రజలకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 25వ వార్డు కౌన్సిలర్, 25 వార్డ్ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు మంద శ్రీలత-బిక్షపతి మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని- మనోజ్ రావు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు వార్డు సభలు నిర్వహించడం జరిగింది. పలు వార్డులలో ప్రతి ఒక్క సమస్య ను అధికారులకు వార్డ్ఆఫీసర్ కు ఇవ్వగలరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, ఆర్డీవో రమేష్ బాబు, ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వార్డ్ కౌన్సిలర్స్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న కాలరీ ఇంజనీర్ డేవిడ్‌కు ఘన సన్మానం

**- డీజిల్ బోజర్ సెక్షన్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం**
**- మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం**









**రామగుండం, జూన్ 4 (ప్రజా ప్రతిభ):**

ఓసిపి-3 డీజిల్ బోజర్ సెక్షన్‌లో విధులు నిర్వహించి బదిలీపై ఆర్జీ-1 ఏరియా టిటిసీకి వెళుతున్న కాలరీ ఇంజనీర్ డేవిడ్‌కు డీజిల్ బోజర్ సెక్షన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ సమక్షంలో డేవిడ్‌కు గజమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించిన డేవిడ్ సేవలను సహచరులు కొనియాడారు.అనంతరం డేవిడ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. సహచరులతో కలిసి గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.వి డ్రైవర్లు మల్లయ్య, లక్ష్మణ్, సాగర్ కుమార్, శ్రీకాంత్, సాగి రాజశేఖర్, సంతోష్, అప్జల్ పాషా, ఈపీ కృష్ణ చైతన్, ఈపీ ఫిట్టర్లు రామారావు, ఐలయ్య, మోటార్ మెకానిక్ గౌస్, ఫిట్టర్ సంజీవ్, జనరల్ అసిస్టెంట్లు తిరుపతి, యాకూబ్, పోచాలు, శ్రీనివాస్, మహేష్, ఆరే రమేష్, వంశీ కిరణ్, కే. మహేష్, ఆర్. మహేష్, శంకర్, మధు, ఆర్. శ్రీనివాస్, సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.సహచరుల అభిమానం మధ్య కొత్త బాధ్యతలకు అడుగుపెడుతున్న డేవిడ్‌కు శుభాకాంక్షల వెల్లువ కురిసింది.

## దమ్మాయిగూడలో తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభ

### హాజరైన కామల్ల అయిలన్న,సూర వెంకటయ్య మరియు నాయకులు

**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ దమ్మాయిగూడ జూన్ 04**

దమ్మాయిగూడ పద్మశాలి టౌన్షిప్ పరిధి అన్ని ఏరియాలో ఉన్న బిల్డర్లు మేస్త్రీలు ఒకే వేదికపై వచ్చి భవన నిర్మాణానికి సుతారి, సెంట్రింగ్, కార్పెంటర్, పెయింటర్, ఎలక్ట్రిషన్, బండలు, ప్లంబర్, వెల్డర్, టైల్స్, పునాదులు,కార్మికుల శ్రమ వల్లనే నిర్మాణం జరుగుతుందని ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భావితరాలకు పునాదికావాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సూర వెంకటయ్య మాట్లాడుతూ తాపీ మేస్త్రీలను కించపరచడం సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ తీరు బాగోలేదని సెంట్రింగ్ పని స్లాబ్ వేసే వరకే పని అన్నారు సెంట్రింగ్ మేస్త్రి రేట్లు పెరిగితే తాపీ మేస్త్రి రేట్లు కూడా పెరుగుతాయి అని అప్పుడు ఇంటికి యజమానికి భారం అవుతుందని సెంట్రింగ్ పని భవన నిర్మాణ అంతర్భాగమే కాబట్టి తాపీ మేస్త్రి, బిల్డర్ల అసోసియేషన్ల అనుమతి తీసుకోవాలని అన్నారు ఇప్పటికైనా మీ వంకర బుద్ధులు మానుకొని కార్మికులను సోదర భావంతో కలిసి ఉండేలా పని చేసుకునే విధంగా ఉండాలని కోరారు జూన్ ఎనిమిదో తారీకు సోమవారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి లో జరిగే తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభకు వేలాది మందితో తరలిరావాలని హక్కుల సాధనకై పోరు చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు, నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ పండాల యాదగిరి గౌడ్ , రాము యాదవ్, అమర్నాథ్, ఆంజనేయులు, పెద్ద ఎత్తున బిల్డర్లు తాపీ మేస్త్రీలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు





- బ్లాక్ డ్రెస్‌లో అందాల బాంబ్
- ఈ సింపుల్ గౌన్ ధర అక్షరాలా రూ. 39,000.. షాక్ అవుతున్న నెటిజన్లు

## బాలీవుడ్ 'రామాయణం'లో సూర్పణఖగా రకుల్

**టాకీస్:** టాలీవుడ్ సీనియర్ స్టార్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ పరంగా సరికొత్త లీప్‌కు సిద్ధమైంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. బాలీవుడ్ అత్యంత ప్రతిష్టాత్మక పౌరాణిక ఇతిహాసం 'రామాయణం' చిత్రంలో రావణ సోదరి సూర్పణఖగా నెగెటివ్ షేడ్ ఉన్న వైవిధ్యమైన పాత్రలో నటిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒకవైపు ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్‌తో బిజీగా ఉంటూనే.. మరోవైపు సోషల్ మీడియాలో నిత్యం ట్రెండీ అవుట్‌ఫిట్స్‌తో అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన సరికొత్త ఫొటోషూట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.

### 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' టు 'రామాయణం'.. రకుల్ క్రేజీ జర్నీ!

2009లో 'గిల్లి' చిత్రంతో కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టిన రకుల్.. 2011లో 'కెరటం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా ఆకట్టుకోలేకపోయినా.. 2013లో సందీప్ కిషన్ హీరోగా, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వచ్చిన 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆ చిత్రంలో ప్రార్థన అనే పాత్రలో నటిస్తూ.. "ప్రార్థన.. ప్రతి రూపాయి కౌంటింగ్ ఇక్కడ" అంటూ రకుల్ చెప్పిన డైలాగ్ ఊహించని పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఆ సక్సెస్‌తో టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారి, స్టార్ హీరోలందరి సరసన మెరిసింది. ఇప్పుడు బాలీవుడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణం'లో భాగమై సంచలనం సృష్టిస్తోంది.

### బ్లాక్ గౌన్‌లో రకుల్ మెరుపులు.. ధర వింటే మైండ్ బ్లాకే!

నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా సరికొత్త వెస్ట్రన్ లుక్‌లో నెటిజన్ల ముందుకు వచ్చింది. ప్రముఖ బ్రాండ్ 'అరోకా'కు చెందిన 'రేవా' ప్రెట్టీ డ్రెస్ ధరించి మెరిసిపోయింది. స్ట్రక్చర్డ్ కార్సెట్ బాడీస్, ప్రింటెడ్ మిడిల్ స్కర్ట్ కాంబినేషన్‌లో బ్లాక్ ప్రింటింగ్‌తో డిజైన్ చేసిన ఈ స్లీవ్‌లెస్ గౌన్‌లో రకుల్ లుక్స్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.

చూడటానికి చాలా సింపుల్‌గా కనిపిస్తున్న ఈ డ్రెస్ ధర తెలిస్తే మాత్రం ఎవరైనా షాక్ అవ్వాల్సిందే! ప్రముఖ ఈ-కామర్స్ సైట్లలో లభిస్తున్న ఈ ట్రెండీ అరోకా రేవా డ్రెస్ ధర అక్షరాలా రూ. 39,000. ఒక సామాన్యుడి నెల జీతం కంటే ఎక్కువే ఉన్న ఈ కాస్ట్లీ గౌన్‌లో రకుల్ తన ఒంటి జిగురుతో గ్లామర్ వలకబోసింది.

### ఫ్యాన్స్ ఫిదా.. 'ఎప్పటికీ నువ్వు ప్రెట్టీనే' అంటూ కామెంట్స్!

రకుల్ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫొటోషూట్ క్షణాల్లోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ చిత్రాలను చూసిన అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పెడుతున్నారు. "అసలైన గ్లామర్ బ్యూటీవి నువ్వే", "ఎప్పుడూ ఇంత ప్రెట్టీగా ఎలా ఉంటావు రకుల్.. అమేజింగ్" అంటూ ఫ్యాన్స్ హార్ట్, ఫైర్ ఎమోజీలతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మొత్తానికి ఒకవైపు 'సూర్పణఖ'గా సినిమా స్క్రీన్‌పై రచ్చ లేపడానికి రెడీ అవుతూనే.. మరోవైపు ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త అవుట్‌ఫిట్స్‌తో రకుల్ కుర్రకారు గుండెల్లో గుబులు రేపుతోంది.

## 'పెద్ది' రివ్యూ: సిక్సర్లు కొట్టిన రామ్ చరణ్..
# బాక్సాఫీస్ వద్ద మెగా విధ్వంసం



**నటీనటులు:** రామ్ చరణ్, జాన్వీ కపూర్, జగపతిబాబు, శివరాజ్‌కుమార్, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు.
**సంగీతం:** ఏఆర్ రెహమాన్
**ఛాయాగ్రహణం:** రత్నవేలు, **దర్శకత్వం:** బుచ్చిబాబు సానా
**నిర్మాత:** సతీష్ కిలారు (వృద్ధి సినిమాస్)

'ఉప్పెన' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. సంక్రాంతి తర్వాత బాక్సాఫీస్ వద్ద ఏర్పడిన గ్యాప్‌ను భర్తీ చేస్తూ, భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ 'పెద్ది' మెగా అభిమానులను ఏ మేరకు మెప్పించాడో సమీక్షలో చూద్దాం..

**కథేంటంటే..** విజయనగరం సమీపంలోని ఓ కొండ కింద ఉన్న, ప్రభుత్వ రికార్డుల్లోనే లేని ఒక ఆదివాసీ గ్రామానికి చెందిన యువకుడు పెద్ది (రామ్ చరణ్). ఆ ఊరి ప్రజలు ఎన్నో సమస్యలతో నరకం చూస్తుంటారు. పెద్ది స్థానిక చెరుకు ఫ్యాక్టరీలో పనిచేస్తూనే.. అద్భుతమైన క్రికెటర్‌గా లోకల్ టోర్నమెంట్లలో వేలం పాటలు పలికే స్థాయి క్రేజ్ సంపాదిస్తాడు.

మరోవైపు, తమ గ్రామానికి ప్రభుత్వ గుర్తింపు తేవాలని, ఊరికి ఒక రైల్వే స్టేషన్ సాధించాలని అప్పలసూరి (జగపతిబాబు) నిరంతరం పోరాడుతుంటాడు. అలాంటి సమయంలో జరిగిన ఒక ఊహించని ఘోరమైన ఘటన పెద్ది జీవితాన్ని, ఆ ఊరి తలరాతను మలుపు తిప్పుతుంది. ఇంతకీ ఆ ఘటన ఏంటి..? క్రికెటర్ అయిన పెద్ది కుస్తీ రంగంలోకి ఎందుకు దిగాడు..? ఢిల్లీ దాకా వెళ్లి తన ఊరి ప్రజల కోసం అతను చేసిన పోరాటం ఏంటి? చివరికి తన లక్ష్యాన్ని ఎలా చేరుకున్నాడు..? అన్నదే 'పెద్ది' మిగతా కథ.

### విశ్లేషణ: ఫస్ట్ హాఫ్ క్లాస్.. సెకండ్ హాఫ్ మాస్ ఎమోషన్!

దర్శకుడు బుచ్చిబాబు సానా ఒక స్ఫూర్తిదాయకమైన క్రీడా నేపథ్య కథకు, బలమైన రూటెడ్ ఎమోషన్స్ జోడించి 'పెద్ది'ని అద్భుతంగా తీర్చిదిద్దాడు.

**ఫస్ట్ హాఫ్:** పెద్ది పాత్ర పరిచయం, విజయనగరం లోకల్ క్రికెట్ టోర్నమెంట్స్, 'రైరై రారా', 'చికిరి' పాటలతో చాలా కలర్‌ఫుల్‌గా సాగుతుంది. ఇంటర్వెల్ బ్యాంక్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేస్తుంది. అయితే అక్కడక్కడా ఫస్ట్ హాఫ్ కొంచెం ల్యాగ్ అయినట్లు అనిపిస్తుంది.

**సెకండ్ హాఫ్:** ద్వితీయార్థం అంతా ఎమోషనల్ రైడ్‌గా సాగుతుంది. కుస్తీ కోసం చరణ్ పడే శిక్షణ, ఢిల్లీ ఎపిసోడ్స్ ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు ఎమోషన్స్ పీక్స్‌కు వెళ్తాయి. క్లైమాక్స్‌లో వచ్చే సందేశం ప్రతి ఒక్కరి మనసును హత్తుకుంటుంది.

### నటీనటుల పర్ఫార్మెన్స్: చరణ్ 'వన్ మ్యాన్ షో'

రామ్ చరణ్: 'పెద్ది' కేవలం రామ్ చరణ్ వన్ మ్యాన్ షో అని చెప్పొచ్చు. ఒక క్రికెటర్‌గా, రెజ్లర్‌గా, రన్నర్‌గా ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ మైండ్ బ్లాయింగ్. ముఖ్యంగా ఎమోషనల్ క్లైమాక్స్ సీన్లలో చరణ్ నటన మరో స్థాయిలో ఉంది.

**జగపతిబాబు:** అప్పలసూరి పాత్రలో జగపతిబాబు నటన గుర్తుండిపోతుంది. నిజానికి కథకు ఆయనే మూలస్తంభం.

జాన్వీ కపూర్: ఈమె పాత్ర కథలో అంతగా ఇమడలేదు కానీ.. డ్యాన్సులు, గ్లామర్‌తో థియేటర్లలో విజువల్ ట్రీట్ ఇచ్చింది.

**ఇతర నటులు:** కోచ్‌గా కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ హుందాగా కనిపిస్తే.. బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ, రావు రమేష్ తమ పాత్రల పరిధి మేరకు మెప్పించారు.

### సాంకేతిక విభాగం: హాలీవుడ్ రేంజ్ బిజీఎమ్..

ఈ సినిమాకు ప్రధాన బలం అస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ మ్యూజిక్. ఒక హాలీవుడ్ రేంజ్ సినిమా చూస్తున్నామా అనే రేంజ్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇచ్చి థియేటర్లను ఊపేశారు. రత్నవేలు సినిమాటోగ్రఫీ, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ సృష్టించిన 1985 నాటి వాతావరణం సినిమాను రిచ్‌గా మార్చాయి. నవీన్ నూలి ఎడిటింగ్ ఫస్ట్ హాఫ్‌లో ఇంకాస్త పదునుగా ఉంటే బాగుండేది. తొలి చిత్రమే అయినా నిర్మాత సతీష్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా భారీ నిర్మాణ విలువలతో సినిమాను తెరకెక్కించారు.

**ప్లస్ పాయింట్స్ (+):**
- రామ్ చరణ్ వన్ మ్యాన్ షో (విశ్వరూపం)
- గుండెలను పిండేసే క్లైమాక్స్ ఁ ఎమోషన్స్
- ఏఆర్ రెహమాన్ అరాచకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్
- అదిరిపోయే యాక్షన్ అండ్ స్పోర్ట్స్ ఎపిసోడ్స్

**మైనస్ పాయింట్స్ (-):**
- ఫస్ట్ హాఫ్‌లో అక్కడక్కడా సాగతీత
- బలహీనంగా సాగిన చరణ్-జాన్వీ లవ్ ట్రాక్
- సెకండ్ హాఫ్‌లో మోతాదుకు మించిన సందేశాలు

**ఫైనల్ వర్డిక్ట్:** కమర్షియల్ హంగులతో పాటు గుండెకు హత్తుకునే ఒక మంచి స్ఫూర్తిదాయకమైన 'మెగా' బ్లాక్‌బస్టర్ లభించింది. సంక్రాంతి తర్వాత సరైన సినిమా కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు 'పెద్ది' ఒక పర్ఫెక్ట్ ట్రీట్! బాక్సాఫీస్ వద్ద పెద్ది విధ్వంసం ఖాయం.

**రేటింగ్: 3.25 / 5**



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

- ఆర్‌బీఐ విధాన నిర్ణయాల ముందు అప్రమత్తంగా మదుపర్లు
- స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిశాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సూచీలు చివరికి స్వల్ప లాభాలతో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్, మధ్యాహ్నం వరకు ఒడిదుడుకులకు లోనైంది. చివరకు కొనుగోళ్ల మద్దతుతో స్వల్పంగా పుంజుకుని గ్రీన్‌లో ముగిసింది.

### సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలు

సెన్సెక్స్ క్రితం ముగింపు 74,346.17 పాయింట్లతో పోలిస్తే 73,935.83 వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా 73,807.30 నుంచి 74,544.24 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ చివరకు 13.84 పాయింట్లు పెరిగి 74,360.01 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ 10.95 పాయింట్లు లాభపడి 23,416.55 వద్ద స్థిరపడింది.

### లాభాల్లో నిలిచిన షేర్లు

సెన్సెక్స్‌లో టైటాన్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) షేర్లు లాభాలు నమోదు చేశాయి.

### నష్టాల్లో ముగిసిన షేర్లు

ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి.

### అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితి

డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.84 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 96.61 డాలర్ల వద్ద ఉండగా, బంగారం ఔన్సు ధర 4,469 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### ఆర్‌బీఐ నిర్ణయాలపై మార్కెట్ దృష్టి

వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణ అంచనాలు, ఆర్థిక వృద్ధిపై ఆర్‌బీఐ ప్రకటించనున్న నిర్ణయాలపై మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మార్కెట్లలో మరింత చురుకుదనం కనిపించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## చరిత్ర సృష్టించిన లార్డ్స్..
### 'మక్కా' ఖాతాలో అరుదైన రికార్డు

- ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే తొలిసారి
- 150వ టెస్ట్ మ్యాచ్‌కు వేదికైన లండన్ మైదానం
- ఇంగ్లాండ్ - న్యూజిలాండ్ పోరుతో సరికొత్త మైలురాయి

**స్పోర్ట్స్ (ప్రజా ప్రతిభ):** 'క్రికెట్ మక్కా'గా పిలవబడే చారిత్రాత్మక లార్డ్స్ మైదానం సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచ క్రికెట్లోనే మరే ఇతర మైదానానికి సాధ్యం కాని రీతిలో అరుదైన మైలురాయిని అధిగమించింది. గురువారం ఇక్కడి లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ - న్యూజిలాండ్ జట్ల మధ్య ప్రారంభమైన తొలి టెస్ట్ మ్యాచ్‌తో ఈ స్టేడియం 150వ టెస్ట్ మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చినట్లయింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టెస్టు మ్యాచ్‌లు నిర్వహించిన వేదికగా లార్డ్స్ తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది.

### దరిదాపుల్లో ఎవరూ లేరు..

క్రికెట్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం మూడు మైదానాలు మాత్రమే 100కు పైగా టెస్ట్ మ్యాచ్‌ల మార్కును అందుకోగా.. లార్డ్స్ ఏకంగా 150వ టెస్టుతో ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచింది. లార్డ్స్ తర్వాత ఆస్ట్రేలియాకు చెందిన మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ 118 టెస్టులతో రెండో స్థానంలో ఉండగా, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ 114 టెస్టులతో మూడో స్థానంలో కొనసాగుతోంది.

### ప్రత్యేకంగా వేడుకలు..

ఈ చారిత్రాత్మక 150వ టెస్ట్ సందర్భంగా మెరిలిబోన్ క్రికెట్ క్లబ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. టాస్ ముగిసిన తర్వాత ఇరు జట్ల కెప్టెన్లకు ప్రత్యేక జ్ఞాపికలను బహూకరించారు. అలాగే తొలిరోజు టీ విరామ సమయంలో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్‌కు కెప్టెన్లుగా వ్యవహరించిన మాజీ ఆటగాళ్లందరినీ ప్రత్యేకంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేశారు.

### భారత్‌లో 'ఈడెన్ గార్డెన్స్' టాప్

ప్రపంచ రికార్డుల సంగతి పక్కన పెడితే.. భారత ఉపఖండంలో రొటేషన్ పద్ధతి కారణంగా వంద టెస్టుల మార్కును ఏ స్టేడియమూ అందుకోలేదు.

కోల్‌కతాలోని ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్ మైదానం భారత్‌లో అత్యధికంగా 43 టెస్టులకు ఆతిథ్యమిచ్చి దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.

దీని తర్వాత చెన్నైలోని ఎం.ఎ. చిదంబరం (చెపాక్) స్టేడియం 35 టెస్టులతో రెండో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం లార్డ్స్‌లో జరుగుతున్న ఈ చారిత్రాత్మక మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్ కొనసాగిస్తోంది.

## సింధుకు మళ్లీ 'ఆన్ సే యంగ్' షాక్..

- ఇండోనేషియా ఓపెన్ నుంచి భారత్ ఔట్
- వరుసగా 10వ సారి వరల్డ్ నెంబర్ వన్ చేతిలో పరాజయం
- రౌండ్-16లోనే ముగిసిన పీవీ సింధు ప్రయాణం
- 21-17, 21-15 తేడాతో కొరియన్ స్టార్ ఘన విజయం



**జాకార్తా:** భారత బ్యాడ్మింటన్ స్టార్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 టోర్నీలో చుక్కెదురైంది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ రౌండ్-16 (రెండో రౌండ్) పోరులో సింధు మరోసారి తన చిరకాల ప్రత్యర్థి, ప్రపంచ నెంబర్ వన్ క్లాస్ ప్లేయర్ ఆన్ సే యంగ్ (దక్షిణ కొరియా) చేతిలో పరాజయం పాలైంది. 44 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో కొరియన్ క్రీడాకారిణి 21-17, 21-15తో వరుస గేముల్లో సింధును చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఈ ఓటమితో ఇండోనేషియా ఓపెన్‌లో భారత సింగిల్స్ ప్రస్థానం ముగిసినట్లయింది.

### వదలని 'కొరియన్' ఫోబియా.. 10-0 రికార్డు

దక్షిణ కొరియాకు చెందిన ఆన్ సే యంగ్.. సింధుకు పక్కలో బల్లెంగా మారింది. ఇప్పటివరకు వీరిద్దరి మధ్య 10 మ్యాచ్‌లు జరగ్గా.. అన్నింటిలోనూ కొరియన్ స్టార్‌దే విజయం కావడం గమనార్హం. గత వారం జరిగిన సింగపూర్ ఓపెన్ క్వార్టర్స్‌లోనూ సింధును ఓడించిన ఆన్ సే యంగ్.. వారం తిరక్కుండానే మరోసారి భారత స్టార్‌ను ఇంటిదారి పట్టించింది.

తొలి గేమ్‌లో పోరాడి.. రెండో గేమ్‌లో చేతులెత్తేసి..

మ్యాచ్ ప్రారంభంలో సింధు గట్టి పోటీనే ఇచ్చింది. ఓ దశలో ఇద్దరూ 10-10తో సమంగా నిలిచారు. తనదైన నెట్ ప్లేతో కొరియన్ క్రీడాకారిణిపై ఒత్తిడి పెంచిన సింధు 15-14తో లీడ్ సాధించింది. ఈ క్రమంలో ఇరు ఆటగాళ్ల మధ్య 41 షాట్ల సుదీర్ఘ ర్యాలీ అభిమానులను అలరించింది. అయితే, ఇక్కడే గేర్ మార్చిన ఆన్ సే యంగ్ వరుస పాయింట్లతో తొలి గేమ్‌ను 21-17తో కైవసం చేసుకుంది.

ఇక రెండో గేమ్‌లో వరల్డ్ నెంబర్ వన్ పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ప్రారంభంలోనే 11-3తో భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివర్లో సింధు పుంజుకునేందుకు ప్రయత్నించి స్కోరును 20-15కు తెచ్చినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివరకు ఆన్ సే యంగ్ మ్యాచ్‌ను ఈజీగా ముగించేసింది.

### షెట్టి కూడా అవుట్.. డబుల్స్‌లో ఆశలు

పురుషుల సింగిల్స్‌లో యువ ఆటగాడు ఆయుష్ షెట్టి సైతం రౌండ్-16లో హాంకాంగ్ ప్లేయర్ లీ చెక్ యియు చేతిలో 16-21, 21-13, 21-14 తేడాతో ఓటమిపాలయ్యాడు. అయితే పురుషుల డబుల్స్‌లో మాత్రం హరిహరన్ అమృత్‌రాజ్ - ఎమ్.ఆర్. అర్జున్ జోడీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లి భారత ఆశలను సజీవంగా ఉంచింది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341